శ్రీకాళహస్తీశ్వర శతకము
రూ॥40/-
పేజీలు:48

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★




పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు ఇంకెన్నేళ్లు? 4లో


గురువారం | 16-05-2024 | మహబూబ్‌నగర్ | సంపుటి 07, సంచిక: 165 | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00


# రుణమాఫీ చేయాల్సిందే

అవసరమైన ఏర్పాట్లు చేయండి

మహారాష్ట్ర, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలను అధ్యయనం చేయాలి

అధికారులకు సిఎం ఆదేశం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వ్యయాలపై ఆరా

నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలని సూచన



ప్రజాపక్షం / హైదరాబాద్

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15వ తేదీ లోగా రైతు రుణమాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వ్యయాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతు రుణమాఫీకి సంబంధించి మహారాష్ట్ర, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేలోపు రుణమాఫీకి అవసరమైన నిధులను సమీకరించేందుకు ఉన్న వివిధ మార్గాలను అధికారులతో చర్చించారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి విధి విధానాలతో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అవసరమైతే రైతుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సరిపడే నిధులను సర్దుబాటు చేయాలని ఆదేశించారు. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులతో బుధవారం సచివాలయంలో చర్చలు జరిపారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైతులను రుణ విముక్తులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకున్నందున, నిర్ణీత గడువులోగా నిధులను సమీకరించే ప్రయత్నాలు పూర్తి చేయాలని ఆదేశించారు. భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలన్నారు.

### తడిసిన ధాన్యం విషయంలో రైతులకు ఇబ్బంది కలగొద్దు

తడిసిన ధాన్యం, తేమ విషయంలో రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, దళారుల జోక్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతు నుంచి పంటను కొని మిల్లింగ్ చేసి రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కల్లాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా వీలైనంత త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పారు. అక్రమాలకు పాల్పడే రైస్ మిల్లర్లపై ఉక్కు పాదం మోపాలని, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



### అకాల వర్షంతో అన్నదాత ఆవేదన

రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలకు కొన్ని జిల్లాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరి కొన్ని చోట్ల కల్లాలు, తరువాయి 2లో

# జూన్ 2 తరువాత ఎపి భవనాలు స్వాధీనం

ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించి పెండింగ్ అంశాలన్నింటిపై నివేదిక

వీలున్న చోట ఉద్యోగుల బదిలీలు

రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిరిన వాటిని పరిష్కరించుకోవాలి

అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



ప్రజాపక్షం / హైదరాబాద్

జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పునర్విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఉద్యోగుల కేటాయింపు మొదలు ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించిన పెండింగ్ అంశాలన్నింటిపై నివేదిక తయారు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. సచివాలయంలో బుధవారం మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో సిఎం మాట్లాడారు. షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ ఇంకా పూర్తి కాలేదు. పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. విద్యుత్తు సంస్థల బకాయిలు ఇంకా తేలలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల వంటి అంశాలు పూర్తి తరువాయి 2లో

### 18న మంత్రివర్గ సమావేశం

రాష్ట్ర కేబినేట్ సమావేశం ఈ నెల 18వ తేదీన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. అందులో రాష్ట్ర పునర్విభజన చట్టంలో పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఎపితో పీటముడిగా ఉన్న అంశాలను చర్చించనున్నారు. వీటితో పాటు రైతుల రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చించనున్నారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగియటంతో ముఖ్యమంత్రి పరిపాలనపై దృష్టి కేంద్రీకరించారు. బుధవారం మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



ఖరీఫ్ సీజన్‌లో

# 60.53 లక్షల ఎకరాల్లో పత్తి సాగు

మే చివరినాటికి అందుబాటులోకి బోల్‌గార్డ్ (బిజి–II) విత్తనాల ప్యాకెట్లు

ప్యాకెట్ గరిష్ఠ ధర రూ. 864

రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/హైదరాబాద్

రానున్న వర్షకాలం ఖరీఫ్ సీజన్– 2024లో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 60.53 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కానుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఇందుకు సరిపడా బోల్‌గార్డ్ (బిజి–II) పత్తి విత్తనాలను మే చివరి నాటికి రైతులకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. సచివాలయంలోని తన చాంబర్‌లో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తరువాయి 2లో

# న్యూస్‌క్లిక్ జర్నలిస్టు ప్రబిర్ అరెస్టు చెల్లదు

విడుదల చేయండి

ఢిల్లీ పోలీస్‌కు

సుప్రీంకోర్టు ఆదేశం




**న్యూఢిల్లీ:** న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ మీడియా వెబ్‌సైట్ వ్యవస్థాపకుడు, సీనియర్ జర్నలిస్టు ప్రబిర్ పురకాయస్థ అరెస్టు చెల్లదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆయనను వెంటనే విడుదల చేయాలని ఢిల్లీ పోలీసులకు ఆదేశించింది. ప్రబిర్ పురకాయస్థను 2023 అక్టోబరు 3వ తేదీన ఢిల్లీ ప్రత్యేక విభాగం అధికారులు ఆయన నివాసం నుండి అరెస్టు చేశారు. ఆయనపై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఈ చట్టం కింద ఆయనపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం చెల్లుబాటు కాదని జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం బుధవారం స్పష్టం చేసింది. ఈ అరెస్టుకు సంబంధించి పురకాయస్థ న్యాయవాదికిగానీ, ఆయనకు గానీ అరెస్టుకుగల కారణాలు వివరిస్తూ నాలుగోదీన రిమాండ్‌కు పంపేముందు ఎలాంటి పత్రాలూ ఇవ్వలేదన్న విషయాన్ని విచారణ సందర్భంగా ధర్మాసనం గుర్తించింది. అందువల్ల నిందితులు విడుదలకు ఆదేశాలు ఇవ్వడానికి అర్హుడని పేర్కొంది. ఏ విధమైన బాండ్ సెక్యూరిటీల అవసరం లేకుండా విడుదల చేయాలని తాము ఆదేశించినప్పటికీ సదరు జర్నలిస్టుపై ఛార్జిషీటు దాఖలు చేసినందువల్ల ట్రయల్ కోర్టు సంతృప్తి మేరకు బెయిలు బాండ్లు తీసుకుని కస్టడీని విడుదల చేయాలని తాము సూచిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. తాము చేసిన వ్యాఖ్యలేవీ కూడా ఈ కేసులో అర్హనీయమైన అంశాలుగా పరిగణించకూడదని కూడా స్పష్టం చేసింది. ఈ కేసులో ప్రబిర్ పురకాయస్థతోపాటు న్యూస్‌క్లిక్ మానవ వనరుల విభాగం అధిపతి అమిత్ చక్రవర్తిని కూడా అరెస్టు చేశారు. తర్వాత వారు తమ అరెస్టును, పోలీస్ రిమాండ్‌ను సవాలు చేస్తూ కోర్టును ఆశ్రయించారు. అక్టోబరు 13న ఢిల్లీ హైకోర్టు తరువాయి 2లో

# కాయ్.. రాజా కాయ్!

దేశం, తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపై కోడి పందేలను మించిన బెట్టింగులు

ప్రత్యేక ఇంటర్‌నెట్ సైట్లు

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది.. పోలింగ్ సైతం పూర్తయింది. ఇక పందెల పర్వం మొదలైంది. కేంద్రంలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి, ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది అనే అంశాలతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు అనే దానిపై జోరుగా బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు సమాచారం. ఈ బెట్టింగ్‌లు సుమారు రూ.వేల కోట్లలో నడుస్తున్నట్లు తెలుస్తుంది. బెట్టింగ్‌లపై ఆయా పార్టీల అభిమానులు ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎపిలో అసెంబ్లీ ఎన్నికలపై మరింత జోరుగా బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసే అంశంతో పాటు పలానా ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు గెలుస్తారని పోటాపోటీగా బెట్టింగ్‌లు పెడుతున్నట్లు సమాచారం. తెలంగాణలో మాత్రం ఏ పార్టీకి ఎన్ని ఎంపి సీట్లు వస్తాయనేదానిపై బెట్టింగ్ రాయుళ్లు బెట్టింగ్‌లు పెడుతున్నారు.

### ప్రోత్సహిస్తున్న బెట్టింగ్ నిర్వాహకులు

ఐపిఎస్ క్రికెట్ మ్యాచ్‌లో బిజీబిజీగా ఉన్న బెట్టింగ్ నిర్వాహకులకు తాజాగా ఎన్నికల ఫలితాలపై కూడా ఫోకస్ పెట్టారు. ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ పెట్టేందుకు వీళ్లు ప్రోత్సహిస్తున్నారు. పలానా పార్టీ నేతలు గెలుస్తారని, పలానా పార్టీ నేతలు ఓడిపోతారంటూ తెర వెనుక ప్రచారం నిర్వహిస్తూ న్నారు. ఆయా పార్టీల సానుభూతిపరులు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పోటా పోటీగా బెట్టింగ్‌లు పెడుతున్నారు.

### రూ.వేల కోట్లలో బెట్టింగ్‌లు

బెట్టింగ్ పెట్టాలనుకునే వారి కోసం నిర్వాహకులు ప్రత్యేకంగా ఇంటర్‌నెట్ సైట్లలను తయారు చేశారు. టెలిగ్రామ్, పవర్ ఎక్స్ఛేంజ్, సిల్వల్ ఎక్స్ఛేంజ్, వరల్డ్ 777, సీతా ఎక్స్ఛేంజ్, గో ఎక్స్ఛేంజ్ ఇందులో ముఖ్యమైనవి. ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఈ సైట్లలో 10 కోట్లకుపైగా బెట్టింగ్ రాయుళ్లు చేరినట్లు సమాచారం. ఈ లెక్కన రూ.వేల కోట్లలో తరువాయి 2లో



| | | |
|---|---|---|
| BJP Will Win Total Seats In Himachal Pradesh LS 2024 | 4 / 90 | 4 / 60 |
| BJP Will Win Total Seats In Haryana LS 2024 | 5 / 100 | 6 / 100 |
| BJP Will Win Total Seats In Uttar Pradesh LS 2024 | 64 / 100 | 66 / 100 |
| BJP Will Win Total Seats In Jharkhand LS 2024 | 10 / 100 | 11 / 100 |
| BJP Will Win Total Seats In Tamilnadu LS 2024 | 3 / 110 | 3 / 80 |
| BJP Will Win Total Seats In West Bengal LS 2024 | 19 / 100 | 21 / 100 |
| TMC Will Win Total Seats In West Bengal LS 2024 | 22 / 100 | 24 / 100 |
| BJP Will Win Total Seats In Odhisa LS 2024 | 12 / 100 | 13 / 100 |
| BJP Will Win Total Seats In Punjab LS 2024 | 2 / 130 | 2 / 90 |
| BJP Will Win Total Seats In Telangana LS 2024 | 6 / 100 | 7 / 100 |
| Congress Will Win Total Seats In Telangana LS 2024 | 8 / 100 | 9 / 100 |
| BJP Will Win Total Seats In Maharashtra LS 2024 | 18 / 100 | 20 / 100 |
| BJP Will Win Total Seats In Bihar LS 2024 | 13 / 100 | [illegible] |



# రాజకీయాలు పక్కనపెట్టండి

రైతులను ఆదుకోండి

ప్రభుత్వానికి కెటిఆర్ విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాజకీయాలను పక్కనపెట్టి రైతన్నలను ఆదుకోవాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం తరుగు అంశంలో కూడా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరం అంశంలో బిజెపి ఆలోచనలు వేరేలా ఉన్నాయని, వారి కుట్రలను జూన్ 4 తర్వాత అర్థం చేసుకుంటారన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ మాజీ మంత్రులు జి.జగదీష్ రెడ్డి, సత్యవతి రాథోడ్, బిఆర్‌ఎస్ లోక్‌సభపక్ష నేత నామ నాగేశ్వర్ రావు, మాజీ ఎంఎల్‌ఎలు మదుసూధన్ చారి, దాస్యం వినయ్‌కుమార్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌ఎ పల్లా రాజేశ్వర్ రెడ్డి, నల్లగొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ బిఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డితో కలిసి కెటిఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నారని తరువాయి 2లో

# పేదలకు ఉచిత రేషన్ రెట్టింపు

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హామీ



**లక్నో :** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పేదలకు బిజెపి ప్రభుత్వం ఇస్తున్నదానికంటే రెట్టింపుగా ఉచిత రేషన్ ఇస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ ప్రభుత్వ పథకంలో పేదలకు ప్రతి నెల ఐదు కిలోల చొప్పున ఇస్తున్న రేషన్‌పై ఖర్గే ప్రస్తావిస్తూ.... కాంగ్రెస్ ఆహార భద్రతా చట్టాన్ని తీసుకువచ్చిందని, కానీ బిజెపి ఏమీచేయ లేదన్నారు. బిజెపి ఐదు కిలోలు మాత్రమే ఇస్తుందని, ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడితే పేదలకు 10 కిలోల ఉచిత రేషన్ ఇస్తామని ఖర్గే స్పష్టం చేశారు. బుధవారం ఆయన సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్‌తో సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇంతవరకూ తరువాయి 8లో

# సిఎఎ ద్వారా 14 మందికి పౌరసత్వం



న్యూఢిల్లీ : పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) ద్వారా తొలిసారిగా 14 మందికి బుధవారం భారత పౌరసత్వం లభించింది. వివాదాస్పద సిఎఎ చట్టానికి సంబంధించి రెండు నెలల క్రితం నిబంధనలు నోటిఫై అయిన తరువాత మొదటిసారిగా మూడు పొరుగు దేశాలకు చెందిన ముస్లింయేతరులు పౌరసత్వం వచ్చింది. వారికి హోం మంత్రిత్వ శాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా సర్టిఫికెట్లను అందజేశారని హోం శాఖ అధికార ప్రతినిధి తెలియజేశారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ భల్లా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, పోస్టల్ శాఖ కార్యదర్శి తదితర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోబంగ్లాదేశ్ నుండి పెద్ద సంఖ్యలో వచ్చి తరతరాలుగా స్థిరపడిన మతువా వర్గం ప్రజల పౌరసత్వ అంశం ఎన్నికల వివాదంగా తరువాయి 2లో

# ఎపిలో అల్లర్లపై ఇసి సీరియస్

ఢిల్లీకి రావాలని సిఎస్, డిజిపికి ఆదేశం




**న్యూఢిల్లీ :** ఎపిలోని పల్నాడు, చంద్రగిరి సహా పలు చోట్ల జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాకు ఇసి సమన్లు జారీ చేసింది. పోలింగ్ తర్వాత తరువాయి 2లో



# ‘ఉపాధిహామీ’ పనుల్లో సౌకర్యాల జాడేది?

కూలీలకు తాగునీరు, నీడ కరవు

పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు 2005 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం లేని స్థానికులకు 100 రోజులు పనిదినాలు కల్పించేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. జిల్లావ్యాప్తంగా గ్రామాలలో ఉపాధి హామీ పథకాన్ని పర్యవేక్షించేందుకు అధికారులను నియమించారు. వీరు పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, తరువాయి 8లో

## ఈశాన్య ఉక్రేన్ యుద్ధంలో రష్యా పైచేయి

### జెలెన్‌స్కీ ఆందోళన




**మాస్కో :** ఉక్రేన్‌లో జరుగుతున్న యుద్ధం మూడు నాలుగు రోజులుగా మరింత ఉద్ధృతరూపం దాల్చింది. దక్షిణ ఉక్రేన్‌లో రష్యా చేసిన గగనతల దాడుల్లో 17 మంది గాయపడ్డారు. ఈశాన్య ఉక్రేన్‌లో జరుగుతున్న యుద్ధంలో రష్యా పైచేయి సాధించింది. దీంతో ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళనలో పడ్డారు. విదేశీ పర్యటనలు కూడా వాయిదా వేసుకున్నారు. ఖార్కీవ్ ప్రాంతం నుండి 8,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గడచిన 24 గంటల్లో 1,200 మంది సైనికులను ఉక్రేన్ కోల్పోయిందని రష్యా రక్షణమంత్రిత్వశాఖ బుధవారం ప్రకటించింది. మూడు యుద్ధ టాంకులను, కంబాట్ వెహికిల్స్‌ను ధ్వంసం చేశామని, ఉక్రేన్ వైమానిక వ్యవస్థకుచెందిన మిగ్–29 యుద్ధ విమానాన్ని కూడా ధ్వంసం చేశామని ప్రకటించింది. కాగా అదేసమయంలో ఉక్రేన్ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ఆయుధాలు సత్వరం సరఫరా చేయాలని ఉక్రేన్‌లో ఆకస్మిక పర్యటన చేసిన అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్‌కు విజ్ఞప్తి చేశారు. ఉక్రేన్‌కు మరో రెండు బిలియన్ డాలర్లు అదనపు సహాయం చేస్తామని బ్లింకెన్ కీవ్ పర్యటనలో ప్రకటించారు. ఈ దశలో ఇప్పటికే ఆరు ఉక్రేన్ గ్రామాలను స్వాధీనం చేసుకున్న రష్యా బుధవారంనాడు మరో గ్రామాన్ని స్వాధీనం చేసుకుందని రష్యా రక్షణమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఝుపోర్‌ఝియా రాష్ట్రం పోలోగొవ్‌స్కీ జిల్లాలోని రబోటైన్ అనే పేరుగల చిన్న గ్రామాన్ని రష్యా సైన్యం స్వాధీనం చేసుకుంది. ఈ గ్రామం కోసం ఏడు నెలలుగా ఉక్రేన్–రష్యా సేనలమధ్య పోరాటం జరుగుతోంది. ఝురైకా, గ్రానోవ్, లిప్స్టీ, వోల్‌ఛాన్‌స్క్ ప్రాంతాలలో వంతెనలను కూడా రష్యా సైన్యం కూల్చివేసింది. ఖార్కీవ్ ప్రాంతంలోని మరో రెండు ప్రదేశాలను కూడా రష్యా సైన్యం స్వాధీనం చేసుకుంది. ఉత్తర,దక్షిణ, తూర్పు, పశ్చిమ దిక్కులలో మోహరించిన రష్యా సైన్యం ముందుకు వెళుతోందని తెలిపింది.

## జైలు అధికారుల నిరసనలతో అట్టుడికిన ఫ్రాన్స్

### కిక్కిరిసిన జైళ్ళు : నేరస్తుల వీరవిహారం



**పారిస్ :** జైళ్ళన్నీ ఖైదీలతో నిండిపోయాయనీ, ఖైదీలు సమస్యలు సృష్టిస్తున్నారనీ, హింసాకాండకు పాల్పడుతున్నారనీ మొత్తుకుంటున్న ఫ్రాన్స్‌దేశ జైళ్ళశాఖ అధికారులు బుధవారంనాడు పెద్ద నిరసన ప్రదర్శన చేశారు. దీనికి తక్షణం పరిష్కార చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నోర్మండీ మోటర్ హైవే లో భారీ భద్రతమధ్య ఖైదీలను తీసుకువెళుతున్న వాహనంపై ఒక ఆగంతకుడు టోల్‌గేట్ పాయింట్ వద్ద దాడిచేసి ఇద్దరు జైలు అధికారులను కాల్చి చంపి డ్రగ్స్ కేసులో నేరస్తులైన ఇద్దరు ఖైదీలను విడిపించుకుని తీసుకుపోయాడు. ఈ ఘటన మంగళవారంనాడు జరిగింది. ఈ కాల్పుల్లో ప్రిజన్ ఆఫీసర్లు ఫాబ్రిస్ మొయిల్లో, ఆర్నెడ్ గార్నియాలు మరణించారు. మరో ముగ్గురు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని మే 14న ఫ్రెంచ్ ప్రధానమంత్రి గాబ్రియేల్ అత్తల్ పార్లమెంటులో ప్రకటించారు. ఈ ఘటన తర్వాత జైళ్ళశాఖలో పనిచేసే వందలాదిమంది అధికారులు, సిబ్బంది వీధుల్లోకి వచ్చారు. నిరసన ప్రదర్శనలు జరిపారు. ఫ్రాన్స్ దేశవ్యాప్తంగా జైళ్ళవద్ద సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది ప్రవేశమార్గాలలో రాకపోకలను అడ్డుకుని నిరసన ప్రదర్శనలు జరిపారు.

# ఇజ్రాయిల్‌కు 100 కోట్ల డాలర్ల అమెరికా ఆయుధాలు

### పునరాలోచనలో బైడెన్ యంత్రాంగం

**టెల్‌అవీవ్ :** ఇజ్రాయిల్ విషయంలో పూటకో మాట, గంటకో వైఖరి ప్రదర్శిస్తున్న అమెరికా తాజాగా నేతన్యాహూ ప్రభుత్వానికి 100 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలను సరఫరా చేసే విషయాన్ని పరిశీలిస్తున్నది. నిన్నటివరకూ ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేసే ప్రసక్తే లేదని చెబుతూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయిల్ 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పంపిన సందేశంలో ఇజ్రాయిల్ రక్షణకు ఉక్కు కవచంలా అమెరికా నిలబడుతుందనీ, తన బొందిలో ఊపిరి ఉన్నంతవరకూ తాను ఇజ్రాయిల్ పక్షం వహిస్తానని ప్రకటించిన బైడెన్ పాలనాయంత్రాంగం కొత్తగా ఆయుధాలు పంపేవిషయాన్ని పరిశీలిస్తున్నది. బాహ్యప్రపంచం పూర్తిస్థాయిలో ఇజ్రాయిల్‌ను ఒక దుష్టశక్తిగా పరిగణించి తీవ్రంగా వ్యతిరేకిస్తుండగా ఆ వ్యతిరేకతను తట్టుకోలేక సన్నాయినొక్కులు నొక్కుతూ పూటకో ప్రకటన చేయడం వివాదాస్పదంగా మారింది. అమెరికా అసలు రంగును బయటపడేసింది. ఇజ్రాయిల్ సంపూర్ణ రక్షణకే అమెరికా కట్టుబడి ఉందని బైడెన్ నిర్ద్వంద్వంగా ప్రకటించారు. ఇజ్రాయిల్‌కు ఒక 100 కోట్ల డాలర్లకు పైగా విలువైన కొత్త ఆయుధాలను విక్రయించాలని భావిస్తున్నట్లు బైడెన్ యంత్రాంగం బుధవారంనాడు కాంగ్రెస్‌కు సూచనాప్రాయంగా తెలియజేసింది. కొద్ది వారాల క్రితం భారీ ఆయుధాలతో కూడిన షిప్‌మెంట్‌ను ఇజ్రాయిల్‌కు పంపే విషయాన్ని పునరాలోచించి జాప్యం చేసి ఆపేసిన అమెరికా ఇప్పుడు కొత్త రాగం అందుకుంటున్నది.




**ఐడిఎఫ్ దాడుల్లో 40 మంది పాలస్తీనియన్లు మృతి**

పాలస్తీనాపై ఇజ్రాయిల్ ప్రారంభించిన యుద్ధం బుధవారంనాటికి 222వ రోజుకు చేరుకుంది. తాజాగా రఫాలో జరిపిన దాడుల్లో 40 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఒక హిజ్బుల్లా ఉగ్రవాదిని కూడా మట్టుపెట్టినట్లు ఐడిఎఫ్ ప్రకటించింది. ఈనెల 3వ తేదీ నుండీ ఇప్పటివరకూ తూర్పు రఫా నుండి 4,50,000 మంది పాలస్తినా ప్రజలు భయంతో ఆ ప్రాంతాన్ని వదిలి మరో ప్రాంతానికి పారిపోయారు. గాజాలో గత ఏడాది అక్టోబరు 31న ఇజ్రాయిల్ యుద్ధం ప్రారంభించి 3.80 లక్షల ఇళ్ళను నేలమట్టం చేయడంతో 20 లక్షలమంది పాలస్తీనియన్లు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి వెళ్ళిపోయారు. వీరిలో చాలామందిమరణించగా, 15 లక్షలమంది రఫాలో తలదాచుకున్నారు. ఇప్పుడు రఫాలో కూడా వారికి మనుగడ లేదు.

**చర్చలు స్తంభించాయ్ : ఖతార్ వెల్లడి**

రఫాలో ఇజ్రాయిల్ దాడుల కారణంగా కైరో వేదికగా జరుగుతున్న శాంతి చర్చలు పూర్తిగా స్తంభించాయని ఖతార్ ప్రభుత్వ మధ్యవర్తులు ప్రకటించారు. ఈ దాడులే అతిపెద్ద ఆటంకంగా ఉన్నాయని, దీనివల్ల ఇక ఇప్పటివరకూ జరిగిన ప్రయత్నాలు ముందుకు సాగకుండా స్తంభించిపోయాయనీ ఖతార్ మధ్యవర్తి ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.గడచిన కొద్దివారాలుగా పరిస్థితులు చాలా అనుకూలంగా మారాయనీ, హమాస్ కూడా సవరించిన శాంతి ప్రతిపాదనలకు అంగీకారం తెలియజేసిందనీ, కానీ పరిస్థితులు ఎదురు తిరగడంతో చర్చలు దాదాపు స్తంభించాయని మహ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ బుధవారంనాడు ప్రకటించారు. యుద్ధం ఆపుతారా? లేదా? అనే విషయంపై ఇజ్రాయిల్ వైపు నుండి ఎలాంటి స్పష్టతా లేదని ఆయన అన్నారు. కాగా ఖతార్ విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి విడిగా పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, మే 9వ తేదీ నుండి గాజాలో ప్రజలకు ఏ విధమైన ఆహార సహాయం, సరఫరాలు జరగడంలేదని చెప్పారు.

## ఫ్రెంచ్ వలస న్యూ కలెడోనియాలో అల్లర్లు




### ముగ్గురు మృతి
### వందల మందికి గాయాలు

**నౌమియా :** ఫ్రెంచ్ వలసప్రాంతం న్యూ కలెడోనియాలో బుధవారం చెలరేగిన నిరసన ప్రదర్శనలు హింసాత్మకరూపం దాల్చాయి. ఈ ఘర్షణలో ముగ్గురు మరణించారు. వందలాదిమంది గాయపడ్డారు. 130 మందిని మున్సిపల్ పోలీసులు అరెస్టు చేశారు. గడచిన 30 ఏళ్ళలో ఎన్నడూలేన విధంగా మళ్ళీ న్యూ కలెడోనియాలో హింస చెలరేగింది. దీంతో స్కూళ్ళు, కార్యాలయాలన్నీ స్తంభించాయి. రాజధాని నౌమియాలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. న్యూ కలెడోనియాలో ప్రదర్శనలు జరగక్కుండా కర్ఫ్యూ విధించారు. ఇద్దరు వ్యక్తులు మించి ఎక్కువమంది గుమిగూడటాన్ని నిషేధించింది.ఓటింగ్ చట్టంపై సంస్కరణలకు ఫ్రాన్స్ పార్లమెంటు ప్రతిపాదనలు చేయడంతో న్యూ కలెడోనియాలో నిరసనలు వెల్లువెత్తాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ఈ విషయంపై చర్చించేందుకు తక్షణం మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఫ్రాన్స్‌లో పుట్టి నూకలెడోనియాలో పది సంవత్సరాలుగా జీవిస్తున్న వారికి అక్కడి స్థానిక ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించే విషయంపై రాజ్యాంగపరమైన సంస్కరణలు తెచ్చేవిషయంపై ఫ్రాన్స్ పార్లమెంటు చర్చిస్తున్నది. దీనిని వ్యతిరేకిస్తూ న్యూ కలెడోనియాలో నిరసన ప్రదర్శనలు ఘర్షణలుగా మారి అవికాస్తా హింసాత్మకంగా మారాయి. ఈ సంక్షోభంపై చర్చించేందుకు ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు మేక్రాన్ ఒక సమావేశం ఏర్పాటు చేశారు. చిరకాలంగా న్యూ కలెడోనియాలో జీవిస్తున్న భూమిపుత్రులకు ఈ కొత్త ఓటింగ్ హక్కు సవరణ చర్యలు తీవ్ర విఘాతంగా మారతాయని, వారి హక్కులను పలుచన చేస్తాయనీ ఇండిపెండెన్స్ అనుకూల శక్తులు వాదిస్తున్నాయి. ఫ్రెంచ్ పార్లమెంటు ఈ ఓటింగ్ సంస్కరణలపై తుది విడత బిల్లు ఆమోదం గురించి వచ్చేనెలలో సమావేశం అవుతుంది. ఈ లోపు న్యూ కలెడోనియాలో స్వాతంత్ర్య అనుకూల, వ్యతిరేక వర్గాలతో చర్చలు జరపాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ నిర్ణయించారు. నెపోలియన్ కాలం నుండీ నూ కలెడోనియా ఫ్రాన్స్‌కు వలసప్రాంతంగా ఉంటున్నది. ఫ్రాన్స్‌కు 17,000 కి.మీదూరంలో ఫసిఫిక్ మహాసముద్రం నైరుతీప్రాంతంలో ఉన్న న్యూకలెడోనియా దీవుల తరపున ఫ్రాన్స్ పార్లమెంటులో కూడా ప్రాతినిధ్యం ఉంది. న్యూ కలెడోనియా ప్రజలకు ఫ్రాన్స్‌దేశీయులతో సమానంగా ఓటు హక్కు ఉంది. ఈ విషయంలో సంస్కరణలు ప్రభుత్వం ప్రతిపాదించింది.

### ఇజ్రాయిల్ హింసాకాండకు గూగుల్ వత్తాసు!

## 'ప్రాజెక్టు నింబస్' రద్దుకు మౌంట్ వ్యూలో భారీ ప్రదర్శన




**మౌంట్ వ్యూ:** 'ప్రాజెక్ట్ నింబస్'కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. పాలస్తీనియన్లపై గాజా, రఫా ప్రాంతాలలో ఇజ్రాయిల్ సామూహిక హత్యాకాండ కొనసాగించడానికి ఐడిఎఫ్ (ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్)కు ''ప్రాజెక్టు నింబస్'' ద్వారా గూగుల్ వత్తాసు పలుకుతోందనీ, వెంటనే ఆ ప్రాజెక్టును రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిరసన ప్రదర్శన జరిగింది. గూగుల్‌లో పని చేసే ప్రస్తుత ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు, పాలస్తినా అనుకూల మానవహక్కుల కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. కాలిఫోర్నియా రాష్ట్రం శాంతాక్లారా కౌంటీలోని మౌంట్ వ్యూ నగరంలో గూగుల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సదస్సు జరిగే సభా భవనం ప్రవేశ ద్వారం వద్ద నిరసన ప్రదర్శకులు గుమిగూడారు. సదస్సులో పాల్గొనే వారిని లోనికి వెళ్ళనీయకుండా అడ్డుకోవడంతో సదస్సుకు వచ్చిన ప్రముఖులు, సభ్యులు ఆ ద్వారాన్ని వదలి మరో ప్రవేశమార్గం ద్వారా లోనికి ప్రవేశించారు. ప్రాజెక్టు నింబస్ ద్వారా గూగుల్ పాలస్తీనియన్ల సామూహిక హత్యాకాండకు సహాయం చేస్తోందని నిరసన ప్రదర్శకులు నినాదాలు చేశారు. తక్షణం ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని వారు నినాదాలు చేశారు. పాలస్తినా అనుకూల, ఇజ్రాయిల్ వ్యతిరేక ప్రదర్శకులు వందలాదిమంది ఈ సదస్సు జరిగే భవంతి ప్రవేశ ద్వారా వద్ద గూగుల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ సర్వీసెస్ ద్వారా పాలస్తీనియన్ల సామూహిక హత్యాకాండ సాగించేందుకు ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్‌కు సహాయం చేసేవిధంగా 1.2 బిలియన్ డాలర్లతో గూగుల్, అమెజాన్ కంపెనీలు రెండూ చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని, ప్రాజెక్టు నింబస్‌ను వెంటనే ఆపేయాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ యుద్ధం కోసమే ప్రత్యేకంగా గూగుల్ ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేసిందని ప్రదర్శకులు నిరసన తెలియజేశారు. గత నెలలో కూడా గూగుల్‌లో పని చేసే ఉద్యోగులు పెద్ద సంఖ్యలో విధులను బహిష్కరించి వీధుల్లోకి వచ్చి ''ప్రాజెక్టు నింబస్''ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూయార్క్, కాలిఫోర్నియా నగరాలలో నిరసన ప్రదర్శనలు జరిపారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన గూగుల్ యాజమాన్యం ఇందుకు ప్రధాన బాధ్యులైన 28 మంది ఉద్యోగులను విధులనుండి తొలగించింది. కాగా గతవారంలో కూడా మరో 20 మంది ఉద్యోగులను విధుల నుండి యాజమాన్యం తొలగించిందని ఉద్యోగులు చెప్పారు.

## భవనాలు స్వాధీనం (మొదటి పేజీ తరువాయి)

చేయాలని సిఎం ఆదేశించారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిరిన వాటిని పరిష్కరించుకోవాలని, పీటముడి పడిన అంశాలపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా తదుపరి కార్యాచరణ చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. పదేండ్లు పూర్తవనుండటంతో పునర్విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనుంది. ఈ పదేండ్ల కాలానికి ఎపికి కేటాయించిన లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్ వంటి భవనాలను జూన్ 2 తర్వాత రాష్ట్ర అధీనంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పునర్విభజన చట్టం ప్రకారం పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఇప్పటివరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదికను తయారు చేయాలని ఆదేశించారు.

## ఇసి సీరియస్ (మొదటి పేజీ తరువాయి)

హింసాత్మక ఘటనలపై వివరణ కోరింది. వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాలని సిఎస్, డిజిపిని ఆదేశించింది. హింసాత్మక ఘటనలు జరుగుతాయని ముందే హెచ్చరికలు ఉన్నా పోలింగ్ రోజు అంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారని ఇసి ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశించింది. ఈమేరకు ఇద్దరు అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు వివరణ ఇవ్వనున్నారు. పలనాడులో స్వయంగా పర్యటించిన ఎపి ప్రత్యేక అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా ఈ అంశాలను నేరుగా సిఇసికి నివేదించారు.

## అరెస్టు చెల్లదు (మొదటి పేజీ తరువాయి)

పురకాయస్థ, చక్రవర్తి దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది. ఉగ్రవాద వ్యతిరేక చట్టం 'ఉపా' కింద తనను అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ చక్రవర్తి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఇప్పటికే ఉపసంహరించుకున్నారు. చైనా అనుకూల ప్రచారం భారతదేశంలో చేయడం కోసం ఆ దేశం నుండి న్యూస్‌క్లిక్ నిధులు పొందిందని ఉపా చట్టం కింద చేసిన ఆరోపణల కేసులో చక్రవర్తి అప్రూవర్‌గా మారడానికి ఢిల్లీ కోర్టు అనుమతించింది. ఢిల్లీ పోలీస్ తరపున ధర్మాసనం ఎదుట హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు ఈ తీర్పు అనంతరం మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ అరెస్టు చెల్లదని కోర్టు చెప్పినప్పటికీ, దిద్దుబాటు ద్వారా అరెస్టు చేయడానికి సరైన అధికారాలను ఉపయోగించడానికి ఈ తీర్పు పోలీసులకు ఎలాంటి ఆటంకం కలిగించదని అన్నారు.

## కాయ్.. రాజా కాయ్..!
(మొదటి పేజీ తరువాయి)

బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఆన్‌లైన్ ద్వారా బెట్టింగ్‌లు కడుతున్నారు. ఈ సైట్లలో నిర్వాహకులు కొన్ని టార్గెట్లను ఇచ్చారు. వాటిని సభ్యులు ఎంచుకుని ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. దేశంలోని ఆయా రాష్ట్రాలలో బిజెపి, కాంగ్రెస్‌కు ఎన్నెన్ని సీట్లు వస్తాయి, రావు అంశాలను కూడా సైట్లలో పెట్టారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే నిర్వాహకులు బిజెపికి ఆరు సీట్లు రావని, ఏడు వస్తాయని అంశాలను పెట్టారు. ఇందులో సభ్యులు ఏదైనా అంశాన్ని ఎంచుకుని బెట్టింగ్ పెట్టాల్సి ఉంటుంది. అలాగే తెంగాణలో కాంగ్రెస్‌కు ఎనిమిది సీట్లు రావని, తొమ్మిది సీట్లు వస్తాయి అనే అంశాన్ని కూడా పెట్టారు.అందులో ఏది ఎంచుకున్నా గెలిసిన వారికి వందకు వంద రూపాయలను నిర్వాహకులు ఇస్తారు.

## 14 మందికి పౌరసత్వం
(మొదటి పేజీ తరువాయి)

మారింది. వారికి సిఎఎ కింద పౌరసత్వం ఇస్తామని బిజెపి అంటుంటే, ఇక్కడే స్థిరపడి , అన్ని రకాల ఆధారలు ఉన్నందున వారు సిఎఎ కింద దరఖాస్తు చేసుకోనవసంర లేదని టిఎంసి పేరొకంది. ఈ నేపథ్యంలో మతువా వర్గ ప్రజలు ప్రభావితం చేసే లోక్‌సభ నియోజకవర్గాలకు మే 20న ఎన్నికలు జరుగున్న నేపథ్యంలో సిఎఎ కింద తొలిసారిగా 14 మందికి భారతీయ పౌరసత్వం ఇచ్చారు.

# ఎన్నికల అనంతరం విధుల్లోకి సిఎం రేవంత్‌రెడ్డి

### ధాన్యం కొనుగోలు, వానాకాలం సీజన్‌కు విత్తనాలు, ఎరువుల సరఫరాపై దృష్టి
### వ్యవసాయం, విద్య, వైద్య రంగాలలో సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్షలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రెండు దాదాపు రెండు నెలలు బిజిబిజీగా గడిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం పరిపాలనపై దృష్టి సారించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండడంతో సచివాలయానికి దూరంగా ఉన్న సిఎం ఎన్నికలు ముగియగానే తన అధికారిక పనుల్లో నిమగ్నమయ్యారు. ''లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో మెజారిటీ సీట్లు సాధిస్తాం. ఎన్నికలు అయిపోమాయి. రాజకీయాలు, విమర్శలు, ప్రతివిమర్శలు కూడా ముగిశాయి. ఇక పరిపాలనపై దృష్టి సారిస్తాను'' అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆ మేరకు బుధవారం సచివాలయానికి వచ్చిన రేవంత్ రెడ్డి వ్యవసాయం, విద్య, వైద్య రంగాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫోకస్ పెట్టి వరుస సమీక్షలు చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత పూర్తిస్థాయి రాజకీయ నాయకుడిగా మారిపోయిన సిఎం రేవంత్‌రెడ్డి బిజెపి అగ్రనేతలను సవాల్ చేసి, సరికొత్త ప్రచార వ్యూహాలతో కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్ నింపారు. పరిపాలనపై దృష్టి పెట్టిన రేవంత్‌రెడ్డి ధాన్యం కొనుగోళ్లు, వానాకాలం సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువులు, జలవనరుల పరిస్థితి, భూగర్భజలాలు, రైతులకు ప్రభుత్వం తరుపున అందాల్సిన సాయం అన్నింటిపై సమీక్ష జరిపారు. రైతు సంక్షేమ కార్పొరేషన్ ద్వారా రుణమాఫీ చేసే అంశంపైనా సమీక్షించినట్లు సమాచారం. ఉద్యోగ నియామకాలు, కార్పోరేషన్ల ఏర్పాటుపైనా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి తన అధికారిక కార్యకలాపాలు చేపట్టడంతో మంత్రులు కూడా తమ శాఖల పనులు మొదలుపెట్టారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్‌ఎస్ నిరసనలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సన్న వడ్ల కు మాత్రమే రూ.500ల బోనస్ చెల్లిస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడమేనని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని,కానీ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనన్నారు. రైతాంగ హక్కులను, హామీలను సాధించే వరకు బిఆర్‌ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడుతుందన్నారు. రైతాంగానికి భరోసా కల్పించేదిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ వడ్ల కల్లాలకు వెళ్లాలని, రైతులకు అండగా నిలువాలని కెసిఆర్ తెలిపారు.

## మరో మూడు రోజులు వర్షాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో మూడు రోజుల పాటు తేలికపాటు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. వివిధ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. గురువారం కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాల్‌పల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, నిజామాబాద్‌లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 కిలో మీటర్ల నుంచి 50 కిలో మీటర్ల వేగంతఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అదేవిధంగా శుక్రవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో, శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అధికారులు వెల్లడించారు.

## రుణమాఫీ చేయాల్సిందే
(మొదటి పేజీ తరువాయి)

మిల్లులు వద్ద ఉన్న ధాన్యం తడిసిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తాజాగా తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలంటూ కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం కొమలంచ గ్రామంలో రైతులు రోడ్డెక్కారు. గత ఐదు రోజుల నుంచి గ్రామంలో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని కామారెడ్డి రైతులు నిరసనకు దిగారు. 40 లారీలకు పైగా ధాన్యం ఇంకా కల్లాల్లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్లను ఎఫ్‌సీఐ కేంద్రాలకు తరలించి 25 రోజులు గడిచినా ఇంకా తూకం జరగడం లేదని వాపోయారు. అధికారులు వచ్చి తమ సమస్యను పరిష్కరించేంత వరకు కదిలేదంటూ రోడ్డుపై భైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'అలాగే నిర్మల్ జిల్లా మామడ, లక్ష్మణ చందా మండలాల్లో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కల్లాల్లోని ధాన్యం తడిసి ముద్దయిపోయింది. చేతికొచ్చిన పంట వర్షానికి తడిసి ముద్ద కావడంతో మొలకలొచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలో కొనుగోలు కేంద్రాల ప్రారంభించి మాసం రోజులు గడుస్తున్న పూర్తిగా వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న వరి ధాన్యం మొలకెత్తిపోయింది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. మండల పరిధిలో కొనుగోలు కేంద్రం వద్ద నుండి 80 శాతం వరి ధాన్యం తరలించినప్పటికీ 20 ధాన్యం ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్ర వద్ద కొనుగోలు జరగడం లేదు. దీనితో నెలరోజుల నుండి రైతులు కొనుగోల కేంద్రంలో వద్ద రైతులు రాత్రి పగలు పడి కాపులు కాస్తున్నారు. కొనుగోలు ప్రారంభంలో సన్న వరి ధాన్యానికి రైస్ మిల్లర్స్ అదనంగా 300 రూపాయలు రైతులకు చెల్లించారు కానీ, చివరి సమయంలో రైస్ మిల్లర్స్, అసోసియేషన్ సిండికేట్ వ్యవహరించి అదనంగా మద్దతు ధర ప్రకటించవద్దని మిల్లర్స్ నిర్ణయించుకున్నారని రైతుల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సన్న వరి ధాన్యానికి అదనంగా మద్దతు ప్రకటిస్తుందని గంపెడు ఆశతో ఎదురుచూస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం నిలువలు అలాగే ఉంచారు. మండల పరిధిలోని రాజ్యా తండా, తమ్మయపల్లి, అరికెల, పోమ్లతాండాలో తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ధాన్యం నిల్వలు అలాగే ఉండిపోయాయి. ఒక లారీ రైస్ మిల్ వద్ద ఖాళీ కావడానికి నాలుగైదు రోజులు సమయం పట్టడంతో కొనుగోలు కేంద్రం తూకం వేసిన వరి ధాన్యం బస్తాలు ఎక్కువగా నిలువలు ఉన్నాయని రైతుల ఆరోపిస్తున్నారు.

**జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో :** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలం గూడూరులో ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు నత్త నడకన సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాలు, తేమ పేరుతో అధికారులు వేధిస్తున్నారని ఆవేదన చెందారు. 20 రోజులుగా ధాన్యం కొనుగోలు చేయటం లేదని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ రహదారి 163పై బైఠాయించారు. రైతుల ధర్నాతో హైదరాబాద్‌వరంగల్ వెళ్లే వాహనాలు రోడ్లపై నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులతో రైతులు వాగ్వాదానికి దిగారు. అధికారులకు చెప్పి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

## విద్యుత్ వైఫల్యాలకు నేను బాధ్యున్ని అనడం విడ్డూరం : హరీశ్‌రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** విద్యుత్ రంగ వైఫల్యాలకు తానే భాధ్యుడన్నట్టుగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించామని, రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై సిఎం నిరాధార ఆరోపణ చేస్తున్నారన్నారు.

## రాజకీయాలు పక్కనపెట్టండి
(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. రైతన్నలు తీవ్ర కష్టాల్లో బాధపడుతున్నారని, రైతులు తమ ధాన్యం ప్రభుత్వం కొనడంలేదనే దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయని, తమ ధాన్యం కొనే నాథుడు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడంలో ఆలస్యం కావడం, అకాల వర్షాలు కురుస్తుండటంతో మొత్తం ధాన్యం వర్షాల పాలవుతోందన్నారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారి లేకపోవడం, కొనుగోలు చేయాలని ఆదేశించే ప్రజాప్రతినిధి లేకపోవడంతో రైతన్నలు తీవ్ర నష్టాల పాలవుతున్నారని తెలిపారు. ఇప్పటకైనా ప్రభుత్వం దాన్యం కొనుగోళ్లలో వేగాన్ని పెంచాలని, ఎట్టి పరిస్థితులలో రైతుకు అన్యాయం చేయకుండా తరుగు లేకుండా రైతన్నలకు న్యాయం చేయాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ధర్నాలు, రాస్తారోకోలు నిరసనలు తెలియచేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం స్పందించకపోతే రైతన్నల కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్లపైన ఎక్కాల్సి వస్తుందని కెటిఆర్ హెచ్చరించారు. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని వారికి బిఆర్‌ఎస్ అండగా ఉంటుందని హామీనిచ్చారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.3,87,000 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసిందని ఆర్‌బిఐ తెలిపిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టు ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నదని దివాళ కోరు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల పైన తప్పుడు ప్రచారం చేసినందుకు రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎకరాల్లో పత్తి సాగు (మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ ఈసారి కేంద్ర ప్రభుత్వం బోల్‌గార్డ్ – II రకం పతి విత్తన ప్యాకెట్ గరిష్ట ధరను రూ.864లు గా నిర్ణయించిందని, ఏ డీలరైనా అంత కంటే ఎక్కువ ధరకు అమ్మినా, విత్తన సరఫరాలో ఏ కంపెనీ అయినా ఇబ్బందులు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. జిల్లాల వారీగా తనిఖీ బృందాలు ఏర్పాటు చేసుకుని, ఎప్పటికప్పుడు అమ్మకాలను పర్యవేక్షిస్తూ నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 2021వ సంవత్సరంలో రాష్ట్రంలో 60.53 లక్షలు ఉన్న పత్తి సాగు విస్తీర్ణం కాగా, క్రమంగా తగ్గుతూ 2023 నాటికి 45.17 లక్షలకు పడిపోయిందన్నారు. అయితే ప్రపంచ మార్కెట్లో పత్తికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈసారి విస్తీర్ణం పెరిగే అవకాశముందని, దానికి తగ్గట్లుగా బిజి–II విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. గతేడాది 90 లక్షల ప్యాకెట్లు అమ్ముడుపోగా, ఈసారి 120 లక్షల ప్యాకెట్లను మార్కెట్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే రెండు దఫాలు సంబంధిత అధికారులు, విత్తన కంపెనీలతో సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. విత్తన సరఫరా మొదలు, అమ్మకాల వరకు రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే ఏలాంటి చర్యలను ప్రభుత్వం సహించబోదని, విధులపట్ల అలసత్వం వహించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# 18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024

| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

## పాడెపై వచ్చి నామినేషన్ వేసిన ఇండిపెండెంట్



ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒక అభ్యర్థి వినూత్న రీతిలో గోరఖ్‌పూర్ స్థానానికి నామినేషన్ వేసారు. రంజన్ యాదవ్ అలియాస్ అర్థీ బాబా అనే వ్యక్తి పాడెపై ఊరేగుతూ నామినేషన్ వేసేందుకు వెళ్ళారు. రాప్తీ నది ఒడ్డున స్మశాన వాటిక వద్ద ఆయన ప్రచార కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ముప్పును ఎదుర్కొంటుందని, అది దాదాపు అంతిమయాత్రలో ఉన్నదని, చనిపోయేందుకు సిద్ధంగా ఉన్నదని రంజన్ యాదవ్ తెలిపారు. అందుకే తాను పాడెపై కూర్చొని నామినేషన్ వేసేందుకువెళ్ళినట్లు వెల్లడించారు.

## తొలిసారిగా ప్రచారానికి దూరమైన సోనియాగాంధీ

ఒకరోజు రాయ్‌బరేలీ వెళ్ళే అవకాశం



అనారోగ్య సమస్యతో బాధపడుతున్న సోనియాగాంధీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. ఒకసారి ఓటర్లకు లేఖ రాయడం, ఇటీవల వీడియో సందేశం ఇవ్వడం మాత్రమే చేశారు. రద్దీగా ఉన్న ప్రాంతాల కు వెళ్ళొద్దనే వైద్యుల సలహా, సూచనలను ఆమె పాటిస్తున్నారు. దీంతో ఆమె తొలిసారిగా ప్రచారంలో కనపడడంలేదు. అంతా రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీనే చూసుకుంటున్నారు. అయి తే, ఇప్పటి వరకు తాను ప్రాతినిధ్యం వహించిన, ప్రస్తుతం రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న రాయ్‌బరేలీ నియోజకవర్గంలో మాత్రం ఆమె ఒక్కరోజు ప్రచారానికి వెళ్ళే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# ఫిరాయింపుదారులకే బిజెపి పెద్దపీట

గతంలో ఇతర పార్టీల కంటే భిన్నమని బిజెపి చెప్పుకునేది. కాని గత దశాబ్దకాలంలో ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పార్టీలు మారిన వారికి వెంటనే టికెట్లు ఇవ్వడం ఆ పార్టీలో అరుదుగా జరిగేది. ఈసారి అన్ని పార్టీల కంటే బిజెపిలో ఇతర పార్టీల నుండి చేరిన వారికి ఎక్కువ సంఖ్యలో టికెట్‌లు లభించాయి. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థుల్లో దాదాపు నాలుగవ వంతు ఇతర పార్టీల నుండి వచ్చినవారే ఉన్నారు. ఈసారి బిజెపి 435 స్థానాలలో పోటీ చేస్తుండగా, అందులో 106 మంది గత పదేళ్ళలో పార్టీలో చేరిన వారున్నారు. వారిలోనూ 90 మంది గడిచిన ఐదేళ్ళలోపే బిజెపిలో చేరారు. ఇలా కొత్తగా పార్టీలో చేరిన వారికి టికెట్లు ఇచ్చిన రాష్ట్రాలలో ఉభయ తెలుగు రాష్ట్రాలు ముందున్నాయి. తెలంగాణలో మూడింట రెండొంతలు మంది బిజెపి అభ్యర్థులు కొత్తవారే. మొత్తం 17 స్థానాలలో 11 బిజెపి అభ్యర్థులు ఆ పార్టీలో కొత్తగా చేరి న వారే కావడం విశేషం. అందులోనూ ఆరుగురు ఎన్నికల ముందే కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అలా చేరి టికెట్ పొందిన వారిలో బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపిలు కూడా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి పోటీ చేస్తున్న ఆరు స్థానాలలో ఒక్కరు తప్ప అంతా కొత్తవారే. అలాంటి వారిలో కాంగ్రెస్, వైసిపినే కాకుండా, దాని మిత్రపక్షం టిడిపి నుండి చేరిన వారు కూడా ఉండడం వైచిత్రి. ఈ రెండు రాష్ట్రాలలో బిజెపి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నందున ఇతర పార్టీలకు చెందిన వారిని చేర్చుకొని టికెట్లు ఇచ్చి ఉండొచ్చని అనుకుందాం. అయితే, దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న హర్యానాలో సైతం పార్టీ ఫిరాయించిన వారికి టికెట్లు ఇవ్వడం ఆశ్చర్యకరం. ఈ రాష్ట్రంలోని మొత్తం 10 సీట్లలో బిజెపి ఆరుగురు పార్టీ మారిన వారికి టికెట్లు ఇచ్చారు. వారిలో కాంగ్రెస్ పాత కాపు నవీన్ జిందాల్‌తో పాటు, గతంలో పిసిసి అధ్యక్షునిగా పని చేసిన అశోక్ తన్వర్ కూడా ఉన్నారు. వీరిద్దరు ఎన్నికల ముందే ఆ పార్టీలో చేరి టికెట్ సాధించారు. పంజాబ్‌లో సగానికి పైగా అభ్యర్థులు ఇతర పార్టీల నుండి వచ్చిన వారే కావడం గమనార్హం. ఇందులో పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్, తన స్వంత పార్టీని బిజెపిలో విలీనం చేసేసారు. జార్ఖండ్ బిజెపి కూడా పంజాబ్ బాటనే అనుసరించింది. అక్కడ 13 స్థానాలలో 7



చోట్ల గడిచన పదేళ్ళ నుండి ఇటీవల వరకు ఇతర పార్టీల నుండి చేరిన వారే కావడం విశేషం. అందులో కాంగ్రెస్, జెఎంఎం నుండి చేరిన వారు ఉన్నారు. అందు లో అరెస్టయి జైలులో ఉన్న జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ వదిన సింగ్‌భూమ్ సిటింగ్ ఎంపి సీతా సోరెన్ బిజెపిలో చేరి, ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో ఊహించని వ్యక్తులు ఇతర పార్టీల నుండి బిజెపిలో చేరి బరిలో నిలిచారు. పదేళ్ళుగా ఆ రాష్ట్రంలో బిజెపినే ఏకపక్ష విజయం సాధిస్తున్నప్పటికీ, ఇతర పార్టీల వారికి టికెట్లు ఇవ్వ డం పరిశీలకులను ఆశ్చర్యపరుస్తుంది. బిజెపి తరుపున పోటీ చేస్తున్న 74మందిలో 23 మంది 2014 తరువాత పార్టీలో చేరినవారే ఉన్నారు. అంటే అభ్యర్థులలో 31శాతం పార్టీ ఫిరాయించినవారు ఉండడం గమనార్హం. బిజెపి బలంగా లేని ఒడిశాలో 29శాతం, తమిళనాడులో 26శాతం కొత్తవారే ఉండడం ఆశ్చర్యం కాదు.

మహారాష్ట్రలో కూడా 25శాతం మంది ఫిరాయింపుదారులనే అభ్యర్థులుగా బిజెపి పోటీలోకి దింపింది. సిద్ధాంతాలు, విధానాల కన్నా అధికారం, గెలుపే ప్రధానమని గత పదేళ్ళుగా ప్రబలిన అనైతిక విధానం ఫలితంగా ఫిరాయింపుదారులను అన్ని పార్టీలు అందలం ఎక్కిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ నుండి ఐదుగురు ఎంపి అభ్యర్థులు ఇతర పార్టీల నుండి ఎన్నికల ముందు చేరినవారు ఉన్నారు. కేవలం ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ పేరుతోటే ఎన్నికల్లో గెలిచే బిజూ జనతాదళ్ సైతం ఈసారి 30శాతం టికెట్లు ఫిరాయింపు దారులకు ఇచ్చింది. మొత్తం 20 స్థానాలకు గాను కాంగ్రెస్, బిజెపిల నుండి బిజెడిలో చేరిన ఏడుగురికి టికెట్‌లు దక్కాయి. తృణమూల్ కాంగ్రెస్ బరిలో నిలిపిన 42మందిలో నలుగురు ఇటీవల ఇతర పార్టీల నుండి చేరినవారు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జనసేన తరుపున పోటీ చేస్తున్న 21మంది శాసన సభ అభ్యర్థులో 8మంది ఎన్నికలకు ముందు వేరే పార్టీల నుండి వచ్చిన వారే కావడం విశేషం.

# ఐదో విడతలో ఆ ఐదు స్థానాలు..

ఏడు దశల సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటికే నాలుగు విడతల పోలింగ్ పూర్తికాగా, ఈనెల 20న జరిగే ఐదో దశ పోలింగ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రత్యేకించి ఐదు నియోజకవర్గాలపై ప్రజల దృష్టి కేంద్రీకృతమైంది. ఇవన్నీ హైఓల్టేజీ స్థానాలే కావడం గమనార్హం. బీహార్‌లో 5, జమ్మూ కశ్మీర్‌లో 1, జార్ఖండ్‌లో 3, లడఖ్‌లో 1, మహారాష్ట్రం లో 13,, ఉత్తరప్రదేశ్‌లో 14, పశ్చిమ బెంగాల్‌లో 7 చొప్పున స్థానాలకు పోలింగ్ జరగనుంది. వీటిలో అమేథీ, రాయ్‌బరేలీ, సరన్, ముంబయి నార్త్, ముంబయి నార్త్‌సెంట్రల్ స్థానాలు ఇప్పుడు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి. అమేథీ నియోజకవర్గం గాంధీ కుటుంబానికి చెందిన కోటగా పేర్కొనాలి. అయితే, బిజెపి అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ వరుసగా రెండు



పర్యాయాలు ఎన్నికయ్యారు. ఈసారి ఆమె కాంగ్రెస్‌కు చెందిన కిషోరి లాల్ శర్మతో పోరాడటానికి సిద్ధంగా ఉన్నారు. 2019లో రాహుల్ గాంధీపై ఇరానీ 55,000 ఓట్ల తేడాతో గెలుపొందారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ తొలిసారిగా గాంధీ వాయనాడ్‌తోపాటు రాయ్‌బరేలీ నుంచి కూడా పోటీలో ఉన్నారు. ఇక్కడ ఆయనకు బిజెపి అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ నుంచి పోటీఉంది. 2019లో సోనియా గాంధీ ఇక్కడి నుంచి 1.67 లక్షల ఓట్ల తేడాతో దినేష్ ప్రతాప్ సింగ్‌పై విజయం సాధించారు. ఈసారి ఆమె లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉండి, రాజ్యసభకు మొగ్గుచూపిన విషయం తెలిసిందే. ఇక, సరన్ స్థానం నుంచి రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి) చీఫ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య రాజకీయ అరంగేట్రం చేయడంతో, ఈ నియోజకవర్గానికి ప్రాధాన్యం లభించింది. మూడోసారి ఎన్నికైన సిట్టింగ్ ఎంపి రాజీవ్ ప్రతాప్ రూడీకి ఆమె సవాలు విసురుతున్నారు. 2019లో రూడీ ఈ స్థానం నుంచి 1.38 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. ముంబయి నార్త్ నుంచి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మరోసారి గోదాలోకి దిగారు. బిజెపికి కంచుకోటగా పేర్కొనే ఈ నియోజకవర్గంలో అతనికి ప్రముఖ సినీ నటు డు, రాజకీయ నాయకుడు భూషణ్ పాటిల్ దరంచి గట్టిపోటీ తప్పదని అంటున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో, బిజెపికి చెందిన గోపాల్ సి. శెట్టి మాజీ నటి, రాజకీయవేత్త ఊర్మిళ మటోండ్కర్‌ను 4.65 లక్షల ఓట్ల భారీ తేడాతో చిత్తుచేశారు. అయితే, పీయూష్ గోయల్ ఎంత వరకూ ఆ రికార్డును నిలబెడతారన్నది అనుమానమే. చివరిగా, ముంబై నార్త్‌సెంట్రల్ కూడా ఈసారి ఒక ప్రత్యేకతను సంతరించుకొని, ప్రధానమైన స్థానంగా మారింది. ముంబయి దాడుల్లో పాల్గొన్న పాకిస్తాన్ ఉగ్రవాది అజ్మల్ కసబ్ ఉరిశిక్షకు కారణమైన ప్రముఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్ బిజెపి తరపున రాజకీయాల్లో అరంగేట్రం చేస్తున్నారు. కాగా, కాంగ్రెస్‌కు చెందిన ముంబయి ప్రాంతీయ కమిటీ అధ్యక్షురాలు వర్షా గైక్వాడ్ నుంచి ఆయనకు సవాళ్లు తప్పకపోవచ్చు. 2019 ఎన్నికల్లో ఇక్కడి నుంచి బిజెపి అభ్యర్థి పూనమ్ మహాజన్ 1.30 లక్షల ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియా దత్‌పై విజయం సాధించారు. వివిధ కారణాలతో ఈ ప్రాధాన్యతను సంతరించుకున్న ఈ ఐదు స్థానాల్లో ఎవరు గెలుస్తారో? ఎవరు ఓడతారో చూడాలి.



# సీతారామ ప్రాజెక్ట్ ద్వారా 10లక్షల ఎకరాలకు నీరు

### వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్ట్ ద్వారా 10లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల కేంద్రం సమీపంలోని సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ కాల్వ పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్ పూర్తయితే వైరా రిజర్వాయర్‌కు పూర్తిస్థాయిలో సాగునీరు, త్రాగునీరు అందిస్తామని తెలిపారు. కెనాల్‌లో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని, కెనాల్ పనులకు రైతులు అడ్డు తగలవద్దు అని కోరారు. ఆగస్ట్ 15కల్లా వైరా రిజర్వాయర్‌కు నీరు విడుదల చేసి రైతులను ఆదుకుంటామని అన్నారు. కాంట్రాక్టర్ యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని, రాత్రింబవళ్ళు సైతం పనులను కొనసాగించాలని కోరారు. సీతారామ ప్రాజెక్ట్ వలన 10లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పనిచేస్తుంది. సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే తన చిర కాల వాంఛ కోరిక నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్ట్ నీటిపారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మేడా ధర్మారావు, వేముల కృష్ణప్రసాద్, గుత్తా వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, స్వర్ణ ప్రహ్లాదరావు, ముక్తి వెంకటేశ్వర్లు, ఆది నర్సింహారావు, కట్టా సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంతాల్లో తగ్గిన పోలింగ్

### ఓటేసేందుకు విద్యావంతుల బద్దకం

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** ఓటు హక్కు వినియోగించుకోవడంలో గ్రామీణ ప్రాంతాల ఓటర్లు చూపిస్తున్న ఉత్సాహం పట్టణ ఓటర్లలో కనిపించడం లేదు. జిల్లా అధికారులు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పట్టణ ఓటర్లు బద్దకం వీడడం లేదు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చూపించాల్సిన ఎన్నికలలో గ్రామీణ ప్రాంత ప్రజలు చూపిస్తున్న చైతన్యం పట్టణ ప్రాంత ప్రజలలో కనపించడం లేదు.అత్యధికంగా విద్యావంతులు ఉండే అర్బన్ ప్రాంతాల పోలింగ్ శాతం అతి తక్కువగా ఉంటున్నది. దీంతో ప్రతి ఎన్నికలలో అర్బన్ ప్రాంతంలో కనీసం 60 శాతం వరకు కూడా పోలింగ్ నమోదు కావడం లేదు. దాదాపుగా సగం మంది పట్టణ ఓటర్లు ఓటు వేసేందుకు ఆసక్తి చూపడం లేదు. వరంగల్ పార్లమెంట్ స్థానంలో జరిగిన ఎన్నికలలో కూడా ఇది మరోసారి స్పష్టమైంది.మొత్తం పార్లమెంట్ నియోజకవర్గం పరిదిలో 68.86 శాతం పోలింగ్ నమోదు అయినట్లు వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రకటించగా ఇందులో అర్బన్ ప్రాంతాలుగా ఉన్న వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గాలలోనే అతి తక్కువగా పోలింగ్ నమోదు అయింది. మొత్తం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 18,24,466 మంది ఓటర్లకు గాను 12,56,301 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.వరంగల్ పార్లమెంట్ స్థానంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోలింగ్ శథాన్ని పరిశీలిస్తే అత్యధికంగా స్టేషన్ ఘన్‌పూర్‌లో 78.77 శాతం,పాలకుర్తిలో 71.43 శాతం,పరకాలలో 76.86 శాతం, వర్ధన్నపేటలో 72.24 శాతం, భూపాలపల్లిలో 67.71 శాతం ప్రజలు తమ ఓటు సక్కును వినియోగించుకున్నారు. కానీ పట్టణ ప్రాంత ప్రజలు అధికంగా ఉండే వరంగల్ పశ్చిమలో 52.67 శాతం, వరంగల్ తూర్పులో 63.5 శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత పార్లమెంట్ ఎన్నికలలో 2018లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల కన్నా కూడా 2.62 శాతం ఈసారి తగ్గింది. అలాగే 2023లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కంటే కూడా ఈసారి 3.92 శాతం మేర పట్టణ ప్రాంతాలలో పోలింగ్ తగ్గింది. పోలింగ్ శాతం తగ్గడంపై అటు అధికారులు, ఇటు రాజకీయ పార్టీల ప్రతినిధులు విశ్లేషిస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో ధనిక, మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా ఉండడం, అపార్ట్‌మెంట్ కల్చర్ పెరగడం, ఎక్కువగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు,మేధావులు, విద్యావంతులు వారి వృత్తుల్లో నిమగ్నమై ఉండడం తదితర అనేక కారణాల వల్ల ఓటు వేసేందుకు ఆసక్తి చూపడం లేదన్న విశ్లేషణలు చేస్తున్నారు. జిల్లా అధికారులు సైతం ఈ సారి అర్బన్‌లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించినా ఫలితంలేకపోయింది.





# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మరోసారి బిఆర్‌ఎస్‌దే విజయం : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నల్లగొండవరంగల్‌ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గెలుస్తారని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధీమా వ్యక్తంచేశారు. విద్యార్థులకు, యువకులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రభుత్వంపైన ఒత్తిడిం పెంచేలా తమ అభ్యర్థి రాకేష్ రెడ్డి కృషి చేస్తారన్నారు. నల్లగొండవరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలో తమ పార్టీనే వరుసగా గెలుస్తుందన్నారు. నల్లగొండవరంగల్‌ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో ఈ జిల్లాలకు చెందిన నాయకులతో కెటిఆర్ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికలు, పోలింగ్, పట్టభద్రుల ఉప ఎన్నికలో పార్టీ పనితీరు తదితర అంశాలపై కెటిఆర్ చర్చించారు. 50 వేల పోస్టులతో మెగాడిఎస్‌సి వేస్తామని చెప్పి, దగా చేసిన తీరును నిరుద్యోగులు ఇప్పటికే గుర్తించాలన్నారు. జాబ్ క్యాలెండర్ అంశంపైన ఇప్పటి వరకు ప్రభుత్వం తేల్చటం లేదన్నారు. గత పది సంవత్సరాల ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన సేవలను గుర్తించి, తమకు ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కెటిఆర్ కోరారు.

# ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిజివో ) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కోరింది. లోక్‌సభ ఎన్నికలలో విధులు నిర్వహించిన అధికారులకు అందించే రెమ్యూనరేషన్‌లో వ్యత్యాసాలను తొలగించాలని కోరుతూ టిజివో ఉద్యోగులు హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో శాంతికుమారిని కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. టిజివో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ,అసోషియేట్ ప్రసిడెంట్ శ్యామ్, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, ఎం.విరమణ, కిషన్, విజయ లక్ష్మి తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని, దీర్ఘకాల డిమాండుగా ఉన్న హెల్త్ కార్డులను అందించాలని కోరారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ఉద్యోగులు, పెన్షనర్లు తో సహా ప్రభుత్వం సమాన కాంట్రిబ్యూషన్‌తో కూడిన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌ను అమలు చేయాలని , పెండింగ్‌లో ఉన్న డిఎ లను విడుదల చేయాలని కోరారు. మే మాసంలో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులు పదోన్నతులు పొందేలా ఎన్నికల కమిషన్ నుండి ప్రత్యేక అనుమతి తీసుకోవాలన్నారు. 2018 నుండి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీ జీవో ను ఎత్తివేయాలని, ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర విభజన సందర్భంగా ఎపికి కేటాయించిన 144 మంది ని తెలంగాణ రాష్ట్రానికి తిరిగి కేటాయించిన ఫైల్ కు సంబంధించి ఎన్నికల సంఘం అనుమతి తీసుకోవాలని వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి దృష్టికి తీసుకెళ్లారు.

12 .5 శాతం హెచ్‌ఎండి ఉద్యోగులను సెక్రెటేరియట్ సర్వీసులలోకి తీసుకునే జీవో ను అమలు చేయాలని, 317 జీవో కు సంబందించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు.కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు అదనపు క్యాడర్ స్ట్రెంత్‌ను మంజూరు చేయాలని, గోపనపల్లి లోని 101 ఎకరాల హౌస్ సైట్ లకు చెందిన భూమిని అలియానేషన్ చేయాలని, ఐ.ఆర్ ను 5 శాతం నుండి 20 శాతానికి పెంచాలని వారు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులు మృతి

### ప్రాణాలకు తెగించి ఇద్దరిని కాపాడిన 108 సిబ్బంది



**ప్రజాపక్షం/బోనకల్:** బోనకల్‌ఖమ్మం ప్రధాన రహదారిపై కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టిన ప్రమాదంలో వృద్ధ దంపతులు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని ముష్టికుంట్ల శివారులో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం పట్టణంలోని మామిళ్లగూడెం ప్రాంతానికి చెందిన రిటైర్డ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొత్తూరు సూర్యనారాయణ(95), సతీమణి కొత్తూరు రుక్మిణి(90) కొద్దిరోజుల క్రితం మధిరలోని కూతురు వద్దకు వచ్చారు. మనవడు కొత్తూరు అనిల్ కారులో తాత, నాయనమ్మలైన




సూర్యనారాయణ, రుక్మిణి, కేర్‌టేకర్ నాగరాజులను ఖమ్మం తీసుకెళ్తున్నాడు. కారులో బోనకల్ మీదుగా ఖమ్మం వెళ్తుండగా మార్గమధ్యలోని ముష్టికుంట్ల గ్రామం ముందు కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో పొగ వ్యాపించి మంటలు చెలరేగాయి. రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు కారు డోర్లను తెరచడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. అయినప్పటికీ తీవ్రంగా మంటలు వ్యాపించడంతో కారు పెలుతుందని భావించి కార్ల డోర్లను తెరిచే సహసం చేయలేకపోయారు. దీంతో బోనకల్ వైపు వస్తున్న 108 అంబులెన్స్ సిబ్బంది ప్రాణాలకు తెగించి ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌తో కొంత వరకు మంటలను ఆర్పి అంబులెన్స్‌లోని అత్యవసర పరికరాలతో డోర్లను తెరిచి వృద్ధ దంపతులు సూర్యనారాయణ, రుక్మిణి, ఇద్దరు యువకులు అనిల్, నాగరాజులను బయటకు తీశారు. అప్పటికే వృద్దదంపతులు సూర్యనారాయణ,రుక్మిణిలు మృతిచెందారు.

కేర్‌టేకర్ నాగరాజు తీవ్రగాయాలయ్యాయి. మనవడుకు అనిల్ స్వల్ప గాయాలుకావడంతో అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్‌ఐ కె మధుబాబు పరిశీలించి కేసు నమోదు చేశారు. ప్రాణాలకు తెగించి మంటల వ్యాపించిన కారు డోర్ల తెరించి ఇద్దరు యువకులను కాపాడిన పైలెట్ కాలసాని వెంకట్రావ్, ఎమెర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ మాతెపోగు రామకష్ణ లను మండల అధికారులు, ప్రముఖులు అభినందించారు.

ప్రజాపక్షం

గురువారం, మే 16

# పెరిగిన ఓట్లపై ఊహాగానాలు

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండింటిలోనూ పోలైన ఓట్ల శాతం 2019 ఎన్నికలతో పోల్చిచూస్తే పెరిగింది. తెలంగాణలో పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా పోలైన ఓట్లు 0.63 శాతం కలుపుకుని మొత్తంమీద 66.30 శాతం పోలైనాయని ఎన్నికల అధికారి ప్రకటించారు. 2019లో పోలైన 62.77 శాతంకన్నా ఇది దాదాపు 3శాతం అధికం. జంటనగరాల్లో ఎప్పటివలె తక్కువశాతం ఓట్లు పోలైనాయని అనుకుంటున్నప్పటికీ, హైదారాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో గతంకన్నా 3.64 శాతం, సికింద్రాబాద్ స్థానంలో గతంకన్నా 2.53 శాతం ఓట్లు ఎక్కువ పోలైనాయి. నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో వరుసగా 74.02 శాతం, 75.19 శాతం ఓట్లు పోలైనప్పటికీ, 2019తో పోల్చితే రెండు జిల్లాల్లోనూ స్వల్పమైన తగ్గుదల ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో సైతం పోస్టల్ బ్యాలెట్ ఓటు కలుపుకుని 81 శాతం పైగా ఓట్లు పోలైనాయి. ఇది 2019 కన్నా 1.5 శాతం ఎక్కువ. అయితే రెండు రాష్ట్రాల్లోనూ ఈ అధిక పోలింగ్, పెరిగిన పోలింగ్ ఏ రాజకీయ పార్టీకి లబ్ది చేకూర్చుతుందనే దానిపై ప్రస్తుతం రాజకీయ పార్టీల్లో, రాజకీయ ఆసక్తిపరుల్లో చర్చ జరుగుతోంది. ఓటింగ్ శాతం ఒక స్థాయికి మించి పెరిగితే అది ప్రభుత్వ వ్యతిరేక లక్షణానికి సూచన అని రాజకీయ పండితుల అంచనా. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు తొలి మూడు దశల్లో పోలైన ఓట్లు తక్కువస్థాయిలో ఉండటంవల్ల తమకు నష్టం జరిగి ఉంటుందని పాలక బిజెపి చిత్రంగా కలవరపడింది. ప్రస్తుతానికి పూర్తయిన నాల్గు దశల పోలింగ్‌లో అత్యధిక శాతం ఓట్లు పోలైన రికార్డు ఆంధ్రప్రదేశ్‌దే. పశ్చిమ బెంగాల్ తదుపరి స్థానంలో ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగినందున ఆ హెచ్చుశాతం పోలింగ్‌ను అర్థం చేసుకోవచ్చు. అక్కడ ప్రాంతాలవారీ, జిల్లాలవారీ ఎవరికెన్ని సీట్లు దక్కుతాయని కంటిమీద కునుకులేకుండా కూడికలు, తీసివేతలు చేస్తున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో పాలక వైసిపికి మెజారిటీ సీట్లు లభిస్తాయని, ఉభయ గోదావరులు, మధ్య, దక్షిణ ఆంధ్రాల్లో ఎన్‌డిఎ కూటమికి అత్యధిక సీట్లతో కూటమి అధికారంలోకి వస్తుందని కొందరు జోస్యాలు చెబుతుంటే, జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేయటం ఖాయమని వారి అభిమానులు వాదిస్తున్నారు. ఇదొక పోటాపోటీ పరిస్థితి. ఇరుపక్షాల మధ్య ఓట్లశాతంలో అతి తక్కువ తేడాయే ఉంటుంది — గెలుచుకునే సీట్ల సంఖ్యలో తేడాలుండవచ్చు.

తెలంగాణది ప్రత్యేక పరిస్థితి. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ సుస్థిరతకు — లోక్‌సభ ఎన్నికల ఫలితాలను ముడిపెట్టి ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి అసెంబ్లీలో తక్కువ మెజారిటీ ఉండటం, జంప్‌జిలానీలు ఓ పాతికమంది వరకు ఉన్నారని కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లు పరస్పరం ఆరోపణలు చేసుకోవటం ఈ ఊహాగానాలకు ప్రాతిపదిక. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లనుంచి తమ పార్టీలోకి దూకటానికి చాలామంది ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని బిజెపి నాయకులు కూడా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఇదంతా లోక్‌సభ ఎన్నికల్లో తటస్థుల ఓట్లు అదనంగా పొందే వ్యూహం కావచ్చు. లేదా నేటి అవకాశవాద రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు. అయితే తమ ప్రభుత్వ సుస్థిరతకు ఇబ్బంది ఏమీ లేదని, తాము గేట్లు తెరిస్తే పరుగుపరుగున రావటానికి 25మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమాతో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ముగ్గురు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపిలను ఆకర్షించిన పార్టీ కాంగ్రెస్. ఒక బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేకు, మరో సిట్టింగ్ ఎమ్మెల్యే కుమార్తెకు టిక్కెట్లు ఇచ్చిన పార్టీ. అందువల్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ శక్తిసామర్థ్యాలను తక్కువ అంచనా వేయరాదు. ఏ పరిణామాలైనా 17 లోక్‌సభ సీట్లలో రెండెంకెల సీట్లను ఏ పార్టీ తమ ఖాతాలో వేసుకుంటుందనే దానిపై ఆధారపడి ఉంటాయి.

# పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు ఇంకెన్నేళ్లు?

రెండు రెళ్ళు నాలుగు అన్నందుకు గూండాలు గండ్రాళ్లు విసురుతారని, క్షేమం అవిభాజ్యం అంటే జైళ్లు నోళ్లు తెరుస్తాయని దార్శనిక మహాకవి శ్రీశ్రీ ఏనాడో చెప్పాడు. అవినీతి భారీ పరిశ్రమలో అన్యాయాల ధరలు పెంచేసి, సొతంత్ర్యాన్ని బ్యాంకుల్లో వేసుకుని చక్రవడ్డీ తిప్పే కామందులు ఉన్నారని హెచ్చరించాడు. 'క్షణ క్షణం మారుతున్న లోకాన్ని సరిగా అర్థంచేసుకున్న వాళ్ళంతా పేద ప్రజల పక్షం వహించడమే పెద్ద అపరాధమై పోయిందని బాధపడ్డాడు. ఆచరణకి దారితీస్తేనే ఆవేశం సార్థకమవుతుందని, అందుకోసం కలంతో ఖడ్గం సృష్టించాలని, జనంతో సర్గం నిర్మించాలని పిలుపునిచ్చాడు. బూజుపట్టిన భావాలకు పునర్జయం అవసరమన్నాడు. కుళ్లిపోతున్న సమాజ వృక్షాన్ని సమూలంగా పెకలించి వేయాలని సూచించాడు. వర్గభేదాలు.. జాతి వైషమ్యాలు.. ఆర్థిక అంతరాలులేని సమసమాజాన్ని నిర్మించాలన్న కోరికతో కలం కత్తిని పట్టినప్పటికీ, అధిక శాతం మీడియా సంస్థలు కార్పొరేట్ వర్గాల చేతిలో లేదా రాజకీయ నాయకుల నీడలో వర్ధిల్లుతున్న కారణంగా, ఏమీ చేయలేక రాజీపడుతున్నారు. కొంతమంది భయాల సంకెళ్లు ఛేదించుకొని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నారు. అలాంటి కొద్దిమందిని కూడా భయభ్రాంతులను చేసి, సంకెళ్లు వేసి, జైళ్లలో కుక్కి మోదీ సర్కారు రాక్షసానందం పొందుతున్నదనే విమర్శలు దేశంలోనే కాదు... అంతర్జాతీయ వేదికలపైనా వినిపిస్తున్నది. ఈ విమర్శలకు ఊతమిచ్చే ఘటనలు ఎన్నో ఉన్నాయి. నిన్న ప్రొఫెసర్ సాయిబాబా.. నేడు న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థ.. సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) వంటి దర్యాప్తు సంస్థల వైఫల్యం మరోసారి బయటపడింది. సరైన సాక్ష్యాధారాలు లేవంటూ ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త సాయిబాబాను విడుదల చేయాలని ఇటీవలే తీర్పునిచ్చిన సుప్రీం కోర్టు, పురకాయస్థకు ఈనెల 15వ తేదీ బుధవారం బెయిల్ మంజూరు చేసింది. మోదీ సర్కారు అనుసరిస్తున్న అణచివేత తీరు మరోసారి బట్టబయలైంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే గొంతుకలను ఉక్కుపాదంతో తొక్కేయడానికి జరుగుతున్న కుట్రల వికృత రూపాల ముసుగులు తొలగుతున్నాయి. పత్రికా స్వేచ్ఛపై అణచివేత అనేది కొత్త కాదు. గతంలో ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వాలు మీడియాకు కళ్లెం వేయడానికి ప్రయత్నించిన సందర్భాలు లేకపోలేదు. కానీ, అత్యధిక భాగం మీడియాను తన చెప్పుచేతల్లో పెట్టుకొని, అందుకు వ్యతిరేకించిన సంస్థలపై దాడులు చేయడం, తప్పుడు కేసులు బనాయించడం, కేవలం అనుమానం పేరుతో జైళ్లలోకి తోయడం అనేవి గత పదేళ్లలో జరుగుతున్నంతగా ఎప్పుడూ జరగలేదు. బిజెపి ప్రభుత్వ హయాంలో సమాచారంపై నియంత్రణ పెరిగింది. ప్రతికా స్వేచ్ఛకు సంకెళ్లు పడుతున్నాయి. అనుకూల మీడియా మౌనంగా ఉంది. వాస్తవాలను వెల్లడించే మీడియా సంస్థలపై సెన్సార్షిప్ కొనసాగుతున్నది. నిజానికి సంకెళ్లు పడుతున్నాయి. అసత్యాల ఇతివృత్తాల సుడిలో, నిజాలను నిర్భయంగా వెల్లడించే పత్రికలకు స్వేచ్ఛలేదు. నిజాలకు నిలువు పాతర. అబద్ధాలు నిజాలుగా చెలామణి అవుతూ, ప్రజా సమస్యలు మరుగున పడుతున్నాయి. మీడియాపై కేంద్రప్రభుత్వం కొనసాగిస్తున్న దమనకాండతో జర్నలిస్టులు తమ మాటలు సంకెళ్లగా మారుతాయన్న భయంతో రోజులు దొర్లిస్తున్నారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా.. సమస్యలు ఎదురైనా.. అవరోధాలు అడ్డుతగిలినా తెగువ, నిబద్ధత ఉన్నవారూ లేకపోలేదు. నిజానికి అలాంటి వారి కారణంగా నిజమైన జర్నలిజం, ప్రజాస్వామ్య నాలుగో స్తంభం ఇంకా బతికే ఉంది. ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించే జర్నలిస్టుల్లో ఒకరైన పురకాయస్థను దర్యాప్తు సంస్థలు అరెస్టు చేసి, వేధించగలియాగేగానీ ఆయన దీక్షను భంగపరచలేకపోయాయి. అణచివేత, నియంత్రణ ఆటుపోట్లను ఎదుర్కొంటూనే, దాచలేని సత్యానికి వెతుకుతూ, వెలికి తీస్తూ, ప్రజా గొంతులను వినిపిస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాల పునాదులపై నిలిచిన బిజెపికి రాజ్యాంగం అంటే గౌరవం లేదు. ప్రజాస్వామ్యం అంటే పట్టింపు లేదు. లౌకికవాదం అసలే పడదు. అందుకే, సమాజంలో నెలకొన్న వ్యవస్థాపరమైన లోపాలను వెల్లడించడాన్ని సహించలేకపోతున్నది. ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యలు బయటకు రాకుండా అడ్డుపడుతున్నది. తగిన సాక్షాధారాలు ఏమీ లేకుండా జాతీయ భద్రతా ముసుగులో మీడియా హక్కులను, ప్రజల మానవ హక్కులను హరించడం తగదని 'మీడియా వన్'పై నిషేధం కేసులో ప్రభుత్వానికి సుప్రీంకోర్టు హితవు చెప్పిందంటే, పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఆ కేసులో ఎదురుదెబ్బ తిన్నప్పటికీ, మోదీ ప్రభుత్వం తీరు మార్చుకోలేదు. 'న్యూస్‌క్లిక్'పై అదే అస్త్రాన్ని ప్రయోగించింది. భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాసింది. 'న్యూస్‌క్లిక్'కు సంబంధించిన కార్యాలయాలతోపాటు, యాజమాన్యం, సిబ్బంది ఇళ్లపైన కూడా దాడులు జరిగాయి. కంప్యూటర్ల నుంచి పెన్‌డ్రైవ్స్ వరకూ ఎలక్ట్రానిక్ సామాగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 'న్యూస్‌క్లిక్'






అనే వెబ్‌సైట్ శాశ్వతంగా మూతపడేలా చేయాలన్న ధోరణిలో దాడులు, అరెస్టులు జరిగాయి. ఈ చర్యల ద్వారా స్వతంత్ర మీడియాకు కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. మీడియా గొంతు నొక్కేయడానికి ప్రభుత్వం ఎంతకైనా తెగిస్తుందనే సాంకేతాలు పంపింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా), మనీలాండరింగ్, దేశద్రోహం, దేశానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టడం, పరువు నష్టం వంటి సవాలక్ష కేసులు 'న్యూస్‌క్లిప్'పై నమోదుకావడం, దేశంలో పత్రికా స్వేచ్ఛ ఎదుర్కొంటున్న సమస్యలకు దర్పణం. పౌరసత్వం సవరణ చట్టం (సిఎఎ)కు, అప్పట్లో కార్పొరేట్ వర్గాలకు అనుకూలించేలా ప్రభుత్వం తెచ్చిన మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగిసిపడిన నిరసనలు, ఊపందుకున్న ఉద్యమాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడమే న్యూస్‌క్లిక్ వంటి మీడియా సంస్థలు చేసిన నేరం. భారతదేశంలో మీడియా స్వేచ్ఛపై జరుగుత్ను దాడి, జర్నలిస్టుల నిర్బంధం పట్ల ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషనర్ కార్యాలయం కూడా ఖండించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. కులం, ప్రాంతం, మతం, డబ్బు, రాజకీయాలు మీడియాను ఏలుతున్న నేపథ్యంలో, స్వేచ్ఛ గా, వాస్తవలను వెల్లడించే మీడియాకు ఆటుపోట్లు తప్పడం లేదు. ఇప్పుడు మన దేశంలో, ఒక మైనారిటీ వర్గానికి వ్యతిరేకంగా మైనారిటీ వర్గాన్ని రెచ్చగొడుతున్నా మీడియా మాట్లాడకూడదు. మత విద్వేషాలు పెచ్చరిల్లుతున్నా పట్టించుకోకూడదు. ఆర్థిక అంతరాలు రోజురోజుకూ విస్తరిస్తున్నా స్పందించకూడదు. దేశ ఆదాయాన్ని, సంపదను కొంతమంది వ్యక్తులు లేదా సంస్థలకు ధారాదత్తం చేస్తున్నా చలించకూడదు. ప్రభుత్వ బ్యాంకుల నుంచి వేలకోట్లు తీసుకొని పారిపోయిన ఉద్దేశపూర్వక ఎగవేతదారుల గురించి అసలే పట్టించుకోకూడదు. కార్పొరేట్ పెద్దలు ఎగ్గొట్టిన రుణాల మాఫీకోసం సుమారు లక్ష కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించినా ప్రశ్నించకూడదు. ప్రజల సొమ్ము బిలియనీర్ల ఖజాల్లో చేరుతున్నా కన్నెత్తి చూడకూడదు.. నోరెత్తి మాట్లాడకూడదు. బాధ్యతగా నిలదీస్తే, అరెస్టులు..అరదండా లు.. కటకటాలు తప్పవు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తరుణంలో తప్పుడు వార్తలు.. కక్షపూరిత కథనాలు పుట్టుకొస్తున్న విషయాన్ని ఎవరూ కాదనలేదు. పౌరుల మేధోపరమైన, నైతికమైన ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికి, బహుళ ప్లాట్‌ఫామ్‌లలో చెలామణి అవుతున్న నకిలీ వార్తలను, అభ్యంతరకరమైన విషయాలను పరిమితం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడాన్ని తప్పుపట్టలేం. అది అవసరం కూడా. సామాజిక లేదా మాస్ మీడియా ద్వారా నకిలీ వార్తలను వ్యాప్తి చేయడం లేదా ప్రచురించడాన్ని భారత చట్టాల ప్రకారం నేరం. సదరు జర్నలిస్టులు లేదా సంస్థలను నిషేధించవచ్చు. ప్రస్తుతం విశృంఖలంగా మారిన సోషల్ మీడియాను నియంత్రీకరించాల్సిన అవసరం ఉంది. తప్పుడు వార్తలు, ఏకపక్ష కథనాలు, ఉద్దేశపూర్వక సమాచారంతో ప్రజలు గందరగోళానికి గురికాకుండా చూడాలి. కానీ, ఈ పేరుతో పత్రిక స్వేచ్ఛపై దాడులు, కక్ష సాధింపు చర్యలు సరికాదు. గత ఏడాది 'రిపోర్టర్స్ విత్‌అవుట్ బోర్డర్స్' ప్రకటించిన పత్రికా స్వేచ్ఛ సూచీలో, 180 దేశాలకుగాను భారత్‌ది 161వ స్థానం. 2022లో 150వ స్థానంలో భారత్ పరిస్థితి గత ఏడాది మరింత దిగజారింది. 'న్యూయార్క్ టైమ్స్', 'ది గార్డియన్, 'అల్ జజీరా', 'వాషింగ్టన్ పోస్ట్', 'టైమ్ మ్యాగజైన్', 'ది ఎకనామిస్ట్', బిబిసి వంటి విదేశీ వార్తా సంస్థలకు హెచ్చరికలు, తాత్కాలిక నిషేధాలు భారత్ ప్రతిష్టను దిగజార్చాయి. దేశంలో మీడియా స్వేచ్ఛ కొరవడిందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వమే తన చర్యల ద్వారా రుజువు చేసింది. గౌరీ లంకేశ్, శాంతను భౌమిక్, నవీన్ నిశ్చల్, సుభాష్ కుమార్ మహతో, రాకేష్ సింగ్, ఇస్రావెల్ మోజెస్, చందన్ తివారీ.. ఇలా ఎంతోమంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. అయితే, వేధింపులు, కక్ష సాధింపు చర్యలు, అరెస్టులు, కేసులతో మీడియాను గుప్పిట్లో ఉంచుకోగలుగుతామన్నది కేవలం భ్రమ మాత్రమే. చిత్తశుద్ధితో పని చేసే జర్నలిస్టులు వాస్తవాలను వెలికితీయడానికి ఎంతటి కష్టాలకైనా వెనుకాడరు. ప్రతి పదాన్నీ ఉక్కిరిబిక్కిరి చేసే నిశీధిను చీల్చుకుంటూ వెలుగు రేఖలను ప్రసరింపచేస్తారు. పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తారు. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేశామని ఎవరైనా అనుకుంటే పొరపాటే. జర్నలిజం నోరు మూయించాలని ఆశపడడం భ్రమే. పరిస్థితులను బయటపెడుతున్న నికార్సయిన మీడియాపై కక్షకట్టి వేధించడం మానుకొని, పొరపాట్లు సరిచేసుకొని, దేశ అభివృద్ధికి కృషి చేయడం ప్రభుత్వాల కర్తవ్యం. నిజంగానే ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటే, వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. సమస్యల లోతులను మీడియా కథనాల ద్వారా బేరీజు వేసుకొని, సమీక్షించుకొని, పక్కా ప్రణాళికలతో ముందడుగు వేయాలి. అన్ని పార్టీల లక్ష్యం సమ సమాజమైనప్పుడు, ధ్యేయం ప్రజాహితమే అయినప్పుడు అధికారంలో ఉన్న ఏ పార్టీ భయపడాల్సిన అవసరం లేదు. అది కొరవడినప్పుడే భయం మొదలవుతుంది. భయం నుంచే ఆత్మరక్షణ చర్యలు ప్రారంభమవుతాయి. పత్రికా స్వేచ్ఛపై కత్తి వేలాడుతుంది. బిజెపి పాలనలో ఇదే పరిస్థితి. ప్రజాస్వామికవాదుల ఆశలన్నీ ఇప్పుడు న్యాయవ్యవస్థపైనే కేంద్రీకృతమయ్యాయి.

బిట్రగుంట

# ఉద్యోగాలు లేవు... బుల్లెట్ రైలు ఎందుకు?

ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కిందనే సామెత కేంద్రంలోని బిజెపి సర్కారుకు అతికినట్టు సరిపోతుంది. మహారాష్ట్రలో శివసేనను రెండుగా నిలువునా చీల్చిన ఏక్‌నాథ్ షిండేతో కలిసి అధికారాన్ని పంచుకుంటున్న బిజెపి ప్రజాసమస్యలపై దృష్టి పెట్టిన దాఖలాలు కనిపించడం లేదు. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో స్థానికులు, ముఖ్యంగా గిరిజన యువతీయువకులు మోదీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు కల్పించకుండా, బులెట్ రైలు వేసినంత మాత్రాన ఒరిగేది ఏముందని నిలదీస్తున్నారు. ఈ ప్రాంతంలో రైల్వే లైను, బులెట్ రైలు ప్రాజెక్టులపై స్థానికులు ఏమాత్రం ఆసక్తి ప్రదర్శించడం లేదని స్పష్టమవుతున్నది. మౌలిక సదుపాయాలు కల్పించకుండా, ఉద్యోగ కల్పన లేకుండా, రైల్వేను అభివృద్ధి చేస్తే తమకు లాభం ఏమిటని వారి ప్రశ్న. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ పాంతంలో మంచినీటి వసతి సక్రమంగా లేదు. స్థానికంగా పనులు లేవు. దీనితో దూరంగా ఉన్న భీమా దహను పట్టణానికి వెళ్లి, అక్కడ నిర్మాణ స్థలాల్లో పని చేయాల్సి వస్తున్నది. ఎండలు మండుతున్న నేపథ్యంలో, వారి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. దహనులోని అంబేసరి గ్రామంలో సగటు ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌గా ఉన్నాయి. నిర్మాణ పనుల్లో అలసిపోయిన ఎంతో మంది, ఒక మర్రిచెట్టు కింద చేరి, బిజెపి పాలన వల్ల నష్టమేకానీ లాభం లేదని మాట్లాడుకుంటున్నారు. 'స్క్రోల్' జాతీయ మీడిగా కథనం ప్రకారం, బులెట్ రైలు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం భూసేకరణ చేపట్టడంతో. పాల్ఘర్‌లో చాలా మంది భూములు కోల్పోయారు. ముంబయి, అహమ్మదాబాద్ మధ్య నడిచే ఈ బులెట్ రైలు ప్రాజెక్టుకు అనుబంధంగా మరికొన్ని ప్రాజెక్టులు చేరాయి. కానీ, వాటి వల్ల తమకు లాభం ఏమీ లేదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. దేశంలో 80 కోట్ల మందికి ఉచిత ఆహారాన్ని అందిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని కూడా వీరు విమర్శిస్తున్నారు. 'నహీ చాహియే మోదీజీకా ముఫ్త్ కా పిష్వీ' (మోదీ ఇచ్చే ఉచిత పిండి మాకు వద్దు' అని ఉంబర్సాదా అనే మహిళ ప్రకటించింది. ఆమెతో పాటు చాలా మంది ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కుటుంబానికి ఏమాత్రం సరిపోని అరకొర గోధుమ పిండిని ఏం చేసుకోవాలంటూ, ప్రధాని మోదీ ఫొటోతో కూడి తెల్లటి బస్తాలను చూపిస్తున్నారు. వాటిని తెలిగ్గా ఎత్తిపారేస్తూ, 'ఇందులో ఏమాత్రం సరుకు ఉందో తెలియడం లేదా?' అని నిలదీస్తున్నారు. ప్రచారానికేతప్ప కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అవసరమైన పథకాలను చేపట్టడం లేదనే విషయాన్ని పాల్ఘర్ ప్రాంతవాసుల మాటల్లో



స్పష్టమవుతున్నది. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారికి ఆసరాగా ఈ ఆహార పథకాన్ని అమలు చేస్తున్నారని ఎవరైనా అంటే, అక్కడి గిరిజనుల్లో కోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. 'మేము చాలా పేదవాళ్లమని తెలిసినప్పుడు, ఉద్యోగం లేదా ఉపాధి కల్పించకుండా నామమాత్రంగా ఆహార పంపిణీ చేస్తే సరిపోతుందా? మా సమస్యలు తీరుతాయా?' అని అడుగుతున్నారు. అందుకే, బిపిఎల్ కార్డు ఉన్న 778 మంది తమకు వచ్చిన బస్తాలను వాపసు ఇచ్చేశారు. అంత్యోదయ కార్డు ఉన్న మరో 326 మంది పాల్ఘర్‌లోని స్థానిక తహశీల్ కార్యాలయాలకు వెళ్లి, ఆహార బస్తాలు, చీరలను తిరిగి ఇచ్చారు. బిజెపి వాగ్దానం చేసిన అభివృద్ధి నగరాలకే పరిమితమైందని, గ్రామీణ ప్రాంతాలు కనీస వసతులు కూడా లేకుండా వెనుకబడుతున్నాయని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులకు బిజెపి హయాంలో న్యాయం జరగడం లేదని ధ్వజమెత్తుతున్నారు. ఎస్‌టికి రిజర్వ్ చేసిన పాల్ఘర్ నియోజకవర్గంలో 40 శాతం మంది గిరిజనులు ఉన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులు గెలవాలన్నా, ఓడాలన్నా వారి ఓట్లే కీలకం. రిజర్వేషన్లు ఉన్నప్పటికీ, ఉద్యోగ కల్పన లేకపోవడంతో తాము దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నామని జంషెట్ గ్రామానికి చెందిన 52 ఏళ్ల లడ్కుబాయ్ కోంబ్ వాపోతున్నది. ఎందుకంటే, ఆమె ముగ్గురు కుమారులు చదువుకున్నారు. కానీ, ఉద్యోగం లేక, దహనులో నిర్మాణ పనులకు వెళుతున్నారు. నిరుద్యోగానికి తోడు ద్రవ్యోల్బణం కూడా జత కలవడంతో ప్రజలు ఆర్థికంగా ఎదగలేకపోతున్నారు. రోజువారీ ఖర్చులకే వెత్కుక్కోవాల్సిన పరిస్థితి. చాలా గ్రామాల్లో విద్యాలయాలు లేవు. ఆసుపత్రులు లేవు. మంచినీటి సౌకర్యం లేదు. ఉపాధి దొరకదు.. ఆకలి తీరదు. గత ఎన్నికల సమయంలో బిజెపి నాయకులు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదు. అందుకే, తాజా హామీలను వారు శంకిస్తున్నారు. 2009 నుంచి బిజెపికి మద్దతునిస్తూ, ఆ పార్టీతోనే కొనసాగుతున్న తమకు అన్యాయం జరిగిందని దిండోరి గ్రామస్థులు బాధపడుతున్నారు. గడ్జిరోలిచిమూర్, సుర్జాగర్ హిల్‌లో ఇనుప ఖనిజం గనుల తవ్వకాలకు వ్యతిరేకంగా గిరిజనులు కొన్నేళ్లుగా ఆందోళన చేస్తునే ఉన్నారు. ప్రైవేటు కంపెనీలు తమ అటవీ శాఖ ఖర్చుతో లబ్ధిపొందుతున్నారని వారు అంటున్నారు. ఈ ప్రాంతంలో నక్సల్స్ ప్రభావం కూడా ఎక్కువగానే ఉంది. దీనిని తీవ్రవాద సమస్య లేని ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్న బిజెపి, తన హామీని నెరవేర్చలేదు. కాగా, అడవులను కాపాడుకోవాలంటే, తమకు ఓటు వేయాలన్న నినాదంతో కాంగ్రెస్ రంగంలోకి దిగింది. ఏదిఏమైనా నందూర్బార్, దిండోరి తదితర ప్రాంతాల్లో ఉద్యోగం, ఆరోగ్యం వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రజలు తమ డిమాండ్లకు కట్టుబడి ఉన్నారు. మరోసారి మోసపోవడానికి తాము ఎంతమాత్రం సిద్ధంగా లేమని తేల్చిచెప్తున్నారు. ముంబయి, అహమ్మదాబాద్ హైస్పీడ్ రైల్ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం రూ. 1.08 లక్షల కోట్ల వ్యయంతో బులెట్ ట్రైన్ ప్రాజెక్టును ప్రకటించింది. ఈ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం రూ. 10,000 కోట్లు భరిస్తుంది. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు చెరి రూ. 5,000 కోట్లు చెల్లించాలి, మిగతా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వ రుణం కింద అందుతాయి. ఈ భారీ ప్రాజెక్టు తమకు ఏ విధంగా ఉపయోగపడుతుందో చెప్పాలని స్థానిక గిరిజనులు అడుగుతున్నారు. వసతుల లేమితో అల్లాడుతూ, నిరుద్యోగ సమస్యతో కుంగిపోతూ, రోజు కూలీ చేసుకునే పరిస్థితి కల్పించిన బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీకు ఎందుకు ఓటు వేయాలి? అనే ప్రశ్నకు బిజెపి నాయకుల వద్ద సమాధానమే లేదు.

# డెంగ్యూ నివారణతో రేపటి తరం సురక్షితం

అత్యంత ప్రమాదకర డెంగ్యూ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన, వ్యాధి నివారణ పట్ల పరిజ్ఞానం, వ్యాధి చికిత్సా మార్గాలు లాంటి అంశాలను సామాన్య ప్రజలకు అవగాహన కలిగించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నేతృత్వంలో ప్రతి ఏటా 16 మే రోజున 'జాతీయ డెంగ్యూ నివారణ దినం ( నేషనల్ డెంగ్యూ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ డెంగ్యూ దినం–2024 నినాదంగా రేపటి తరాన్ని పరిరక్షించుటలో డెంగ్యూ నివారణ మన కర్తవ్యం అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. భారతదేశవ్యాప్తంగా విస్తరించిన డెంగ్యూ వైరల్ వ్యాధి ఆడ 'ఏడస్ ఎజిప్టి' రకమైన దోమ కాటుతో సంక్రమిస్తున్నది. ఈ వ్యాధికి 4 రకాల (డెంగ్యూ వైరస్1 నుంచి డెంగ్యూ వైరస్4 వరకు) స్టీరియోటైప్ వైరస్‌లు కారణమని తెలుస్తున్నది.

**డెంగ్యూ వ్యాధి ప్రాణాంతకం:**

2017లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అత్యధిక డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని, 2021లో ఒక్క పంజాబ్‌లోనే అత్యధికంగా 16,129 డెంగ్యూ కేసులు బయటపడ్డాయని గణాంకాలు తెలుపుతున్నాయి. చికిత్సతో నయం చేయగల డెంగ్యూ వ్యాధి రెండవసారి సోకితే ప్రాణాంతకంగా మారవచ్చు. దోమకాటు అనంతరం 314 రోజుల్లో డెంగ్యూ వ్యాధి లక్షణాలు బయట పడతాయి. డెంగ్యూ వైరస్‌కు సరైన యాంటీవైరల్ ఔషధాలు లేనప్పటికీ తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది. డెంగ్యూ రోగులు చికిత్స సమయంలో ద్రవ ఆహారం విధిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. దోమ కాటుతో డెంగ్యూతో పాటు మలేరియా, టైఫాయిడ్, చికె న్ గున్యా, జీకా అంటువ్యాధి లాంటివి వస్తాయని మనకు తెలుసు.




ప్రపంచవ్యాప్తంగా 15 జూన్ రోజున 'అంతర్జాతీయ డెంగ్యూ వ్యతిరేక దినం' పాటించబడుతున్న విషయం మనకు తెలుసు.

**డెంగ్యూ వ్యాధి లక్షణాలు:**

డెంగ్యూ వ్యాధి సోకిన రోగుల్లో అధిక జ్వరం, తలనొప్పి, కండర కీళ్ళ నొప్పులు, ఆకలి మందగించడం, వాంతులు, రక్తస్రావం, బిపి తగ్గడం, ప్లేట్లెట్లు పడిపోవడం, అలసట (ఫాటిగ్యూ), దురద దద్దుర్లు (రాషెస్), కంటి వెనుక నొప్పి లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. రక్త పరీక్షల ద్వారా వ్యాధి నిర్థారణ చేస్తారు.

**నియంత్రణ మార్గాలు:**

గృహ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలి. నీటి పాత్రలకు మూతలు పెట్టాలి. శరీరం పూర్తిగా కప్పేలా దుస్తులు ధరించాలి. దోమతెరలు, దోమలను వికర్షించే ఔషధాలు వాడాలి. దోమలు దరిచేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. డెంగ్యూ నివారణ, నియంత్రణ ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. దోమల తావులను గుర్తించి నాశనం చేయడం, దోమకాటు నుంచి స్వయం రక్షణ పొందడం, తొలి దశలోనే గుర్తించడం, దోమల నియంత్రణకు తగుచర్యలు తీసుకోవడం మరువరాదు. డెంగ్యూ లాంటి పలు వ్యాధుల నియంత్రణకు, రోగ నిరోధకశక్తి పెరుగుదల కు ధ్యానం, ప్రాణాయామం, శారీరక వ్యాయామం, యోగా, పోషకాహారం తీసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రపంచవ్యాప్తంగా 40 కోట్ల డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని డబ్ల్యూహెచ్ఓ ప్రకటిస్తున్నది. దాదాపు 50 శాతం ప్రపంచ జనాభా డెంగ్యూ ముంగిట నిలిచి ఉన్నదని గమనించాలి. డెంగ్యూ నివారణకు చేయిచేయి కలుపుదాం అనే నినాదంతో ప్రాణాంతక వ్యాధి కట్టడికి తగు జాగ్రత్తలు తీసుకుందాం. మనల్ని దోమ కాటు వేయక ముందే మనమే దోమలను ఖతం చేద్దాం.

**(16 మే జాతీయ డెంగ్యూ నివారణ దినం సందర్భంగా)**

# మన జీవితాలలో కాంతిని నింపే 'లేజర్లు'

మన జీవితంతో కాంతి ప్రత్యక్షంగా, పరోక్షంగా విడదీయరాని విధంగా మన జీవితాల్లో పెనవేసుకుపోయింది. కాంతి లేకుంటే జీవమే లేదు. ప్రాణులకు ఆహారమే ఉండదు. కాంతి సమక్షంలో మొక్కలు కిరణజన్య సంయోగక్రియ ద్వారా తయారుచేసిన ఆహారాన్నే సకల జీవులు తీసుకొని మనుగడను సాగిస్తున్నాయి. తెల్లవారితే మనం ఉపయోగించే మొబైల్ ఫోన్లలో మాటలు, ఇంటర్నెట్‌లో సమాచారం ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (ఒఎఫ్‌సి)లో కాంతి రూపంలో బదిలీ జరుగుతుందంటే చాలా ఆశ్చర్యంగా ఉంది కదా. నేడు సమాచార, సాంకేతిక, వైద్య రంగాల ఉపకరణాలు కాంతిని వినియోగించే పనిచేస్తున్నాయి. ఎక్కడ వెలుగు ఉంటుందో అక్కడ తరచుగా సమృద్ధిగా జీవం ఉంటుంది. కాంతి మానవాళికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది ప్రపంచాన్ని చూడడానికి అర్థం చేసుకోవడానికి ఒక లెన్స్ లాంటిది.

అటువంటి కాంతికి కూడా ఒక అంతర్జాతీయ దినోత్సవం ఉంది. దీనిని ప్రతి సంవత్సరం మే 16వ తేదీన జరుపుకుంటారు. 1954వ సంవత్సరంలో చార్లెస్ టౌన్స్, ఆర్థర్ లియోనార్డ్ షావ్లో అనే ఇద్దరు శాస్త్రవేత్తలు రూపొందించి న సిద్ధాంతం ఆధారంగా మొదటి లేజర్ పరికరాన్ని 1960 మే నెల 16వ తేదీ నాడు హ్యూస్ రీసెర్చ్ లాబొరేటరీస్‌లో థియోడర్ మైమన్ అనే శాస్త్రవేత్త మొదటిసారిగా ప్రదర్శించాడు. దానిని పురస్కరించుకొని 2018సం. నుండి ప్రతి సం. మే 16నాడు అంతర్జాతీయ కాంతి దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుంది. ఇది యునెస్కో యొక్క ఇంటర్నేషనల్ బేసిక్ సైన్స్ ప్రోగ్రామ్ ద్వారా నిర్వహించబడుతుంది. 'మన జీవితాల్లో వెలుగు... లైట్ ఇన్ అవర్ లైవ్స్' అనే నినాదంతో ఈ సంవత్సరం జరుపుతున్నారు. మన ప్రపంచాన్ని రూపొందించడంలో కళలు, సంస్కృతి, విద్య, వైద్యం, కమ్యూనికేష న్స్, సైన్స్ స్థిరమైన అభివృద్ధి వంటి రంగాలలో భవిష్యత్ ఆవిష్కరణలను ప్రేరేపించడంలో కాంతి పాత్రను హైలైట్ చేయడానికి ఈరోజు గుర్తించబడింది. కాంతి సాంకేతికతలు దైనందిన జీవితాన్ని మెరుగుపరిచే మార్గాలను అన్వేషించడానికి, కాంతి శాస్త్రం ఆరోగ్య సంరక్షణలో తెచ్చే మార్పు పురోగతిని తెలుసుకోడానికి, మన పర్యావరణ వ్యవస్థను కాంతి ఏ విధంగా కాలుష్యం చేస్తోంది.. దీనిని ఎలా ఆపాలి? లాంటి అనేక విషయాలను జాతీయ అంతర్జాతీయ సభలు సమావేశాలలో చర్చిస్తారు.

**నిజజీవితంలో ఉపయోగాలు:** మార్టులలో వస్తువుల ధరలు లెక్కించడానికి స్కానర్లు ఉపయోగించడం చూస్తూ ఉంటాం. కానీ మనకు తెలియని విషయేమిటంటే ఈ పరికరాలలో లేజర్ టెక్నాలజీ ఉపయోగిస్తారని. ప్రస్తుతం లేజర్లు కోట్ల రూపాయల పరిశ్రమగా అవతరించాయి. ఎలక్ట్రానిక్స్ పరికరాలకు, కంప్యూటర్లకు గుండెకాయ లాంటి 'చిప్' లను తయారీలో కీలకపాత్ర వహిస్తాయి. లేసర్లు సిడిలు, డివిడిలలో సమాచారాన్ని చదవడం, రాయడం చేస్తాయి. బార్‌కోడ్ రీడింగ్, సాధారణ ప్రింటర్లతో సహా త్రీడి ప్రింటర్స్, పాయింటర్లలోనూ వాడుతారు. లోహాలను కోయడానికి, ఇంకా వైద్యం, సైనికావసరాలు, ఇంజనీరింగ్ లలో అంతరిక్ష విజ్ఞానంలో కృత్రిమ ఉపగ్రహాల ఎత్తు, వాటి స్థానాలును ఖచ్చితంగా కొలవడానికి, ఇతర గ్రహాల పరిభ్రమణ దిశలు తెలుసుకోడానికి అంతరిక్ష రంగంలోనూ, రక్షణ రంగంలో రాడార్లలోను, శత్రుదేశాల యుద్ధ విమానాలను, ట్యాంకులను, క్షిపణులను దూరం నుండే పేల్చివేసే సాధనాల అంతర్గత నిర్మాణాలలో లేజర్లు కలిగివుంటాయి. డెనిమ్ జీన్స్ వంటి వాటిని తయారు చేయడానికి వస్త్రం ముక్కలను చేతులతో కత్తిరించకుండా రోబోట్ గైడెడ్ లేజర్‌లు పయోగించి కత్తిరిస్తారు. లేజర్ ద్వారా అనేక శస్త్రచికిత్సలు చేస్తుంటారని , మనం వాణిజ్య ప్రకటనలలో చూస్తూ ఉంటాం. కార్బన్ డయాక్సైడ్ లేజర్‌లు చర్మం యొక్క ఉపరితలం నుండి చాలా సన్నని పొరను తొలగించగలవు. అందుకే సినిమా స్టార్లు ముఖంమీద ముడతలు తగ్గడానికి లేజర్ ట్రీట్‌మెంట్ తీసుకుంటారు. లేజర్‌లు కణజాలంలోకి లోతుగా చొచ్చుకుపోతాయి. కేన్సర్ కణితుల వ్యాప్తిని తగ్గించడం లేదా తొలగించడంలో వీటిని వినియోగిస్తారు. కొన్ని రకాల శోషరస నాళాలను మూసివేయడానికి, కొన్ని సర్జరీలు చేయడానికి, శస్త్రచికిత్స లేకుండా మూత్రపిండాల్లో రాళ్ల ను చిన్నగా చేసి తొలగించడానికి, శరీరంలో ముడతలు తగ్గించడానికి లేజర్లు ఉపయోగపడతాయి. మానవ డియన్ఎ లను పరిశీలించి విశ్లేషించడానికి, మహిళల్లో ముఖం మీద అవాంఛిత రోమాలు తొలగించే పరికరాలలో లేజ ర్లు ఇమిడి ఉంటాయి. రక్షణరంగంలో రాడార్లలోను, శత్రుదేశాల యుద్ధ విమానాలను, ట్యాంకులను, క్షిపణులను దూరం నుండే పేల్చి వేయడానికి ఈ కిరణాలు ఉపయోగపడతా యి.



డిజెఎం రావు, 8247045230

## నత్తనడకన ధాన్యం కొనుగోలు

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా ఐకేపి, పిఏసిఎస్ కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడక సాగుతున్నాయని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వం చేయాల వద్ద అనే ఉద్దేశ్యంతోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందనే సందేహం వస్తుందని అన్నారు. ఇప్పటి వరకు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోళ్లు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల మీద ఉన్న శ్రద్ద రైతులు పండించిన పంటపై లేకపోవడం దురదృష్టకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పులతో అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షాలకు తడిసి ముద్దైయిన పరిస్థితుల నేపథ్యంలో త్వరిత గతిన రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా అకాల వర్షాలకు రంగు మారిన, తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధరను కల్పించాలని ఆయన కోరారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

### అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్:** యాసంగి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి అకాల వర్షాలకు రైతులు నష్ట పోకుండా చూస్తామని జిల్లా అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సూరేపల్లి, ఆర్.ఎస్ తండా, గూడూరు గ్రామ రైతుల ఆందోళన నేపథ్యంలో సంబంధిత అధికారులతో బుధవారం ఆయన సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల పరిధిలో ధాన్యం తడిసిన విషయం వాస్తవం కాదని, స్థలాభావం, వరస సెలవుల వలన కొంత మేరకు ధాన్యం కొనుగోళ్లు మందగించాయని చెప్పారు. అదే విధంగా కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలియడంతో వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆయా కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.యాదాద్రి భువనగిరి జిల్లా లో మిల్ పాయింట్ల వద్ద స్థలా భావం ఉన్నప్పటికీ, దానిని అధిగమించడానికి సమీప జిల్లాలు నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు ధాన్యం తరలింపు జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా జనగామ, హనుమకొండ జిల్లాలకు కూడా 30,000 మెట్రిక్ టన్నుల ధాన్యం ట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. లారీల కొరత ఏమి లేదని, ఎన్నికల దృష్ట్యా కేంద్రాలు, మిల్లుల వద్ద తగినంత మంది హమాలీలు లేక లారీల రాక లో జాప్యం జరిగిందని ప్రస్తుతం రవాణా సజావుగా సాగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అకాల వర్షాలకు రైతులు తమ వరి ధాన్యం కుప్పలను కప్పి పెట్టుకునే విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని టార్పాలిన్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసారు.

## విత్తనాల సరఫరాకు 39 కౌంటర్ల

### జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** వానాకాలం సీజన్ 2024 గాను జిల్లాలోని 23 మండలాల్లో విత్తనాలు సరఫరా చేయుట కొరకు 39 పిఏసిఎస్, ఎఆర్ఎస్‌కె సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1150 క్వింటాళ్ల జిలుగు విత్తనాలు రాయితీపై రైతులకు సరఫరా చేయుటకు మండల కేంద్రాల్లో సేల్ కౌంటర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. పచ్చి రొట్టె ఎరువులు వెయ్యదలుచుకున్న రైతులు సంబంధించిన మండల వ్యవసాయా ధికారిణి సంప్రదించి కొనుగోలు చేయాలని కోరారు. జిలుగు విత్తనాలు టిఎస్ఎస్‌డిసి ద్వారా సరఫరా చేయబడు తుందన్నారు. పచ్చిరొట్టె ఎరువులు సాగు చేయడం వలన నేలసారం పెరిగి భూమి ఆరోగ్యం పెరిగి తద్వారా పంట దిగుబడి పెరుగుదలకు తోడ్పాటును అందిస్తుందన్నారు. జిల్లాలో ఆడపదడపా వర్షాలు కురుస్తుండటం వలన రైతులు జిల్లాలో అందుబాటులో ఉంచిన జిలుగు విత్తనాలు కొనుగోలు చేసి సద్వినియోగం చేసుకోవాలని అధికారి రైతులను కోరారు.



## రవీంద్రకుమార్ కుటుంబ సభ్యులకు గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మాజీ ఎంఎల్‌ఎ, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్‌ను బుధవారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం రవీంద్రకుమార్ తండ్రి కనీలాల్‌నాయక్ స్వర్గస్తులైనారు. మండలంలోని రత్య తండాలో వారి నివాసానికి వెళ్ళిన గుత్తా సుఖేందర్‌రెడ్డి కనీలాల్ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, నాయకులు దేవేందర్, విద్యాసాగర్, కృష్ణయ్య, సుభాష్, యునూస్, రాజవర్ధన్‌రెడ్డి, జైహింద్‌రెడ్డిలు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/అలంపూర్ :** అనారోగ్యంతో మరణించిన డ్రైవర్ జంగం ఈశ్వర్యయ్య కుటుంబానికి కాంగ్రెస్ అలంపూర్ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు బుధవారం అలంపూర్ పట్టణంలోని 3వ వార్డులోని ఈశ్వర్యయ్య ఇంటికి వెళ్లి ఇద్దరు కుమార్తెలకు ధైర్యం చెప్పి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట టి. పరశురాం, నర్సింహా, బుచ్చన్న, ధర్మరాజు, శేఖర్‌లు ఉన్నారు.

## అద్భుత ఫలితాల ఆశ్రమం



**ప్రజాపక్షం/దేవరకొండ :** పదవ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలను సాధించారు దేవరకొండ మండలంలోని ముదిగొండ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు. ఈ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ భోదన, 2023–24 పదవ తరగతి బ్యాచ్‌లో 100శాతం ఉత్తీర్ణత, 3వ తరగతి నుండి 10 తరగతి వరకు 100శాతం బాలికలకు హాస్టల్ వసతి సదుపాయం కల్పించారు. ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, ఆటలు, పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు, శాశ్వత భవనం, ఆట స్థలం, కంప్యూటర్ రూంతో విద్యార్థినులకు నేటి సమాజానికి తగిన విధంగా రూపొందించే అద్భుత మేధస్సు గల ఉపాధ్యాయుల బృందం ఉండడం మూలంగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ ఆలేటి వేదాద్రి తెలిపారు. రెగ్యులర్ హెల్త్ క్యాంపులు, ఏఎన్‌ఎం 24 గంటల సదుపాయం ఉంటుంది కనుక విద్యార్థినులు మా పాఠశాలలో దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తు ప్రారంభం తేది జూన్ 02, 2024 ఎలాంటి దరఖాస్తు రుసుము లేదని, వివరాలకు 7893375819ను సంప్రదించాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వేదాద్రి, ఉపాధ్యాయులు బాలరాజు అభినందించారు.

# రైతులకు నష్టం జరిగితే సహించేది లేదు

### నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్టు ప్రయోగిస్తాం

### డీలర్లు నిబంధనలు పాటించాలి కలెక్టర్ పమేలా సత్పతి





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు, నిషేధిత పురుగు మందులు అమ్మితే పిడి యాక్టు ప్రయోగిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్‌లోని గాంధీరోడ్‌లో టిటిడి కళ్యాణ మండపంలో జిల్లాలోని విత్తనాలు, ఎరువుల డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీలర్లు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధించిన పురుగుమందులు అమ్మవద్దని సూచించారు. ఒకవేళ అమ్మితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా డీలర్లు నడుచుకోవాలని పేర్కొన్నారు. రైతులకు నష్టం కలిగిస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు, పురుగు మందులు రాకుండా వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏదైనా సమాచారం తెలిస్తే అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిషేదించిన బిటి 3 పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించవద్దని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో 15 రోజులకు ఒకసారి తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. డీలర్లు ఎప్పటికప్పుడు రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, పిఓఎస్ మిషన్ల ద్వారానే ఎరువుల అమ్మకాలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రౌండ్ స్టాక్ ఎరువుల నిల్వలు, పిఓఎస్ మిషన్లలోని నిల్వలతో సమానంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఉండాలని, తరచూ విత్తనాలు, ఎరువుల షాపుల్లో తనిఖీలు చేస్తూ ఆడిట్ నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులు కష్టపడి వ్యవసాయం చేస్తుంటారని, వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదని తెలిపారు. డీలర్లు లైసెన్సులను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని , షాపుల్లో కనిపించేలా వాటిని పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించకుండా విక్రయాలు సాగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామానుజ చార్య, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ దివ్యభారతి, ఏడిఏలు రణధీర్, సునీత్, అంజలి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రతినిధి గౌరిశెట్టి మహేందర్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని సులభంగా తీసుకోవద్దు

### ముందస్తు అనుమతులతోనే ర్యాలీలు బహిరంగ సభలు




**ప్రజాపక్షం /నల్లగొండ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక జిల్లా సాధారణ పరిశీలకులు రాహుల్ బొజ్జ అన్నారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంఎల్ సి ఉప ఎన్నికలో పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సులభంగా తీసుకోవద్దని, తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను పాటించాలని, ఎన్నికల సంఘం జారీచేసిన సూచనలు, నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించి ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు తనను శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు పరిశీలకులుగా నల్లగొండ జిల్లాకు నియమించడం జరిగిందని , ఎంఎల్‌సి ఎన్నికలు పూర్తయ్యే వరకు తాను ఎన్నికలను పరిశీలిస్తానని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇతర విషయాలకు సంబంధించి తనని సంప్రదించాలనుకునేవారు 9866377107 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. నామినేషన్లను మొదలుకొని ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇతర ఎన్నికల మాదిరిగానే ఎంఎల్‌సి ఎన్నికలకు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఒకే విధంగా ఉంటుందని, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనల పరిధి దాటకుండా ఎంసిసి అమల్లో ఉంటుందని చెప్పారు. ర్యాలీలు ఇతర వాటికి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని, ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు పార్లమెంటు ఎన్నికల ప్రచార సైలెన్స్ పీరియడ్ పూర్తయినందున పూర్తిస్థాయిలో ఎంఎల్‌సి ప్రచారాన్ని నిర్వహించుకోవచ్చని, ఆయా జిల్లాలలో ప్రచారం నిర్వహించుకుంటే సంబంధిత ఏఆర్‌ఓల ద్వారా అనుమతులు తీసుకోవాలని, నియోజకవర్గం మొత్తానికి సంబంధించి నల్లగొండ రిటర్నింగ్ అధికారి ద్వారా తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే 1950, 1800425144 నెంబర్ల ద్వారా తెలియజేయవచ్చని , సి విజిల్ ద్వారా మద్యం, నగదు వంటివి ఎక్కడైనా పంపిణీ చేస్తున్నట్లయితే ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర,నల్లగొండ ఆర్‌డిఓ రవి, ఎంఎల్‌సి ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

### పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకే ప్రాధాన్యం

### హెచ్‌ఎంలను సన్మానించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** మీ ఇల్లును ఎంత బాధ్యతాయుతంగా చూసుకుంటారో.. అదే బాధ్యతతో ప్రభుత్వ పాఠశాలలను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్ఎంలకు సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో పదో తరగతి ఫలితాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అదే విధంగా పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల హెచ్‌ఎంలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బాగుంటేనే ప్రజల నుంచి ఆదరణ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అందరూ కృషి చేయాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా , అదనపు తరగతి గదుల నిర్మాణం తదితర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని పేర్కొన్నారు. పాఠశాలలకు సంబంధించిన ఏ సమస్య ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావచ్చని హెచ్‌ఎంలకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన ఏ సమస్య ఉన్న తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని హెచ్‌ఎంలకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని రంగాల్లో సక్సెస్ ఫుల్‌గా తీర్చిదిద్దిన పది మంది హెచ్‌ఎంలను ఎంపిక చేసి నగదు బహుమతి అందిస్తానని వెల్లడించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన వారికి అ భినందనలు తెలుపుతున్నానని చెప్పారు. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు సబ్జెక్టు వర్క్ షాపులు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రతి వారం జిల్లాలో ఒక పాఠశాలను సందర్శిస్తానని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యాభివృద్ధికి హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ద పెట్టాలని తెలిపారు. జూన్ 3 నుంచి 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఫెయిల్ అయిన విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని సూచించారు. 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు షూస్ అందించేందుకు చర్యలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లు త్వరగా అందించేలా చూడాలని ఆదేశించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన 84 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఇవో జనార్ధన్‌రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషన్ నరసింహస్వామి, ఎఎంఒ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఎంఇవోలు, అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, తదితరులున్నారు.

# 27న ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు బరిలో 52 మంది అభ్యర్థులు



### జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నికకు అని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. బుధవారం నల్లగొండ కలెక్టరేట్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 2న నోటిఫికేషన్ విడుదలైందని, ఈనెల 13న నామినేషన్లు వేసిన వారిలో 11 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, ఈ ఉపఎన్నికలో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. ఈ ఉప ఎన్నిక నియోజకవర్గ పరిధి 12 జిల్లాలలో ఉందని, 12 మంది అదనపు కలెక్టర్లు ఏఆర్‌ఓలుగా ఉన్నారని, పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారం మొదలు పెట్టుకోవచ్చని, దానికి సంబంధించిన అనుమతులు జిల్లా స్థాయిలోనైతే ఎఆర్‌ఓల వద్ద అనుమతి తీసుకోవాలని, మొత్తం నియోజకవర్గమైతే నల్లగొండలోని ఆర్‌ఓ కార్యాలయంలో అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పార్లమెంట్ ఎన్నికల లాగానే ఉంటుందని, అభ్యర్థులు ఏవైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే ఎంసిఎంసి వద్ద ప్రి సర్టిఫికేషన్ తీసుకోవాలన్నారు. ఈ నెల 27న పోలింగ్ ఉంటుందని, నియోజకవర్గ పరిధిలోని 12 జిల్లాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌లు ఏర్పాటు చేశామని అక్కడినుండే బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల పంపిణీ ఉంటుందని, పోలింగ్ అనంతరం 12 జిల్లాలకు చెందిన బ్యాలెట్ బాక్స్‌లు అన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్‌కి తరలిస్తామని తెలిపారు. జూన్ 5న నల్లగొండ జిల్లా కేంద్రంలో కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ చాలా ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. నల్లగొండ పార్లమెంటు స్థానంలో 74.03 శాతం పోలింగ్ నమోదు అయిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా మరో 2 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు. 7 నియోజకవర్గాల నుండి ఈవిఎంలు జిల్లా కేంద్రంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచామని, ఈ స్ట్రాంగ్ రూములలో మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు .లోకసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న ఉంటుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సహాయ సంచాలకులు యు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ప్రైవేటు ఆసుపత్రులపై డిఎంహెచ్ఒ కొరడా

### పలు ఆసుపత్రులలో ఆకస్మిక తనిఖీలు

### సిజేరియన్ కాన్పులపై ఆగ్రహం

### నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి:** ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు సాధారణ ప్రసవాలను పెంచి, సిజేరియన్ కాన్పులను తగ్గించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై.పాపారావు అన్నారు. కమీషనర్ ఆఫ్ హెల్త్, జిల్లా కలెక్టర్‌ల ఆదేశాలతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి నేతృత్వంలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖాధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి ముందు, పరిసరాలలో ఉన్న పలు ప్రయివేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లను సందర్శించి గర్భిణీలకు జరిగిన ప్రసవాలపై ఆరా తీసారు. పోస్ట్ ఆపరేటివ్ వార్డులలో సాధారణ ప్రసవం, సిజేరియన్ కాన్పులు నష్టాలపై బాలింతలకు అవగాహన కల్పించారు. రికార్డుల నిర్వహణ పై పలు ఆసుపత్రులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై.పాపారావు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనకు వ్యతిరేకమైన నిబంధనలతో పలు ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు తగ్గించి సిజేరియన్ కాన్పులు ఎక్కువగా చేస్తున్నారని ఇది ఇలాగే కొనసాగితే తల్లుల్లో అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. తగిన కారణాలు లేకుండా సిజేరియన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు ఆసుపత్రుల్లో రిపోర్టులు పేషంట్ కేసీట్లు పరిశీలించామని వీటిలో కొన్ని కాన్పులకు సరైన కారణాలు లేకపోవడంతో నోటీసులు జారీ చేసామని చెప్పారు. ఇప్పటికే నిబంధనలకు వ్యతిరేకంగా వైద్యం చేసిన ప్రిన్స్ ఆసుపత్రి, గాయత్రీ హాస్పిటల్, మహేంద్ర ఆసుపత్రులకు షోకాజు నోటీసులు ఇచ్చామని తదుపరి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చర్యలు ఉంటాయన్నారు. అర్హత లేని వారు సిజేరియన్ ఆపరేషన్లు చేస్తే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు. గర్భిణీలు ముహూర్తాలు పాటించి మంచి రోజు అని నొప్పులు భరించలేక సిజేరియన్‌కు మొగ్గు చూపితే భవిష్యత్తులో అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని అన్నారు. గర్భిణీ లు ఉమ్మనీరు పెంచుకోవడానికి రక్తం తగినంత ఉండేలా వైద్యుల సూచనలతో పుష్టికరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. కాన్పు సమయం వరకు ఆగి సాధారణ ప్రసవం అయితే తల్లి బిడ్డలు మంచి ఆరోగ్యంతో ఉంటారన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాలపై దృష్టి పెట్టకుండా అనవసర సిజేరియన్ ఆపరేషన్ చేస్తున్న ఆసుపత్రులపై తనిఖీలు కొనసాగుతునే ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ వో లు డాక్టర్ శిల్పిని, డాక్టర్ యశోద లు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుమన్ కళ్యాణ్, డెమో మధుసూదన్ రెడ్డి, సిహెచ్ఒ నగేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తుంగుతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మున్సిపల్ పధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన ప్రసంగించారు. గత కొన్ని సంవత్సరాలుగా తీన్మార్ మల్లన్న రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాలతో పాటు అణగారినవర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని మీడియా ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసి వారికి తగు న్యాయం చేశారని అన్నారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలాగైతే సైనికుల వలె శక్తి వంచన లేకుండా పనిచేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం తుంగతుర్తి నియోజకవర్గం నుండి తీన్మార్ మల్లన్నకు అత్యధిక మెజార్టీ తీసుకరావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో పట్టభద్రులకు వారి సమస్యల పరిష్కారం కోసం సిఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తారని ఆయన అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తాను గత ప్రభుత్వంపై వారు చేస్తున్న అవినీతి, అక్రమాలపై ప్రశ్నించినందుకే తనపై దాడితో పాటు వందలాది కేసులు పెట్టి జైలుకు పంపారని ఆయన అన్నారు. తాను ఎన్నటికి ప్రజల, పట్టభద్రుల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సమస్యల పరిష్కారం కోసం తాను సిఎం రేవంత్‌రెడ్డితో చర్చించానని తెలిపారు. అనంతరం వారి సమస్యల పరిష్కారం కోసం సిఎం కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై.నరేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మి లాల్‌నాయక్, మీడియా ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య, మున్సిపల్ అధ్యక్షుడు పేరాల వీరేష్, వివిధ మండల శాఖల అధ్యక్షులు లింగయ్యయాదవ్, అన్నెబోయిన సుధాకర్, లింగమల్లు, బుచ్చిబాబు, సుంకరి జనార్ధన్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# మాట్లాడుకుందాం రండి...

### మంత్రి పొంగులేటి సరికొత్త పంథా

### రేపటి నుంచి 20 వరకు పాలేరులో పర్యటన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. తొలి విడతలో ఈనెల 17 నుంచి 20 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. 17న ఖమ్మం రూరల్ , 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం , 20న కూసుమంచి మండలాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజల వద్దకే పాలన అందిస్తామని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం లేదని చెబుతూ వస్తుంది. ఇదే తరహాలో మంత్రి పొంగులేటి సైతం తనను ఎంఎల్‌ఏగా గెలిపించి శాసనసభకు పంపించిన పాలేరు నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజల వద్దకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. నేరుగా ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వీలున్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించేలా తగు ప్రణాళికలను రూపొందించారు.

**ఒక్కో గ్రామంలో 20 నిమిషాలు**

పాలేరు నియోజక వర్గంలోని నాలుగు మండలాలు ఉండగా ఒక్కో మండలంలో 30కు పైగా గ్రామాలు ఉన్నాయి. వాటిలో తొలి విడతలో ప్రతి మండలంలో 15 నుంచి 18 గ్రామాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సైతం స్థానిక ప్రజలతో కలిసి చేసేలా తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో గ్రామంలో 20 నిమిషాల పాటు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఆ సమావేశంలో బాధితుల నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేరుగా వినతులు స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించబడే వాటిని సత్వరం పరిష్కరించేలా తగు చర్యలు తీసుకునేలా ప్రణాళికలు రూపొందించారు.

# రూ. 500లు బోనస్ ఇచ్చే వరకు వదిలిపెట్టం

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** రూ. 500లు బోనస్ ఇచ్చే వరకు వదిలిపెట్టమని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు హెచ్చరించారు. ధాన్యం కొనుగోల్లు వెంటనే ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చే వరకు వదిలిపెట్టమని,తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. కరెంట్ కోత విషయంలో వైపల్యాలను ముఖ్యమంత్రి అంగీకరించట్లేదని ఫైర్ అయ్యారు. ఐదునెలల్లోనే కాంగ్రెస్‌ప్రభుత్వంవిద్యుత్‌వ్యవస్థను కుప్పకూల్చిందనిఆరోపించారు.

## గాలివాన బీభత్సానికి ఇళ్లు ధ్వంసం



**ప్రజాపక్షం/నర్సంపేట:** గాలివాన బీభత్సానికి ఇళ్ల రేకులు కొట్టకపోయి ఇళ్లు ధ్వంసమైన సంఘటన నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం వీచిన గాలితో కూడిన వర్షానికి నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన కొలుగూరి రజిత, కొలుగూరి బాబులకు సంబంధించి ఇంటిపై కప్పు కొట్టుకపోయింది. గాలివాన బీభత్సవాన్ని ఇంటిపై కప్పు లేచిపోవడంతో ఇళ్ల ధ్వంసమందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## అకాల వర్షం.. అపార నష్టం

పిడుగుపడి లేగదూడ మృతి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** జిల్లాలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రైతులు పండించిన ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో పండించిన పంట తడిసి ముద్ద కావడంతో రైతులు చాలా నష్టపోవడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి చివరి దశలో పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో వేయడంతో మాచర్ల వచ్చిన ధాన్యం గింజ తడవడం వలన రైతులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. కొనుగోలు కేంద్రాలు తడిసిన ధాన్యాన్ని కూడా కాంటాలు వేయాలని రైతులను ఇబ్బంది చేయొద్దని తడిసిన గింజలు కూడా రైస్ మిల్లర్లు తీసుకోవాలని రైతులు అంటున్నారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి జిల్లాలో చాలా మంది రైతులు నష్టపోవడం జరిగిందని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడాలని రైతులు అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రైతులకు ఇబ్బందులే జరిగాయి. ఎప్పుడు కూడా రైతులు సంతోషంగా లేరని రైతులు ఆవేదన చెందుతున్నారు. అలాగే మంగళవారం కురిసిన ఉరుముల మెరుపులతో వచ్చిన వడగాలులను అక్కడక్కడ కొన్ని పశువులు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని సమాచారం. నష్టపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జనగామలోని జిల్లా పరిషత్ పాఠశాల ధర్మకంచెలో న్యూసెన్స్ క్రియేట్ చేసి గొడవకు కారకుడైన జనగామ ఎంఎల్ఏపై కేసు నమోదు చేసినందున కఠిన చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్‌యాదవ్ పోలీసులను కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరన్‌కుమార్‌రెడ్డికి పోలింగ్ ఎజెంట్‌గా కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిని అడ్డుకోవడంతో పాటు ఎంఎల్ఏ పల్లా రాజ్వేర్‌రెడ్డి మంది మార్భలంతో అక్కడకు చేరుకొని గొడవకు కారకుడయ్యాడన్నారు. గతంలోనూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇలాంటి సంఘటనలే జరిగాయని వివరించారు. ఆలాంటి వ్యక్తిపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం వలన మాత్రమే భవిష్యత్తులోనూ జరిగే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోడ్ ఉల్లంగించిన వీడియోలు కూడా పోలీసుల వద్ద ఉన్నాయని, లేకుండా తాము అందజేయడానికి సిద్దమన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ వచ్చినప్పటి నుండే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఇది ఆరోగ్యకరమైంది కాదన్నారు. ఇది పోలీసులు గుర్తించాలని కోరారు.

## అనుమానాస్పద స్థితిలో అంగన్‌వాడీ టీచర్ మృతి



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** ములుగు జిల్లా తాడ్వాయి సమీపంలోని నాంపల్లి అడవి ప్రాంతంలో అనుమానాస్పదస్థితిలో అంగన్‌వాడీ టీచర్ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కాటాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా సుజాత విధులు నిర్వహిస్తుంది. తాను విధులు ముగించుకొని అంగన్‌వాడీ కేంద్రం నుంచి మంగళవారం మధ్యాహ్నం ఇంటికి బయల్దేరి వెళ్లారునీ అంగన్‌వాడీ ఆయావాబోతున్నారు. క్రమంలో బుధవారం ఉదయం సమీప అటవీ ప్రాంతంలో అనుమానాస్పద పరిస్థితుల్లో సుజాత మృతదేహం కనిపించగా కూలీలు పోలీసులకు సమాచారం అందజేశారు. సుజాత మెడకు గట్టిగా స్కార్పుతో చుట్టి ఉరివేసి హతమార్చి ఒంటిపై ఉన్న బంగారం. సెల్ ఫోన్ దుండగులు ఎత్తుకెళ్లినట్లుగా పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చేర్కొని కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నా రు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అంగన్వాడి టీచర్ సుజాత మృతికి కారుకులైన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా అటవీ గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కోణార్క్ ట్రైన్ తగిలి ట్రాక్‌మన్ మృతి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కోణార్క్ ట్రైన్ తగిలి ట్రాక్ మెన్ మృతిచెందిన సంఘటన బుధవారం రఘునాథపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. జీఆర్పి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన గరిగే మధు (34)దక్షిణ మధ్య రైల్వేలో ట్రాక్‌మెన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో డ్యూటీపై మంగళవారం రాత్రి ఇంటి నుండి వెళ్లిన నరేష్ విధులు ముగించుకొని వస్తుండగా బుధవారం ఉదయం సికింద్రాబాద్ నుండి భువనేశ్వర్ వెళ్తున్న కోణార్క్ ట్రైన్ తగలడంతో మృతిచెందాడు. ప్రమాదంపై రైల్వే అధికారులు జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య సునీత, కుమారుదున్నారు. దీనిపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ పోలీసులు తెలిపారు.

# బిఆర్ఎస్, బిజెపి నుంచి టచ్‌లోకి ఎమ్మెల్యేలు

జగ్గారెడ్డి షాకింగ్ కామెంట్స్



**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** హైదరాబాద్ లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరగాయని ఎక్కడా అధికార దుర్వినియోగం జరగలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నకల్లో తాము అధికారంలో ఉన్నాం కదా అని ఎవరికి ఇబ్బంది కలిగించేలా ప్రవర్థించలేదని చెప్పారు. పోలీసులు వ్యవస్థని దుర్వినియోగం చేయలేదన్నారు. స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిపించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం సక్సెస్ అయిందన్నారు. తమ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివరించారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని బిజెపి రాజకీయం చేస్తోందని ఆరోపించారు. బిజెపి అవాస్తవాలు మాట్లాడుతోందన్నారు. బిజెపి ఎంపి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. లక్ష్మణ్ పండితుడిలా జాతకాలు చెబుతున్నారని, ఎదేవా చేశారు. ఆగస్టులో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలో పడుతుందని లక్ష్మణ్ ఏలా అన్నారని నిలదీశారు. బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తారు. అనటంలో అర్థం ఏంటని ప్రశ్నించారు. 65 సీట్లు ఉన్న కాంగ్రెస్ ఎందుకు పడిపోతుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు తమ పథకాలతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. బిజెపి నాయకులు కన్ఫ్యూజ్ అవుతూ ప్రజలను ఎందుకు గందరగోళానికి గురి చేస్తున్నారని ప్రశ్నించారు. హీమీలు ఇచ్చి ఏగనామం పెట్టడంలో బిజెపి నాయకులన మించిన వారు ఉండరని సెటైర్లు గుప్పించారు. ప్రతి విషయంలో బిజెపి నేతలు దేవుడిని అడ్డం పెట్టుకుని ప్రగల్బాలు పలుకుతారని జెగ్గారెడ్డి విమర్శించారు. మోసం అంటే ఏలా ఉంటుందో కూడా కాంగ్రెస్‌కి తెలియదన్నారు. చెప్పిన పనిని ఇచ్చిన మాటను అమలు చేయటం మాత్రమే కాంగ్రెస్ పార్టీకి తెలుసునని అన్నారు. తమ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలు మనసు మార్చుకుని రావటం వేరని విలీనం వేరని చెప్పారు. ఈ విషయంలో లక్ష్మణ్ రాంగ్ సెట్‌మెంట్ ఇచ్చారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి 20 మంది బీజేపీ నుంచి 5 మంది ఎమ్మెల్యేలు తమకు టచ్‌లో ఉన్నారని ఆ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి రా వడానికి సిద్దిగా ఉన్నారని అన్నారు. అలా వస్తే తమకు 90 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని చెప్పారు. లక్ష్మణ్ కి పోలిటికల్ చీప్ కారాబ్ అయినట్టు ఉందని ఎద్దేవా చేశారు. కొత్త చీప్ వేసుకొని రావాలని, కావాలంటే దానికి అయ్యే ఖర్చు ను కూడా కాంగ్రెస్ పార్టీనే ఇస్తుందని జగ్గారెడ్డి సెటైర్లు గుప్పించారు.

## ఆర్డీఒపై చర్య తీసుకోవాలి

టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై. జాన మంజరి




**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** ఉపాధ్యాయులపై లాఠీచార్జీ చేయించిన నారాయణ ఖేడ్ ఆర్డీఒపై చర్య తీసుకోవాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై. జాన మంజరి డిమాండ్ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషణ్ చెల్లించాలని అడిగినందులకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీచార్జీ చేయించడాన్ని ఖండిస్తూ టిఎస్‌యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి మాట్లాడుతూ ఉపాధ్యాయులపై లాఠీచార్జీ చేసిన ఆర్డీఒ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఒ, ఎపిఒలకు రోజుకు రూ. 600లు ఓపిఓలకు రూ. 400 రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెం 691 ని ఈ నెల 11న విడుదల చేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గం పరిధిలని మెదక్ ,నర్సాపూర్ ,సిద్దిపేట ,గజ్వేల్ నియోజకవర్గాల్లో పిఓ ఏపిఓలకురూ. 3,150లు చెల్లించగా నారాయణఖేడ్‌లో రూ. 2,400 మాత్రమే ఇచ్చారన్నారు. ఈసీ ఆదేశాలకు విరుద్ధంగా సంగారెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో తక్కువ పారితోషకం చెల్లించడాన్ని ఖండిస్తున్నమన్నారు. నిబంధనలను పాటించకుండా ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీ ,సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై చరణ్ రెడ్డి, పోలీసులపై చర్యలు తీసుకోవాలని,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కోశాదికారి లక్ష్మారెడ్డి, జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు ,జిల్లా కార్యదర్శి సాయితేజర దేవేందర్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గెలుస్తాం: సిఎంకి మధు వెల్లడి





**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు కలిశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వైభవం ఖాయమని మెదక్ పార్లమెంట్లో మనమే గెలుస్తున్నామని నీలం మధు రేవంత్ రెడ్డితో స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ముగిసిన సందర్భంగా మంగళవారం ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహాలరా ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని కలిసి పోలింగ్ సరళిన వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్‌లో నీలం మధు గెలుపు ఖారారయిందన్నారు. ప్రజలంతా మహానేత స్వర్గీయ ఇందిరాగాంధీని గుర్తు చేసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని వివరించారు. మెదక్ లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు ముఖ్య నేతలుకార్యకర్తలు కష్టపడి పని చేశారని తెలిపారు. కార్యకర్తలు అందరి శ్రమతో మెదక్‌లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో సహకరించిన కాంగ్రెస్ శ్రేణులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా పాలనను స్వాగతించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన మెదక్ పార్లమెంటు ఓటర్లందరికి ఆయన దన్యవాదాలు తెలిపారు. దీపా దాస్ మున్షి మాట్లాడుతూ మెదక్ పార్లమెంటుతో పాటు తెలంగాణలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకన్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాలోని ఒక మండలంలోని ఒక వ్యక్తికి తెలియని నెంబర్ నుంచి అమ్మాయి డిపితో పార్ట్ టైం జాబ్ కావాలా అనే మెసేజ్ వచ్చింది. దానికి బాధితుడు సరే అని మెసేజ్ పెట్టగా, నేరస్తులు ఒక యూట్యూబ్ వీడియో లింక్ పెట్టి దాన్ని లైక్ అండ్ షేర్ చేసి దానికి సంబంధించిన స్క్రీన్ షాట్ ను తనకు పెట్టమని చెప్పగా బాధితుడు ఆ విధంగా చేశాడు. ఇలా మూడుసార్లు మూడు టాస్కులు చేయగా మూడు టాస్కులకు గాను 150 రూపాయలకు సంబంధించిన విత్ డ్రా కోడును మరియు దాన్ని విత్డ్రా చేసుకొనుటకు ఒక టెలిగ్రామ్ ప్రొఫైల్ లింక్ ని పంపించి ఆ వ్యక్తిని కాంటాక్ట్ అవ్వమని చెప్పగా, బాధితుడు ఆ లింకును క్లిక్ చేసి టెలిగ్రామ్ గ్రూప్ లోని ఒక లేడీ ని కాంటాక్ట్ అయ్యి, తన విత్డ్రా కోడును తెలుపుగా ఆమె బాధితుడు యొక్క వ్యక్తిగత వివరాలు తెలుసుకొని 150 రూపాయలని బాధితులు ఎకౌంట్కి పంపించింది. తర్వాత బాధితుడును ఒక టెలిగ్రామ్ గ్రూపులో యాడ్ చేసినారు. ఈ విధంగా టాస్కులను బాధితుడు చేత చేయిస్తూ ప్రతి మూడు టాస్కులకు గాను 150 రూపాయలను పంపించి బాధితుని నమ్మించారు. ఇలా అతను చేత టాస్క్ లు చేయిస్తూ ఒక టాస్క్ లో మీరు కొంత మొత్తంలో డబ్బును ఇన్వెస్ట్ చేస్తే దానికి లాభాలను వస్తాయని చెప్పి మొదటగా కొంత లాభంను బాధితుడి ఎకౌంట్లో వేసి నమ్మించారు. ఆ గ్రూపులో సైబర్ నేరగాలందరూ ఉండి ఎవరికి వారు తెలినట్టుగా ఉంటూ వాళ్లు కూడా బాధితుల వలె ఇన్వెస్ట్ చేసి లాభాలు పొందుతున్నట్టు నటిస్తూ ఫేక్ స్క్రీన్ షాట్లను బాధితుడిని నమ్మించడానికి గ్రూపులో పెట్టారు. ఈ విధంగా బాధితుడి నమ్మకాన్ని సంపాదించారు. దానికి కొనసాగింపుగా అధిక మొత్తంలో ఇన్వెస్ట్ చేస్తే అధిక లాభాలు వస్తాయి అని బాధితుడిని నమ్మించి బాధితుడు చేత లక్షల రూపాయలలో ఇన్వెస్ట్ చేయించారు. లాభాలు ఒక ఫేక్ వెబ్సైట్ ద్వారా చూపించారు. అవి బాధితులు విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించగా అవి కాలేదు, మీరు ఇంకా కొంత అమౌంట్ జమ చేస్తే అన్నీ కలిపి మీకు చివరికి వస్తాయని నమ్మించి బాధితుడి చేత సుమారు 12,00,000 వరకు మోసం చేశారు. చివరకు మోసాన్ని గమనించిన బాధితుడు 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. ఇదే తరహా టాస్క్ బేసిడ్ ఫ్రాడ్ లో మహబూబాబాద్ జిల్లాలోని మరో వ్యక్తి సుమారు 32 లక్షల రూపాయలను పోగొట్టుకున్నాడు. ఈ విధంగా సైబర్ నేరుగాలు వివిధ రకాలుగా ఎత్తుగడలు వేసి బాధితులను మోసం చేసి అధిక మొత్తంలో డబ్బులను దోచుకుంటున్నారు. దీనిపై ప్రజలందరూ అప్రతముగా అవగాహనతో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఒకవేళ ఏమైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కి కాల్ చేయడం ద్వారా లేదా www.cybercrime.gov.in వెబ్సైట్ ద్వారా ఎంత తొందరగా ఫిర్యాదు చేస్తే అంతగా డబ్బులను కాపాడుకునే అవకాశం ఉంటుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కెకన్ ప్రజలకు సూచించినారు.

## జయశంకర్ జిల్లాలో పొరుగు రాష్ట్రాధికారుల పర్యటన

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు 27మంది అధికారులు జిల్లాలోని రేగొండ, మహాదేవపూర్, భూపాలపల్లి, కాటారం, గన్‌పూర్ మండలాల్లో పర్యటన ఇతర రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం మన జిల్లాకు వస్తున్నారని, ఎలాంటి లోటు పాట్లు రాకుండా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం ఐడిఓసి మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు కేంద్రప్రభుత్వ అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా పంచాయతీరాజ్ శాఖల అధికారులతో పర్యటనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 మంది అధికారులు 5రోజుల పాటు జిల్లాలోని భూపాలపల్లి మండలం గొర్లవీడు, కాటారం మండలం గంగారం, మహాదేవపూర్ మండలం కాళేశ్వరం, రేగొండ మండలం కొడవటంచ, గన్‌పూర్ మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై అధికారుల బృందం అధ్యాయనం చేయనున్నారన్నారు. అదే గ్రామాల్లో అధికారులు బస చేయాల్సి ఉన్నందని, బస చేసేందుకు అలాగే భోజన సౌకర్యాలు కల్పనలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాటు చేయాలని ఎంపిడిఒలను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి అధికారులు వస్తున్నారని మన ప్రాంతంపై వారికి అవగాహన తక్కువగా ఉంటుందని ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. గ్రామాల్లో పరిశీలించే అంశాలపై ఎంపిడిఒలు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అధికారుల బృందానికి చూపించాలన్నారు. ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు తదితర అంశాలను పరిశీలించే అవకాశం ఉన్నందున అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పర్యటన పర్యవేక్షణకు డిపిఒ నారాయణరావును నోడల్ అధికారిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ మేనేజర్ కుమార్ స్వామి, డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌రెడ్డిపై చర్య తీసుకోవాలి





**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రం లో జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజకీయ నాయకుడిపై చర్య తీసుకోవాలని అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బయ్యారంలోని అంబేద్కర్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి బుధవారం నాడు వినతిపత్రం సమర్పించారు. నవభూమి విలేకరి శెట్టి థామస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రెడ్డిపై చర్య తీసుకోవాలని, పదవుల నుండి తొలగించాలని ఆ పార్టీకి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా డివిజన్ కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం ,ఉమ్మగాని సత్యం, తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వినయ్ బాబు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిక్షపతి , జర్నలిస్టు క్రాంతి కుమార్ , ప్రజాప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తుడుం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు విడుదల

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపల్ అభివృద్ధికి రూ.36 కోట్ల 80 వేల నిధులు ప్రభుత్వం నుంచి మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు కావడం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ఇంకా ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, పట్టణ ప్రజల మౌలిక వసతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వర్షాలకు తెగిపోయిన చెరువులు, రోడ్ల మరమ్మతులకు బడ్జెట్ కూడా కేటాయించడం జరుగుతుందని, నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చెరువులను పునరుద్ధరించి వర్షాకాలం వరకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు నియోజకవర్గం ప్రజలు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ సేవల్లో బదిలీలు, ఉద్యోగ విరమణ సహజమే

జిల్లా అదనపు కలెక్టరు గరిమా అగర్వాల్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదవీ విరమణలు సర్వసాధారణమని జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీ నివాస్‌రెడ్డిలు అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిగా పదవీ విరమణ పొందిన సావిత్రిని బుధవారం సమికృత కలెక్టరేట్ కాన్ఫరేన్స్ హాల్‌లో జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో పదవి విరణమ కార్యక్రమాన్ని నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా అదనము కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో సావిత్రి తక్కువ కాలం పనిచేసిన ప్రజల మన్ననలు చూరగొందన్నారు. నిబద్ధతతో పనిచేసే అధికారిగా గుర్తింపు పేరు గాంచిందన్నారు. తన జీవితంలో అధికభాగం ఆసిఫాబాద్, ములుగు, ఖమ్మం లాంటి ఆదివాసి జిల్లాలో పనిచేసి పేద ప్రజలకు సేవలందిచినట్లు తెలిపారు. పదవీ విరమణ ఉద్యోగ విరమణ జీవితంలో సర్వసాధరణం కాబట్టి, ఆయారారోగ్యాలతో జీవితాలతో ఆకాంక్షించారు. పదవి విరమణ పొందిన జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి మాట్లాడుతూ జిల్లాలో తక్కువ కాలం పనిచేసిన తనకు ఏంతోసంతోషాన్ని ఇచ్చిందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు పూర్తి సహకారం అందించారన్నారు. జిల్లా అధికారుల సమక్షంలో పదవి విరమణ పొందటం నా అదృష్టమన్నారు. జి ల్లా అధికారులు డిఆర్‌డిఓ జయదేవ్, డిబిసిడిఓ సరోజ, డిపిఓ దేవకిదేవి, డిఎస్‌సిడిఓ కవిత, డిపిఆర్‌ఓ రవికుమార్. ఎడి ల్యాండ్ అండ్ సర్వే విన య్, ఎడి మార్కెటింగ్ నాగరాజు, డిఎంసిఎస్ హరీష్,పశుసంవర్థక హార్టీకల్చర్ , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఇంచార్జి శారథ, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** జూన్ 8వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్‌ల ద్వారా రాజీ పడదగు కేసులను పరిష్కరించుకోవాలని ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్‌విపి సూర్య చంద్రకళ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 8న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్‌విపి సూర్య చంద్రకళ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల సూచనల మేరకు జూన్ 8 ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారానికి ములుగు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకేలా అందరూ సహాయపడాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి న్యాయ సలహాలు, సూచనలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కె సత్యపాల్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కె శ్రీనివాస్‌కుమార్, డిస్‌పి ఏ రాములు, సూపరింటిండెంట్, సబ్ జైలు పరకాల ఎన్ ప్రభాకర్, ఎక్సైజ్ సిఐ ఎం సుధీర్‌కుమార్, వెంకటాపూర్ సిఐ బండారి కుమార్, ఎస్ఐ ఆర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** తాడ్వాయి మండలం కాటాపూర్‌లో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న సుజాతను హత్య చేసిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని సిఐటియూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి దావూద్, రత్నం రాజేందర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె సరోజన, కె సమ్మక్క ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సుజాతను అడవిలోకి తీసుకెళ్ళి అత్యంత కిరాతకంగా హత్య చేయడం అమానుషమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం విచారణ జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలుపునరావృతంకాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

**FORMAT C-2**
(for political party to publish in website, newspapers, TV)
Declaration about criminal antecedents of candidates set up by the party
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

**Name of Political Party** : **INDIAN NATIONAL CONGRESS**
**Name of Election** : **BYE-ELECTION TO LEGISLATIVE COUNCIL**
**Name of State/ UT** : **TELANGANA STATE**

| | | |
|---|---|---|
| 1. | Name of the Constituency | **Bye-Election to Legislative Council from Warangal-Khammam-Nalgonda Graduates Constituency to fill up the seat falling vacantdue to resignation of Dr. Palla Rajeshwar Reddy** |
| | Name of the candidate | **TEENMAARMALLANNA** |

4(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | IV ACMMLB Nagar,CC/10087/21, Stage: Summons | S.353, 506,186,147 r/w 149IPC |
| 2) | PS Medipally, LB Nagar (III MMLB Nagar)CC/10037/21 Summons | S.506, 353, 341 r/w 34IPC |
| 3) | P.S. MedipallySC/70244/21 InvestigationPending (ChargeSheet Not Filed) | S.506 IPC, 53(1), (r),(s),S.3(2)(Va)SC & ST Act |
| 4) | XVII ACM, NampallyCC/8267/20 Disposed | S.501(b), 505(2), 504 & 506IPC |
| 5) | XIV ACM, NampallyCC/7029/20 Examination | S.505(1)(b),505(2) IPC |
| 6) | Cyber,XIIACM,NampallyCC/8087/20 Examination | S.505(1)(C), 506, 188, 66CIT& S.54 DMAct |
| 7) | P.S. Jubilee Hons XVII ACMNampally CC/18257/20 Examination | S.505(1)(b)&188IPC, S.54 DMA |
| 8) | Armoor PS FIR/2020CC/90/21 Summons | S.153, 153(A), 504 &505(2) IPC |
| 9) | II AJCJKPHBCC/1583/20 Summons | S.504, 505(2), 153,153(A) |
| 10) | Cyber XII ACM NampallyCC/12517/21 Examination | S.469, 509,505(2) IPC |
| 11) | Cyber XII ACM NampallyCC/12270/21 Examination | S.504, 505(2), 505(1) (b)IPC |
| 12) | Cyber XII ACM NampallyCC/8477/21 Examination | S.505(2)&504 IPC |
| 13) | Cyber XII ACM NampallyCC/9374/21 Examination | S.505(1)(b)505(2),504,506&67 IT Act |
| 14) | JCJ, HuzurnagarCC/414/19 Summons | S.341,186 &188 IPC& S.30 PoliceAct |
| 15) | IX ACM NampallyCC/2418/19 Disposed | S.505(2) IPC |
| 16) | JCJ, NarayankhedCC/37/19 Disposed | S.504 & S.171(G) IPC |
| 17) | Spl.SC&ST, NalgondaSC&ST/148/22 Summons | S.504, 506 IPC S(3) ®(S),3(2)(Va) SC & ST Act 15 |
| 18) | NZB IV Town PS I Add JFCMNZB CC/242/22 ForTrial | S.420, 506, 386 r/w 120(b)(FIR 249/21) |
| 19) | Cyber XII Adl.NampallyCC/7664/22 Examination | S.188, 505(1) (B) IPC(FIR1177/20) |
| 20) | Cyber XII ACM NampallyCC/4130/23 Examination | S.469 & 505(2) IPC (FIR832/22) |
| 21) | Cyber XII ACM, NampallyCC/4132/23 Examination | S.504,505(1)(C),505(2)(FIR1547/22) |
| 22) | Cyber XII ACM, NampallyCC/4284/23 Examination | S.504, 505(2) (FIR270/23) |
| 23) | Cyber XII ACM, NampallyCC/9142/23 Examination | S.353,506IPC(FIR2041/22) |
| 24) | CC/1323/21 Disposed | |
| 25) | XII ACM, RajendranagarCC/1876/22 Summons | S.505(2), 507 r/w 120(B)(FIR364/21) |
| 26) | V Addl.MM, LB NagarCC/3536/22 Appof Accused | S.504, 506, 507, 109(FIR699/21) |
| 27) | P.S.Nallakunta,Hyd. 1482/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 &S.505 IPC |
| 28) | P.S.JubileehillsFIR.No.207/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 &S.506 IPC |
| 29) | P.S.ChatrinakaFIR.No.429/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 &S.505 IPC |
| 30) | P.S.MeerchowkFIR.No.282/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 &S.505 IPC |
| 31) | P.S.GandhinagarFIR.No.176/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2), S.505(1) (C), 504, 506, 189 IPC |
| 32) | P.S.KachigudaFIR.No.274/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2), S.505 (1) (C), 504, 506, 189 IPC |
| 33) | P.S.ChatrinakaFIR.No.268/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2), S.505 (1) (C), 504, 506, 189 IPC |
| 34) | P.S.JawaharnagarFIR.No.283/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2),504 & 506 IPC |
| 35) | P.S.RGIA AirportFIR.No.251/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.503 IPC |
| 36) | P.S.ChilakalagudaFIR.No.197/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.386 r/w 306 IPC & 504 IPC |
| 37) | P.S.JagdhgirigutttaFIR.No.730/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.323, 341,506,120(B) r/w 34 IPC |
| 38) | P.S.CyberCrime,HydFIR.No.1323/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.506, 509,354 & 67IT Act. |
| 39) | P.S.ChilakalagudaFIR.No.471/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.417, 420, 465, 471, 468 IPC |
| 40) | P.S.JubileehillsFIR.No.330/20 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504, 505(1)(C), 505(2),506 IPC |
| 41) | P.S.JubileehillsFIR.No.343/20 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(1)(C),506 IPC, S.54 DMA |
| 42) | P.S.NandipetFIR.No.78/20 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153,153(A), 504, 505 (2) IPC |
| 43) | P.S.MellacheruvuFIR.No.155/19 Investigation Pending(ChargeSheetNotfiled) | S.341,186 &188 IPC, S.30 of Police Act |
| 44) | P.S.MedipallyFIR.No.956/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504IPC |
| 45) | P.S.CyberCrime,HydFIR.No.777/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2)IPC |
| 46) | P.S.Cybercrime,HydFIR.No.832/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.469, 505(2)IPC |
| 47) | P.S.CyberCrime,HydFIR.No.864/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(1)(b),505(2)IPC |
| 48) | P.S.HasanparthyFIR.No.165/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.188, 143,290,341 r/w 34 IPC |
| 49) | P.S.CyberCrime,HydFIR.No.553/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.469 &S.505(2) IPC |
| 50) | P.S.GhatkessarFIR.No.699/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504, 506, 507 r/w 34 IPC |
| 51) | P.S.CyberCrime,HydFIR.No.1966/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153 A, 505(1) (C), 504 IPC |
| 52) | P.S.CyberCrime,HydFIR.No.1547/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2), 504, 505(1) (C) IPC |
| 53) | P.S.CyberCrime,HydFIR.No.1428/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.67IT Act,505(2), 505(1) IPC |
| 54) | P.S.CyberCrime,HydFIR.No.2275/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.353,153(A),505(2), 505(1) IPC |
| 55) | P.S.Suryapet-II TownFIR.No.444/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153(A),505 IPC |
| 56) | P.S.VikarabadFIR.No.362/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153, 189,504,506 r/w 34 IPC |
| 57) | P.S.DichpallyFIR.No.266/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(1)(C),505(2),504,153,420 IPCSPA |
| 58) | P.S.CyberCrime,HydFIR.No.1556/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2) & 67 ITAct |
| 59) | P.S.CyberCrime,HydFIR.No.530/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2) 509 IPC |
| 60) | P.S.CyberCrime,HydFIR.No.270/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S. 504 &505(2) IPC |
| 61) | P.S.MedipallyFIR.No.294/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.148,307,342,506, 384,109 r/w 149 IPC |
| 62) | P.S.MedipallyFIR.No.299/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.363, 342, 392, 332, 307 r/w 34 IPCS.7 (1) ACCA |
| 63) | P.S.L.B.NagarFIR.No.484/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.509, S.505 (1) (C) IPC |
| 64) | P.S.ShamshabadFIR.No.165/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505 (1) (C), 505(2), 504, 509 IPC |
| 65) | P.S.RaidurgamFIR.No.281/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505 (1) (b), 505 (2), 504, 509 IPC |
| 66) | P.S.MiryalagudaITownFIR.No.89/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 & 505 (2) IPC |
| 67) | P.S.HusnabadFIR.No.11/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153, 294 B r/w 134 IPC |

| Sl. No. | 5(B) Details about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|
| | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
| | -NA- | -NA- | -NA- |

**T.KUMAR RAO**
Sr. Vice President
Authorized Signatory

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట, కథలాపూర్, మేడిపల్లి భీమారం, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండల పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు కోరారు. అనంతరం పౌరసరఫరాల కమిషనర్ చౌహన్, జగిత్యాల జిల్లా కలెక్టర్ యస్మిన్ పాషా, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగం జయంతి, డిసిఎస్ఒ జితేందర్ రెడ్డి, డిఎమ్ జితేందర్ ప్రసాద్, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తూ, రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని కోరారు. లారీల కొరత లేకుండా చూడాలని కోరుతూ లారీ ఓనర్ అసోసియేషన్ వారికీ, వేములవాడ పట్టణ పరిధిలోని వ్యాన్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. అనంతరం జిల్లా పౌర బాయిల్డ్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు తో మాట్లాడి ధాన్యం బస్తాలను త్వరగా దిగుమతి చేసుకోవాలని సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే తనను సంప్రదించాలని పేర్కొన్నారు.

# కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 2,11,449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇంకా 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సన్నద్ధంగా ఉందని, వారం రోజులలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, జిల్లా గ్రామీ ణా అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తరలింపు

## ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** లోకసభ ఎన్నికలు పూర్తయిన నేపథ్యంలో స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన రిజర్వు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భారీ బందోబస్తు మధ్య తరలించి జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో గల ఇవిఎం గోదాంలో భద్రపరుస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో గల ఇవిఎం గోదాంను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అడిషనల్ కలెక్టర్ దాసరి వేణుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో లోక్ సభ ఎన్నికల కోసం రిజర్వులో ఉంచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను, ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను బందోబస్తు మధ్య తరలించి జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో గల ఇవిఎం గోదాంలో భద్రపరుస్తామని తెలిపారు. ఈ గోదాం వద్ద పటిష్ట భద్రత కల్పించడం జరుగుతుందని అన్నారు. సిసి కెమెరాలు నిరంతరం పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, నాయబ్ తహశీల్దార్ జితేందర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ధా న్యం కొనుగోళ్లు, వర్షాల వలన రైతులు నష్టపోకుండా తీసుకోవాల్సిన చర్యలు, సిఎంఆర్ సరఫరా తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షా లు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలో రైతుల ఇబ్బందులు తలేత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, గన్నీ బ్యాగ్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, తరలింపుకు అవసరమైన లారీలను ఏర్పా టు చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో కేంద్రాల ను పర్యవేక్షించి రోజు వారి రిపోర్టులను సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఒ నందిత, డిఎం సివి ల్ సప్లైయిస్ శ్రీకళ, డిసిఒ నర్సయ్య, డిఆర్‌డిఒ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్



**ప్రజాపక్షం/ధర్మపురి :** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి కాంగ్రేస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు లాంచనమేనని, పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని బ్రాహ్మణ సంఘంలో బుధవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతు పలికారని అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అడ్లూరి పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం లూటీ అయ్యిందని, వాళ్ళు దిగిపోతూ ఖాళీ ఖజానా ఇచ్చినప్పటికీ ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేసి తీరుతామని ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని అడ్లూరి గుర్తుచేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.59కోట్లు వెచ్చించినా పూర్తికాని రోళ్లవాగు ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి త్రాగు, సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలో డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలలో మోదీ పేరుతో బిజెపి ఓటు శాతం పెంచుకున్న మాట వాస్తవమని గెలుపు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థిదేనని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ రాజకీయ సన్యాసం పుచ్చుకోవాల్సిందేనని అడ్లూరి సూచించారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల సహకారంతో పెద్దపెల్లి, ధర్మపురిలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అడ్లూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దినేష్, నిశాంత్ రెడ్డి, సుభాష్, నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మ ణ్, జక్కు రవీందర్, సింహరాజు ప్రసాద్, కుంట సుధాకర్, జె.సుముఖ్, రాందేని మొగిలి, సిహెచ్. రాజేష్, ఎస్.గణేష్, లక్ష్మ ణ్, శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.

## రిమ్స్‌లో కార్మికులను ఇబ్బంది పెడితే ఆందోళన ఖాయం : ఎఐటియుసి



**ప్రజాపక్షం/నిర్మల్/అదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏఐటియూసి అనుబంధం ఏఐటియూసి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డొంగ్రే చందు ఆధ్వర్యంలో రిమ్స్ బ్రాంచ్ ఏఐటియూసి అఫీస్ లో యూనియన్ అఫీస్ బేరర్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి,యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కా.సిర్ర దేవేందర్ పాల్గొని పలు అంశాలపై కార్మికులతో చర్చించారు.అనంతరం కా॥ సిర్ర.దేవేందర్ మాట్లాడుతూ రిమ్స్ లో పనిచేస్తున్న పెసెంట్ కేర్ కార్మికురాలు గణపతి లక్ష్మి ని మానసికంగా ఒత్తిడికి గురి చేసి ఫయిజన్ పెనహీల్ తాగేటట్టు ప్రేరేపించిన సూపర్ వైజర్ పై వెంటనే చట్ట రీత్యా చర్యలు తీసుకొని రిమ్స్ నుండి తొలగించాలని రిమ్స్ డైరెక్టర్,సంబంధిత ఏజేన్సీ యజమాని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రాణాలతో పోరాడుతున్న లక్ష్మి కి న్యాయం జరిగేంత వరకు ఏఐటియూసి యూనియన్ తోడుండి పోరాడుతుందని సంబంధిత అధికారులను ఏజెన్సీ వారిని హెచ్చరించరు.ఈ కార్యక్రమంలో యండి.ఖాసీం రిమ్స్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి రిమ్స్ బ్రాంచ్ అధ్యక్షురాలు జి.సంగీత,యూనియన్ జిల్లా నాయకులు సంతోష్,రాజేందర్ సింగ్.సైఫ్ ఖాన్,రాథోడ్ రవీందర్,సర్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా వలయంలో ఇవిఎంలు



**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** లోక్‌సభ ఎన్నికలు2024 లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13న ఎన్నికలు జరిగిన నేపథ్యంలో జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమం ఉంటుందని, ఈ క్రమంలో స్ట్రాంగ్ రూం లలో ఇవిఎం రక్షణ కొరకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంజరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల లోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో గల స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, కంట్రోల్ రూమ్ లను నోడల్ అధికారి గంగారం, హాజీపూర్ తహశిల్దార్ పి. సతీష్ కుమార్‌తో కలిసి పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ముగిసిందని, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమం ఉంటుందని, 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కార్యక్రమం కొరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్లను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం కోసం డిమాండ్



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం మండల వ్యాప్తంగా తడిసి ముద్దయిన వరి ధాన్యం అలాగే రాజుర వరి ధాన్యపు సెంటర్లలోని మంగళవారం కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యము తడిసి ముద్దయిందని రైతులు వాపోతున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ మంగళవారం రోజున కురిసిన వర్షానికి భారీగా వరి ధాన్యం తడిసిపోవడం ఆరు గాలం కష్టపడి పంటలు పండించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు,నాయకులు, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించేలా చూడాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలసి వెబెక్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 న ఎన్నిక ఉన్నందున జిల్లాలోని ప్రతి డివిజన్‌లో ఎక్కడ కూడా ఎం.సి.సి వైలేషన్ కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని,ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని సమకూర్చాలని సూచించారు. ఎఫ్.ఎస్.టి బృందాలు నిఘా పెంచాలని, అదే విధంగా 71 పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు పరిశీలన చేయాలని సూచించారు ఎం.ఎల్.సి ఎన్నికల నిర్వహణపై ఈ నెల 16న గురువారం ఏర్పాటుచేసే సమావేశానికి నోడల్ అధికారులు హాజరు కావాలని సూచించారు. జడ్‌పి సిఈవో అప్పారావు, ఆర్‌డివోలు సూర్యాపేట వేణుమాధవ్, హుజూర్‌నగర్ శ్రీనివాసులు, కోదాడ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## స్ట్రాంగ్‌రూం వద్ద భారీ భద్రత

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ ఎస్సారార్ కాలేజీలో భద్రపరిచినఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఇవిఎంల స్ట్రాంగ్ రూముల వద్ద పోలీసు భద్రతను బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి పరిశీలించారు. వేర్వేరుగా భద్రపరిచిన అన్ని స్ట్రాంగ్ రూములను పర్యవేక్షించి భద్రతపై సమీక్షించారు. సిసి కెమెరాల పనితీరు, పోలీస్ సిబ్బంది విధులు నిర్వహణ, ఇంకా ఏమైనా అధనంగా చేపట్టాల్సిన భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్, సిపి చర్చించారు

## విద్యుత్ సంస్థల్లో పదోన్నతులు సమీక్షించాలి

### ట్రాన్స్‌కో సిఎండికి జెఎసి విజ్ఞప్తి

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పదోన్నతులను సమీక్షించాలని ట్రాన్స్‌కో సిఎండి రిజ్వీకి విద్యుత్ బిసి,ఓసిఉద్యోగులఐక్య కార్యాచరణ సమితి జెఎసి నేతలు విజ్ఞప్తి చేశారు. ట్రాన్స్ కో, జెన్‌కో , టిఎస్ ఎస్‌పిడిసిఎల్, టిఎస్ ఎన్‌పిడిసిఎల్ సంస్థల్లో గత ఏడాదిన్నర కాలం పాటు ప్రమోషన్ల నిలిపివేశారన్నారు. అదేవిధంగా ప్రత్యక్ష నియామకాల ద్వారా ఫీడర్ పోస్టుల్లో ఎంపికైన ఉద్యోగుల సీనియార్టీని మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించి ప్రకటించని కరణంగా పదోన్నతులు నిలిచిపోయని,అందు వల్లవేలాది ఉద్యోగుల పదో న్నతుల కోసం నిరీక్షిస్తున్నాని తెలిపారు. గత యాజమాన్యాలు సమస్యలను పరిష్కరించకుండా నాన్చివేత ధోరణలో సంస్థలను నడిపించడాన్ని ఉద్యోగ సంఘాలు తప్పుపడుతున్నాయన్నాయని తెలిపారు. ఈ మేరకు బుధవారం ట్రాన్స్‌కో సిఎండి రిజ్వీకి జెఎసి నేతలు వినతి పత్రాన్ని సమర్పిస్తూ సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశానుసారంగా 2 జూన్ 2014 తర్వాత కల్పించిన అన్ని పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా ఫీడర్ పోస్టుల్లో నేరుగా నియమించబడిన జూనియర్ లైన్‌మెన్లు ,, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు , జూనియర్ అకౌంట్స్ అధికారులు, జూనియర్ పర్సనల్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, సెక్యూరిటీ గార్డ్, ఫైర్ మెన్లు తదితర ఉద్యోగులకు సంబంధించి సీనియారిటీలను మెరిట్ ప్రాధిపదికన నిర్ధారించి పోస్టుల్లో ఖాళీల భర్తీ సమయంలో వారికి ఆ మేరకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సిఎండిని కలిసిన వారిలో కోడెపాక కుమార్ స్వామి, ఆర్. సుధాకర్ రెడ్డి, సి. భాను ప్రకాష్ , విజయ కుమార్ తదితరులు ఉన్నారు.

# గుర్తింపులేని కళాశాలల వివరాలేవి?

### అఫిలియేషన్ లేకుండా అడ్మిషన్లు చేపడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఇంటర్మీడియట్ విద్యామండలికి ఎఐవైఎఫ్ డిమాండ్




**ప్రజాపక్షం/ హైదరాబాద్:** ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు 2024/25 విద్యా సంవత్సర అఫిలియేషన్ పూర్తి చేయకుండానే చేపడుతున్న అడ్మిషన్ల ప్రక్రియను నిలుపుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు లేని జూనియర్ కళాశాలల జాబితాను ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి శృతి ఓజాకు ఒక వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలల మాయాజాలం కారణంగా విద్యార్థులు అనుమతులు మంజూరు కాని కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకోవడం వల్ల నష్టపోతున్నారన్నారు. అడ్మిషన్ ఒక చోట, తరగతులు మరొక చోట నిర్వహిస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఈ కార్పొరేట్ కళాశాలలు మోసం చేస్తున్నాయని ఆగ్ర హం వ్యక్తం చేశారు. నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులు అనుమతులు ఉన్న కళాశాలలోనే చేరాలని సూచించారు. కార్పొరేట్ కళాశాలలు ధన దోపిడీకి తెరలేపాయని లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నాయని విమర్శించారు. అనుమతులు లేని ఐపిఎల్, ఐకాన్, నియాన్, పాస్ట్ ట్రాక్, కో స్పార్క్ లాంటి అనధికార సెక్షన్ల పేరుతో విద్యార్థులను అయోమయంలో పడేస్తున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే ఇంటర్ బోర్డ్ కార్పొరేట్ కళాశాలల ఆగడాలను ఆపాలని డిమాండు చేశారు. లేనట్లయితే బోర్డ్ ఆదేశాలను భేకాతరు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థల వద్ద ఆందోళన చేస్తామని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్యప్రసాద్ నేతలు కిరణ్, నాగరాజు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో సూపర్‌వైజర్, కాంట్రాక్టర్ సస్పెన్షన్‌కు సిపిఐ పట్టు



**ప్రజాపక్షం/అదిలాబాద్/నిర్మల్:** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ప్రధాన ఆసుపత్రిలో పేషెం ట్ కేర్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మి అనే మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకుంది.గమనించిన ఆదిలాబాద్ రిమ్స్ ప్రధాన ఆసుప్రతి సిబ్బంది హుటాహుటిన ఎం ఐసియు వార్డుకు తరలించి ఆమె కు అత్యవసర చికిత్సలు అం దిస్తున్నారు.ఆస్పత్రి సూపర్‌వైజర్ బెదిరింపులు,వేధింపులు తట్టుకోలేక ఆమె ఆత్మహత్యాయత్నం చేసు కున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి.పూరిస్థాయి వాస్తవ వివరాలు తెలియవలసి ఉంది.

**సూపర్‌వైజర్,కాంట్రాక్టర్‌ఒత్తిడితోనే ఆత్మహత్య ప్రయత్నం**

జిల్లా కేంద్రంలో రిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న లక్ష్మి పై సూపర్వైజర్, కాంట్రాక్టర్ ఒత్తిడి చేసి తొలగించాలన్న వారిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మూడుపు ప్రభాకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సలీని రెడ్డి డిమాండ్ చేశారు.మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా మాట్లాడి మహిళను వేధించి, ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరించడం పట్లనే లక్ష్మి ఆత్మహత్యకు ప్రయత్నం చేసిందని ఈ ఘటనపై అధికారులు సీరియస్ గా తీసుకొని ఈ సంఘటనకు కారకులైన సూపర్వైజర్,కంటెక్టర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.పరిమర్శించిన వారిలో సిపిఐ జిల్ల కార్యవర్గ సభ్యులు కుంటాల రాములు, బికేఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి రమేష్,తదితరులున్నారు.

## జాతీయరహదారి విస్తరణ పనులు వేగవంతం



### జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** జాతీయరహదారి పనులు, భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సంబంధిత శాఖలైన రెవెన్యూ, జాతీయరహదారికి అధికారులతో భూసేకరణ పనులు,జాతీయ రహదారి పురోగతి పనులపై సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారికి సంబంధించి జిల్లాలోని కొల్లాపూర్ మండలపరిధిలోని వరిదేల గ్రామపరిధిలో భూసేకరణ పనులను వేగవంతంచేయాలని, అందుకు సంబంధించిన భూయజమానులు, రైతుల కురావాల్సిన నష్టపరిహారాన్ని త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో నేషనల్‌హైవే అభివృద్ధిపనులు, నేషనల్‌హైవే 167కె కల్వకుర్తినుంచి కొల్లాపూర్‌వరకు 79 కిలోమీటర్లవరకు కొనసాగుతున్న విస్తరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. లాండ్ ఆక్విజేషన్ పెండింగ్ పనులు అన్ని త్వరిత గతిన పూర్తికావాలని అవార్డు పరిహారం చెల్లింపుల పురోగతిపై త్వరలో సమీక్షించనున్నట్లు తెలిపారు. కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ వరకు 79కిలోమీటర్లపరిధిలో కొనసాగుతున్న విస్తీర్ణం పనుల్లో ఇప్పటివరకు 33కిలోమీటర్ల రహదారి పనులు పూర్తయినట్లు జాతీయ రహదారి ఆర్‌అండ్‌బి ఎస్సి కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో జాతీయరహదారి ఆర్‌అండ్‌బిఎస్సి ధర్మారెడ్డి,కొల్లాపూర్‌ఆర్‌డిఓ నాగరాజు, రెవెన్యూ ఆర్‌అండ్‌బిఅధికారులు పాల్గొన్నారు.

## గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు కృషి

### జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్‌ప్రతినిధి:** గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృషి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు . బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వివిధ శాఖల ద్వారా కొనసాగుతున్న కార్యక్రమాలు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మురుగు కాల్వలు శుభ్రం చేయాలని ఆదేశించారు. పార్లమెంటు స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్యే ఉప ఎన్నికల పోలింగ్ సాఫీగా ముగిసిందని, ఎన్నికలలో పాలుపంచుకున్న అధికారులు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఎన్నికలు కౌంటింగ్ కూడా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలల భవనాల్లో బయట లోపల అంతటా క్లీనింగ్ చేయాలని సూచించారు. జిల్లాలో రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పెండింగ్ లేకుండా కొనుగోలు చేసి వెంటనే రవాణా చేయాలని అన్నారు. అదే విధంగా ట్యాబ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు మానిటర్ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ప్రభుత్వ పాటశాలల్లో రిపేర్ పనులు, మౌలిక సదుపాయాలు కల్పన వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫాం ల కుట్టుపనులు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణి పోర్టల్ ద్వారా వివిధ షెడ్యూలలో పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి, లో పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ ఆఫీస్‌లో 15 రోజుల మించి పెండింగ్ వుండకుండా చూడాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, లీనియర్ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలకు వాటరింగ్ చేయాలని అన్నారు. ప్రతి 3వ శనివారం ప్రభుత్వ కార్యాలయాలు క్లీనింగ్ నిర్వహించాలని అన్నారు. ఎస్‌సి, ఎస్టి, బిసి మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలలు, హస్టలల్‌లో రిపేర్ పనులు పాఠశాలలు ప్రారంభంకు ముందే పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డు కూలీలకు పనులు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికకు 27 పోలింగ్ కేంద్రాలు

### 27న పోలింగ్

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈ నెల 27న జరగనుండగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించిడం జరిగిందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లు 23వేల 419 మంది ఉన్నారన్నారు. ఓటర్ల సంఖ్యను బట్టి ఓటు హక్కు వినియోగించుకునేందుకు 27పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనగామ, స్టేషన్‌ఘనపూర్ రెవెన్యూ డివిజన్లు ఉండగా జనగామ డివిజన్‌లో 9వేల 341 పురుష ఓటర్లు 5544 మంది మహిళా ఓటర్లు ఒకరు ఇతరులతో కలిపి మొత్తం 14వేల 886 మంది ఉన్నారన్నారు. స్టేషేన్‌ఘనపూర్ రెవెన్యూ డివిజన్‌లో పురుష ఓటర్లు 5574 మహిళా ఓటర్లు 2వేల 959 మందితో కలిపి మొత్తం 8వేల 533 మంది ఉన్నారన్నారు. జిల్లాలో పురుష ఓటర్లు 14వేల 915 మంది ఉండగా మహిళా ఓటర్లు 8వేల 503మందిఉన్నారన్నారు. 85 ఏండ్లు దాటిన ఓటర్లు ముగ్గురు ఉన్నారని అదే విధంగా దివ్యాంగుల్లో పురుషులు 506 మంది ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 219 ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు తెలుసుకునేందుకు లింకును ఎపెన్ చేసి పోలింగ్ కేంద్ర వివరాలు తెలుసుకోవానలి తెలిపారు.



**పార్లమెంట్ ఎన్నికల్లో పెరిగిన ఓటింగ్ శాతం**

2024పార్లమెంట్ ఎన్నికల్లో 2019 ఎన్నికల కంటే 6.6 శాతం మంది అధికంగా ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తెలిపారు. జిల్లాలో సగటు పోలింగ్ శాతం 74.96 శాతం జరిగిందన్నారు. 2019లో సగటు పోలింగ్ శాతం 68.26 శాతం నమోదు కాగా 2024 ఎన్నికల్లో 74.96 శాతం నమోదైందన్నారు. జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 74.68 శాతం, స్టేషన్ ఘనపూర్‌లో 78.77 శాతం, పాలకుర్తిలో 71.43 శాతం పోలింగ్ జరిగిందన్నారు. ప్రజలకు అవగాహనకల్పించడం ద్వారా ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. దివ్యాంగులకు లైన్ లాంగ్వేజ్‌లో అవగాహన కల్పించామని, 85 ఏండ్లు నిండిన వృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ ఓటు హక్కు మన ఆయుధం అనే నినాధం చేరవేర్చామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రజలు, యువత, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టభద్రుల ఉప ఎన్నికకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణకు బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశామని నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు.బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు, ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్న 12 జిల్లాల ఏ ఆర్ వో లు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ శాసన మండలి ఉప ఎన్నికలో బ్యాలెట్ బాక్స్ లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ పై పలు సూచనలు చేశారు. శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణకు సరిపడా బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అనుమతులు, ఎన్నికల ప్రచారం, ఎన్నికల ర్యాలీలు, అభ్యర్థులు పాటించాల్సిన విషయాలపై, పాటించకూడని అంశాలపై అభ్యర్థులకు బుధవారం జరిగిన సమావేశంలో అవగాహన కల్పించామని ఎన్నికల సంఘం అధికారులకు తెలిపారు. బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్‌లకు సంబంధించి ఏఆర్వోలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ నిర్వహించాలని, అభ్యర్థులకు అనుమతులు మాన్యువల్‌గా ఇవ్వాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల లాగానే ఎఫ్ ఎస్ టి టీమ్స్ కొనసాగుతాయని తెలిపారు. అదనపు ఎన్నికల అధికారులుసర్ఫరాజ్‌అహ్మద్,లోకేష్‌కుమార్, డిప్యూటీ సిఈఓ సత్యవాణి పాల్గొనగా, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మిర్యాలగూడ ఆర్‌డిఓ, ఏఆర్ఓశ్రీనివాసరావు,చండూరు ఆర్‌డి ఓ,ఏఆర్ఓ సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

## సౌకర్యాల జాడేది?

(మొదటి పేజీ తరువాయి)

నీడ కోసం షామియానాలు, టెంట్లు ఏర్పాటుచేయాలని చట్టం చెబుతోంది. అలాగే పని చేస్తున్న క్రమంలో ఎవరికైనా అనుకోని ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండాలి. కానీ ఇవేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తుండటంతో ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పనులు కల్పించడం, వాటి పర్యవేక్షణ కోసం ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించారు. కానీ ఈ ఫీల్డ్ అసిస్టెంట్లపై తిరిగి ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి,ది. దీంతో వారు ఆడిందే ఆట, పాడిందే పాటగా మారింది.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 1688 గ్రామ పంచాయతీలు ఉండగా వీటి పరిధిలో దాదాపు 7.12 లక్షల ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉండగా,సుమారు 12 లక్షల మంది కూలీలు ఈజిఎస్‌లో పని చేస్తున్నారు. వీరందరికీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని చట్టంలో ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో అమలు చేయడం లేదు.పని ప్రదేశంలో నీడ కల్పించేందుకు గతంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు పంచాయతీ పరిధి,కూలీల సంఖ్యను బట్టి టార్పాలిన్లు,టెంట్లు అందజేశారు.కానీ అవి ప్రస్తుతం ఎక్కడా కనిపించడం లేదు.అలాగే కూలీలకు ఎండదెబ్బ తగులకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు,నీళ్లు ఇవ్వాల్సి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని కూలీలు వాపోతున్నారు.

**ఇష్టారాజ్యంగా ఎఫ్ఏల పనితీరు**

జిల్లాలోని పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేపట్టేందుకు ఆయా గ్రామాల్లో ఎఫ్ఏలను నియమించారు. అయితే పని ప్రదేశంలో మస్టర్ల నిర్వహణలో ఎఫ్ఏలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక గ్రూపులో కనీసం 10 నుంచి 15 మంది కూలీలు ఉండేలా మస్టర్లు ఉంటాయి. అయితే దగ్గర బంధువులనే కారణంతో ఎవరికైనా పనికి రాకపోయినా వారు ఉపాధి పని చేస్తున్నట్లు మస్టర్లలో నమోదుచేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి ఎఫ్ఏ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే కార్యదర్శి పని ఒత్తిడి వల్ల ఉపాధి హామీ పథకం పనులపై దృష్టి సారించకపోవడంతో పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. పనిచేస్తున్న కూలీల్లో సీనియర్ వ్యక్తిని మేట్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇక వారి ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోతుంది. పనికి వచ్చినా.. రాకున్నా మస్టర్లు రాసేస్తున్నారు. అడిగివారు లేకపోవడం వల్ల పనిచేసిన కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారు. కొన్ని గ్రామాల్లో చేయి తడిపితే చాలు పని చేయకున్నా వారి ఖాతాల్లో నగదు జమ అవుతుంది. క్షేత్రస్థాయిలో అడిగే వారు లేరని ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు.

**పర్యవేక్షణలేని అధికారులు**

ఉపాధి హామీ పథకం పనుల వద్ద కూలీలకు కనీస సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడరు. దీంతో ఉపాధి కూలీలకు అన్యాయం జరుగుతుంది. మస్టర్ల నిర్వహణ, రికార్డుల పరిశీలన లేక అడ్డగోలు అవినీతికి పాల్పడుతున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ పథకం కూలీలకు రోజు వారీగా రూ. 374 చెల్లిస్తుంది. దీంతో పనిచేసినా.. చేయకపోయినా ఖాతాల్లో నగదు జమ అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు తాగునీరు, నీడ ఏర్పాటుచేయాలని, క్షేత్రస్థాయిలో అధికారుల అవినీతిని అరికట్టాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

## శుక్రవారం నుంచి సినిమా ప్రదర్శనలకు బ్రేక్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో సినిమా ప్రదర్శనలకు బ్రేక్ పడనుంది. తెలంగాణవ్యాప్తంగాశుక్రవారం నుంచి 10 రోజుల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లను మూసివేస్తున్నట్లు బుధవారం యాజమాన్యాలు ప్రకటించాయి. థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య భారీగా తగ్గిపోవడంతో నిర్వహణ ఖర్చులు కూడా భారంగా మారిపోయి పూర్తిగా నష్టాలు వస్తుండడంతో తప్పని పరిస్థితిలో థియేటర్లను మూసి వేస్తున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలతో పాటు ఇతర కారణాల వల్ల ఇటీవల పెద్ద సినిమాలు విడుదల కాకపోవడం, వచ్చిన చిన్న సినిమాలు సైతం వారం రోజులలోపే ఓటిటిలో ప్రదర్శిస్తుండడంతో సినిమా హాళ్లకు వచ్చేప్రేక్షకుల సంఖ్య ఒక్కసారిగా భారీగా తగ్గిపోవడంతో మరింత నష్టపోకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు ప్రకటించాయి.

## ఉచిత రేషన్ రెట్టింపు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తయిన నాలుగు విడతల పోలింగ్‌ల్లో విపక్ష కూటమి స్ట్రాంగ్ పొజిషన్‌లో నిలిచిందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని సాగనంపడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడటానికి ఈ ఎన్నికలు చాలా కీలకమని వ్యాఖ్యానించారు. మల్లికార్జున్ ఖర్గే, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ లక్నోలో బుధవారంనాడు సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. 'దేశ భవిష్యత్తు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి మనమంతా కలిసికట్టుగా పనిచేయాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్యం లేకపోతే అరాచకత్వం, నియంతృత్వం రాజ్యమేలుతుంది. బిజెపికి చెందిన బడానేతలు ఎక్కడ పోటీచేసినా అక్కడ విపక్ష నేతలను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఒక ఘటన చూశాను. బిజెపికి చెందిన మహిళా అభ్యర్థిని ఒకరు బురఖాలు తొలగించి మహిళల ఐడెంటిటీని తనిఖీ చేశారు. దీనిని స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడమని అంటారా?'' అని ఖర్గే ప్రశ్నించారు. జూన్ 4వ తేదీతో పత్రికా స్వేచ్ఛకు స్వర్ణ యుగం రానుందని, ఇందుకు మీడియాకు అభినందనలు తెలియచేయాలని అనుకుంటున్నానని అఖిలేష్ యాదవ్ అన్నారు. బిజెపి ప్రతికూల కథనాలతో తనంత తానుగా ఉచ్చులో చిక్కుకుందన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో ఇండియా కూటమి 79 సీట్లు గెలుచుకోవడం ఖాయమని, కేవలం ఒక్క సీటులోనే పోటీ ఉందని చెప్పారు. కాగా, ఇటీవల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా మాట్లాడుతూ యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. మోడీ ప్రభుత్వ పథకం కింద పేదలకు ఉచితరేషన్‌ను ప్రస్తావిస్తూ ఇది శాశ్వత పరిష్కారం కాదన్నారు. ఉచిత రేషన్ భవిష్యత్తును నిర్మించదన్నారు. ప్రధాని మోదీ సహా బిజెపి నేతలు ప్రతి ఎన్నికల ర్యాలీలో ప్రభుత్వ ఉచిత రేషన్ గురించి ప్రస్తావించారు. పార్టీ మ్యానిఫెస్టోలో కూడా 2029 వరకు ఉచిత రేషన్‌ను కొనసాగిస్తామని హామీ నిచ్చింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## ఈటల రాజేందర్‌ను కలిసిన కార్పొరేటర్ కొప్పుల



ప్రజాపక్షం/హయత్ నగర్ : మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను మేడ్చల్ లోని ఆయన నివాసంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన వివరాలను వివరించారు. ఈ కార్యక్రమం మన్సూరాబాద్ డివిజన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు



ప్రజాపక్షం/కొత్తూరు: సొంత నిధులతో స్థానిక ఎంపిపి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. బుధవారం మండల పరిధిలోని మల్లాపూర్ నుండి కొత్తూరు వస్తున్న ప్రధాన రహదారిపై తాళ్లగూడ బ్రిడ్జి వద్ద గుంతలుగా పడి ఉన్న రహదారికి మరమ్మత్తులు చేయించారు. ఎంపిపి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తాళ్ళగూడ బ్రిడ్జి వద్ద రోడ్డు ఎక్కువగా గుంతలు పడటంతో ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. తన సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. ఎంపిపి పిన్నింటి మధుసూదన్‌రెడ్డికి వాహనదారులు,గ్రామస్తులుకృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తులు నరసింహారెడ్డి, పాపిరెడ్డి, జయేందర్‌రెడ్డి, మహత్మారెడ్డి, నరేందర్‌రెడ్డి, దశరథ్ నాయక్, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

## నేడు ఉప్పల్ స్టేడియానికి ప్రత్యేక బస్సులు

ప్రజాపక్షం/హైదరాబాద్: ఐపిఎల్ అభిమానులకు టిఎస్ఆర్‌టిసి శుభ వార్త తెలిపింది. ఐపిఎల్ మ్యాచ్‌లలో భాగంగా శుక్రవారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషన్ క్రికెట్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరగనున్న టి 20 మ్యాచ్‌కు ఐపిఎల్ అభిమానుల కోసం ప్రత్యేకంగా 60 బస్సులు నడపనున్నట్లు ఆర్‌టిసి అధికారులు వెల్లడించారు. ఈ బస్సులను హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల నుండి 24 రూట్లలో శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11.30 గంటల మధ్య అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## వైసిపి దాడులు అమానుషం



ప్రజాపక్షం/హైదరాబాద్: ఎన్నికల ముగిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో తమ ఓటమి తప్పదనే భయంతోనే ఓ పథ కం ప్రకారం వైసిపి అరాచక శక్తులుటిడిపి అభ్యర్థుల ఇళ్లపై దాడిచేయడం అమానుషమని సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం టిడిపి అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. అరాచక శక్తులు, రౌడీమూఖలు వైఎస్ఆర్ కార్యకర్తలుగా చలామణి అవుతూ, సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ను అరాచక ప్రదేశ్‌గా దారుణ పరిస్థితికి దిగజార్చుతున్నారని ఆయన ఆరోపించారు. ఎపి రాష్ట్ర గవర్నర్ వెంటనే స్పందించి శాంతిభద్రతలు పరిరక్షించడంలో తగిన విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వై ఎస్ ఆర్ సిపి నాయకులు ఓడిపోతున్నామనే కడుపు మంట, అక్కస్సుతో దాడులకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. ఈ అక్రమ దాడులకు పాల్పడ్డ వారు శాసనసభ్యు లైనా, ఎంత పెద్ద నాయకులైనా, వెంటనే ఎలక్షన్ కమిషన్ ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారించి విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్, ఎస్.ప్రకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాయబరేలీలో విహెచ్ ప్రచారం

ప్రజాపక్షం/హైదరాబాద్:సినియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు రాయబరేలీలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బుధవారం రాయబరేలీలోని ఉంచహార్ అసెంబ్లీలో జరిగిన నూకడ్ సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అనంతరం వి.హెచ్ కూడా ఈ సమావేశంలో ప్రసంగిస్తూ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీకి ప్రజలు తమ ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మోడీ ప్రభుత్వం గత 10 ఏండ్ల నుండి సామాన్య ప్రజల కష్టాలను తీర్చడంలో ఘోరంగా విఫలం అయిందని విమర్శించారు.

## సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా డివి రామకృష్ణ

ప్రజాపక్షం / హైదరాబాద్ : సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ 226వ వర్కింగ్ కమిటీ సమావేశం బుధవారం నాడు జరిగింది. ఈ సమావేశంలో సికింద్రాబాద్ లోకో రన్నింగ్ స్టాప్ బ్రాంచ్ సెక్రటరీగా ఉన్న డివి రామకృష్ణను సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా ఈ మేరకు ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివి రామకృష్ణ మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతను నిస్వార్థంగా నిబద్ధతతో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ పేరు ప్రతిష్టలు పెంచే విధంగాను, కార్మిక శ్రేయస్సే ధ్యేయంగాను అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తన పై నమ్మకంతో ఈ బాధ్యతను తనకు అప్పగించినందుకు జాయింట్ జనరల్ సెక్రటరీ భరణి భానుప్రసాద్‌కి , సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ ప్రభు రాజుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## కిల్లా మైసమ్మ సన్నిధిలో పూజలు



ప్రజాపక్షం/రంగారెడ్డిప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గం ఆర్ కె పురం డివిజన్ లోని కిల్లా మైసమ్మ టెంపుల్ ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర అర్బన్ ఫినాన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి బుధవారం దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్ధల మౌనిక,సరూర్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్, ఎన్ఎస్ యుఐ రంజిత్,బాలకృష్ణ, శ్రీనివాస్,ధనరాజ్, మధుసూదన్,శివ,చిన్న, శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు.

## ఇంజక్షన్‌తో మోకాలునొప్పి మాయం



ప్రజాపక్షం/హైదరాబాద్:కాలంతో పోటీపడుతూ పరుగులు తీస్తున్న నేటి ఆధునీకయగంలో మొకాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా థెరపీ ఆధునీక విధానం ఎంతో దోహదపడుతుందని ఇపియోన్ సెంటర్ ఫర్ పెయిన్ కో ఫౌండర్, ఇంటర్ నేషనల్ పెయిన్ స్పెషలిస్ట్ డాక్టర్ మినల్ చంద్ర తెలిపారు. కేవలం అరగంట సమయంలోనే ఒక చిన్న ఇన్జెక్షన్ ద్వారా మొకాలు నొప్పితో బాధపడుతున్న వారి బాధలను పూర్తిగా నయం చేస్తున్నామని వివరించారు. ఈ విధానం ద్వారాఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా మొకాలు నొప్పి సమస్యను పరిష్కరిస్తున్నామని డాక్టర్ మినల్ చంద్ర బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ రోజు వారి పనిలో నిమగ్నమై, ఆరోగ్యాన్ని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని తద్వారా బిపి, షుగర్ లాంటి వ్యాదులు ముదిరి ఆ ప్రభావం శరీరంలోని ఇతర భాగాలపై పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సామాజిక బాధ్యతగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే తాము 235కిపైగా శిబిరాలను నిర్వహించామని, ఇందులో బిఎండి, బిపి, షుగర్, హైట్, వెయిట్ తదితర ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఉచిత కన్సల్టెంట్ నిర్వమించామన్నారు.

# 31నే కేరళకు రుతు పవనాలు రాక

న్యూఢిల్లీ : దేశంలోకి నైరుతీ రుతు పవనాలు ఈనెల 31 తేదీన ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ విభాగం (ఐఎండి) ప్రకటించింది. దీంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసా రంగానికీ అత్యంత కీలకమైన నాలుగు నెలల వర్షాకాలానికి రంగం సిద్ధమైనట్లయింది. ''ఈ ఏడాది నైరుతీ రుతుపవనాలు కేరళ రాష్ట్రంలోకి మే 31వ తేదీ కే ప్రవేశిస్తాయి. వాస్తవానికి నాలుగు రోజులు ముందుగా ప్రవేశిస్తున్నాయి'' అని బుధవారం నాడు ఐఎండి ప్రకటించింది. ''ఇలా జరగడం అంటే రుతు పవనాలు తొందరగా దేశంలోకి ప్రవేశించడం కాదు, సాధారణమైన తేదీలకు దగ్గరగా వచ్చినట్లు అర్థం చేసుకోవాలి'' అని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర చెప్పారు. కేరళలోకి నైరుతీ రుతుపవనాల ప్రవేశం గడచిన 150 సంవత్సరాలుగా అటూ ఇటూగా మార్పులు జరుగుతూ వస్తున్నాయనీ, గణాంకాలను పరిశీలిస్తే, 1918లో చాలా తొందరగా మే 11వ తేదీనాటికే నైరుతీ రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా 1972లో జూన్ 18వ తేదీన చాలా ఆలస్యంగా రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయన్నారు. గత ఏడాది ఈ దక్షిణాది రాష్ట్రానికి జూన్ 8వ తేదీన నైరుతీ రుతుపవనాలు ప్రవేశించగా, 2022లో మే 29న రుతుపవనాల ప్రవేశం జరిగింది. 2021లో జూన్ 3 వ తేదీన, 2020 లో జూన్ 1వ తేదీన రుతుపవనాల ప్రవేశం జరిగింది. లా నినో పరిస్థితులు భారతదేశానికి చాలా అనుకూలంగా ఉన్నాయనీ, ఈ ఏడాది దేశంలో సాధారణం కంటే చాలా ఎక్కువ వర్షపాతం నమోదవుతుందనీ, ఆగస్టు–సెప్టెంబరులో వర్షాలు భారీగా కురుస్తాయని ఐఎండి గతనెలలోనే స్పష్టం చేసింది. ఏప్రిల్‌నెలలో దేశంలో అక్కడక్కడ అనేక ప్రాంతాలలో వేడిగాలులు రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. దీంతో ఆరోగ్యం, జీవన విధానాలపై ఈ వేడి గాలులు తీవ్ర ప్రభావం చూపించాయి. ఈ వేడి గాలులవల్ల పవర్ గ్రిడ్స్‌కు ఇబ్బందులు వచ్చాయి. జలాశయాలు అడుగంటాయి. దీంతో దేశంలోని కొన్ని ప్రాంతాలలో కరువు లాంటి పరిస్థితులు నెలకున్నాయి. సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండి చేసిన ముందస్తు ఊహాగానం శరవేగంగా అభివృద్ధి చెంతున్న దక్షిణ ఆసియా దేశం భారత్‌కు, దేశ ప్రజలకు ఎంతో ఊరట కలిగింది. వాస్తవానికి ఈ నైరుతీ రుతుపవనాలే భారతదేశ ఆర్థిక వ్యవస్థకు రైతాంగానికి కోట్లాది కుటుంబాలకు అత్యంత కీలకమైనవి. ఈ వర్షాలే ప్రజలకు జీవనాధారం. భారత్‌లో 52 శాతం వ్యవసాయ సాగు భూమి భవితవ్యం ఈ నైరుతీ రుతుపవనాలపైనే ఆధారపడి ఉంది. అదేవిధంగా దేశంలో రిజర్వాయర్లు నిండటానికి, త్రాగునీరు, సాగునీరుకు కూడా ఈ రుతుపవనాలే కీలకం. దేశానికి జూన్ జులై నెలలు ఎంతో ముఖ్యమైనవి. ఎందుకంటే ఖరీఫ్ సీజన్‌లో వర్షాలపై ఆధారపడి వ్యవసాయ పంటల నాట్లు ఈ నెలల్లోనే జరుగుతాయి. ప్రస్తుతం దేశంలో ఎల్‌నినో పరిస్థితులు నెలకుని ఉన్నాయి. ఆగస్టు–సెప్టెంబరు నాటికి దేశంలో లా నినో పరిస్థితులు వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సెంట్రల్ పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు ఒక నిర్ణీత కాలపరిధికి అనుగుణంగా చాలా దారుణంగా వేడెక్కిపోతాయి. దీనినే ఎల్‌నినో పరిస్థితి అంటారు. ఈ కారణంగా భారతదేశంలోకి ప్రవేశించే నైరుతీ రుతుపవనాలు బలహీన పడిపోతాయి. లా నినో పరిస్థితులు వర్షాకాలంలో భారీ వర్షాలకు దారితీస్తాయి. అందువల్ల ఎల్‌నినో పరిస్థితులు భారత్‌కు లాభిస్తాయని ఐఎండి అంచనా వేస్తున్నది.

### గతనెల45 రెట్లు ఎక్కువగా దక్షిణాసియాను వణికించిన వడగాలి

దక్షిణాసియా దేశాలను గతనెల (ఏప్రిల్)లో వేసవి వేడి గాలులు వాతావరణ మార్పుల కారణంగా 45 రెట్లు ఎక్కువగా భయభ్రాంతులను చేశాయి. ఈ విధమైన వేడి గాలులు 30 సంవత్సరాలకు ఒకసారి వస్తూ ఉంటాయి. కానీ ఈ విధమైన వేడిగాలులు వాతావరణ మార్పుల కారణంగా ప్రజలను ఇప్పటికే 45 రెట్లు ఎక్కువగా పట్టి పీడించి ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మయన్మార్, బంగ్లాదేశ్, భారత్ సహా అనేక దేశాలలో గతనెల వేడిగాలులు చరిత్ర సృష్టించాయి. ఈ విధంగా వేడి గాలులు ప్రభావం చూపించడం 1969 తర్వాత మళ్ళీ ఇదే. వాతావరణ మార్పుల కారణంగా వేడిగాలులు సామాన్య ప్రజల జీవితాలను, వారి జీవనకోసం అవలంబించే మార్గాలను కూడా దెబ్బతీస్తున్నాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వాతావరణంలో కార్బండైయాక్సైడ్, ఇతర కాలుష్యకారక వాయువులవల్ల వేడిగాలులు జనాన్ని భయపెడుతున్నాయని వారు చెబుతున్నారు. ఫిలిప్పైన్స్, బంగ్లాదేశ్, మయన్మార్, మలేసియా, ఇండోనేసియాలలో ఉష్ణోగ్రతలు రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. సిరియా, లెబనాన్, ఇజ్రాయిల్, పాలస్తీనా, జోర్డాన్ దేశాలు సహా పశ్చిమ ఆసియాలో ఏప్రిల్ నెలలో వేడిగాలుల వల్ల ఉష్ణోగ్రలు 40 కంటే ఎక్కువ డిగ్రీలమేరకు నమోదయ్యాయి. వాతావరణ మార్పులవల్ల చాలా తరచుగా ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఏప్రిల్‌నెలలో ప్రపంచం అతి ఎక్కువ ఉష్ణోగ్రతలు చవిచూసినప్పటికీ, వరుసగా 11 నెలలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై రికార్డు నెలకొల్పాయని ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వడగాలులకు 1.53 లక్షలమంది మరణిస్తున్నారు. ప్రపంచదేశాల్లో చూస్తే ప్రధానంగా చైనా, రష్యా, భారత్‌లలో అత్యధికంగా వేడిగాలుల వల్ల మరణాలు సంభవిస్తాయి. సుమారుగా ఈ దేశాలలో 14 శాతం నుండి 8 శాతం మేరకు మరణాలు సంభవిస్తాయి. ఆస్ట్రేలియా మోనాష్ విశ్వవిద్యాలయం ఈ అధ్యయం చేయడానికి నాయకత్వం వహించింది. వీటికంటే ఎక్కువ మరణాలే సంభవిస్తున్నాయి ప్రతిఏటా. ఆసియా నుండి ఎక్కువ మరణాలు జరుగుతున్నాయి. యూరప్ నుండి 30 శాతం మరణాలు సంభవిస్తున్నాయి.

# పంచాయతీ ఎన్నికలపై చర్చోపచర్చలు

### రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న ఆశావహులు

### రిజర్వేషన్లు మారుతాయా... లేక యథావిధిగా ఉంటుందా అనేది చర్చ




ప్రజాపక్షం/యాచారం: మండలంలో త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోలాహలం మొదలు కానుంది. ఆశావహులూ ఎదురు చూస్తున్న సమయం అసన్నమౌతుంది. గత సర్పంచ్‌ల పదవి కాలం జనవరి తో ముగియడంతో అప్పటి నుండి గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. ఇంతలోనే ఎంపి ఎన్నికలు రావడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలకు బ్రేక్ పడింది. ఎన్నికలు ముగియడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ అలో చిస్తున్నట్లు సమాచారం. జూన్ చివరి వారం నోటిఫికేషన్ విడుదల చేసి జూలై రెండవ వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నదం అవుతున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతికి రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉంది. అయితే బిసి కుల గణన చేసే వరకు సమయం పడుతుందని అలోచించిన ఎన్నికల సంఘం గతంలో ఉన్న రిజర్వేషన్ల మాదిరిగా ఎన్నికలు నిర్వహించేందుకు సన్నరదం అవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో రిజర్వేషన్లలో మార్పు ఉంటుందా లేదా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల్లో పోటి చేయాలనే ఆశతో ఉన్న ఆశావహులూ గ్రామాల్లో ఉంటు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజలతో మమేకం అవుతున్నారు. గ్రామం లో ఎవరికి ఆపద వచ్చిన అండగా ఉంటు నేనున్నానంటు ధైర్యాని అందిస్తున్నారు. ప్రజలతో మమేకమై కలిసి పోతున్నారు. గ్రామాల్లో ఉంటు వివిధ పార్టీల నాయకులను కలుస్తు మీ సహకారం మాకుఉండాలని అభ్యర్థిస్తున్నారు. అదిలా ఉండగా వచ్చే ఎన్నికల్లో అశావహుల సంఖ్య గణనీయంగా పెరిగింది. నేను పోటి చేస్తానంటే నేను చేస్తానని ఎవరి ప్రయాత్నాలు వారు చేస్తున్నానరు. అయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎవరి వైపు మొగ్గు చూపుతారో అయా పార్టీల అధిష్టానం ఎవరి బీఫాంలు ఇస్తుందో అసక్తిగా మారింది. వచ్చే సర్పంచ్ ఎంపిటిసి. డబ్బు మధ్యం విపరితంగా పంపిణి అవుతుందని తెలు స్తోంది., ఓటర్లు కూడా డబ్బు ప్రవాహనికి దాసోహం అవుతున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. ఏవి ఎమైనా ఇప్పుడు జరిగే గ్రామ పంచాయతి ఎన్నికలో పోటా పోటిగా జరుగనున్నాయి.

## బిసి సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజులత ఆత్మహత్య



ప్రజాపక్షం/హైదరాబాద్: జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజులతఅనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డారు.వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్‌కు చెందిన నల్ల మంజులతకు 22 ఏళ్ల క్రితం పెళ్లి జరిగింది. అనారోగ్యంతో భర్త 2007లో మృతి చెందాడు. ఆమెకు సాత్విక (19) ఏళ్ల కూతురు ఉంది. సాత్వికకు ఉద్యోగం రావడంతో హైదరాబాద్‌లోని ఖార్ఖానాకు నివాసం మార్చారు. గత ఏడాది సాత్వికకు లండన్‌లో ఉద్యోగం రావడంతో వెళ్లిపోయింది. ఇక్కడ మంజులత ఒక్కడే నివాసముంటూ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తుంది.ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి ఆమె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గత కొంత కాలంగా మంజులత డిప్రెషన్‌కు గురైంది. ఈ క్రమంలోనే ఆమె ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమె చావుకు కారకులైన వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలని బిసి మహిళా సంఘం జెఎసి చైర్మన్ మట్ట జయంతి డిమాండ్ చేశారు. తనకు చావుకు కొంత మంది వ్యక్తులే కారణమని మంజులత రాసిందని జయంతి తెలిపారు. ఖార్ఖానా పోలీసులు మాత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్‌టిపి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్ : నిర్మాణంలో ఉన్న మురుగు నీటి శుద్ధి కేంద్రాల (ఎస్‌టిపి) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. అత్తాపూర్, మిరాలంలో నిర్మిస్తున్న ఎస్‌టిపిలతో పాటు హసన్ నగర్‌లో ఉన్న ఐఅండ్‌డిలను బుధవారం ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ముందుగా అత్తాపూర్ ఎస్‌టిపికి వెళ్లిన సుదర్శన్ రెడ్డి అక్కడ నిర్మాణ పనులు పరిశీలించి వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. అనివార్య కారణాల వల్ల పనులు ఆలస్యమైనప్పటికీ సకాలంలో పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం ఇటీవల పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మిరాలం ఎస్‌టిపి సందర్శించిన ఎండి చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సమీప కాలనీల నుంచి చెరువు లోకి మురుగు చేరే పాయింట్లను గుర్తించారు. ఈ మురుగు నీరు చెరువులో చేరకుండా, చెరువు చుట్టూ ఉన్న పైపు లైన్లను అనుసంధానం చేసి కొత్తగా నిర్మిస్తున్న ఎస్‌టిపిలోకి మళ్లించాలని ఆదేశించారు.ఈ మళ్లింపు పనులకు జిహెచ్ఎంసి, నీటిపారుదల శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. పని జరిగే ప్రదేశంలో రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈడి డాక్టర్ ఎం.సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్2, సిజిఎం సుదర్శన్, జిఎం, ఎస్‌టిపిల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగా ఫాతిమా మాత ఉత్సవాలు



ప్రజాపక్షం/కొత్తూరు: వైభవంగా ఫాతిమా మాత ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. బుధవారం కొత్తూరు మండలం ఫాతిమాపూర్ గ్రామంలో ఉన్న మెరీమాత ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను షాద్‌నగర్ ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మెరీమాతకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఫాతిమాపూర్ గ్రామంలో మెరీమాత 75ఏళ్ల క్రితం వెలసిందని, జీవితంలో ప్రజలకు అమ్మపాత్ర ఎంత ముఖ్యమో మనందరికి తెలుసని, దేవుడు మనకు ఒక తల్లిని ఇచ్చారని గుర్తు చేశారు. ఫాతిమా మాత ఉత్సవాలను ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహించడం, ఈ ఉత్సవాలను చూసేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా కొనియాడే పండుగ ఫాతిమా మాత తిరునాళ్ల మహోత్సవ పండుట అని, కుల, మతాలకు అతీతంగా జాతి భేదం లేకుండా దేవుని బిడ్డలుగా భరతమాత పుత్రులుగా శాంతి సామరస్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌కు అతీ సమీపంలో ఉన్న ఫాతిమాపూర్‌ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, నందిగామ మండల అధ్యక్షుడు జంగ నర్సింలు, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కృష్ణ, ఆంజనేయులు, నందిగామ ఎంపిటిసి సభ్యుడు కొమ్ము కృష్ణతోపాటు కార్యకర్తలు, చర్చి ఫాదర్‌లు పాల్గొన్నారు.

# కొనుగోళ్లల్లో అధికారుల చేతివాటం

### 17శాతం తేమ ఉంటేనే కొంటామంటున్న అధికారులు

### అకాల వర్షంతో రెండుసార్లు తడిసిన ధాన్యం

### వర్ష సూచనతో అన్నదాతల్లో గుబులు



ప్రజాపక్షం/షాద్‌నగర్: ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొరుగోలు చేసేందుకు అధికారులు, నిర్వాహకులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కు డివిజన్ లోని ఆరు మండలాలతోపాటు చెవెళ్ల, పరిగి, మహేశ్వరం, జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న గ్రామీణ ప్రాంతాల నుండి వరిధాన్యం ఎక్కువగా వస్తుంటుంది. గత ఖరీఫ్ సీజన్‌లో క్వింటాల్ వరి ధాన్యం రెండు వేల నుండి మూడు వేలపైగా ధర పలికింది. కానీ రబీ సీజన్ వచ్చే సరికి వరిధాన్యంకు అన్నదాలు ఆశించిన స్థాయిలో మద్దతు ధర లేకపోవడంతో పంట సాగుకోసం పెట్టిన పెట్టుబడులు సైతం రావడం లేదని అన్నదాతలు అంటున్నారు. ఒకవైపు వర్షాకాలం ముంచుకొస్తున్నా వరిధాన్యం కొనుగోలు చేసే నాథులే లేకుండా పోయారని చెప్పవచ్చు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో 17శాతం తేమ ఉండాలని, అప్పుడే గిట్టుబాటు ధర వచ్చే అవకాశాలు ఉంటాయని నిర్వాహకులు, అధికారులు చెప్పడంతో ఏమి చేయాలో తెలియక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ వ్యక్తులు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువగానే కొనుగోలు చేస్తుండటంతో అన్నదాతలు తలలు పట్టుకుంటున్నారు. రాత్రి సమయాల్లో వర్షం రావడం.. ఉదయం సమయంలో తడిసిన ధాన్యం ఆరబెట్టడం జరుగుతుందని అన్నదాతలు అంటున్నారు. మరోవైపు అన్నదాతలు ఇటు మార్కెట్.. అటు ప్రైవేట్ వ్యాపారుల వద్దకు వెళ్ళకుండా నేరుగా మిల్లర్ల వద్దకు వెళ్ళితె వరిధాన్యం పచ్చిగా ఉందని, మేము కొరుగోలు చేయలేమని, సంబంధిత రైతుల వివరాలను ప్రైవేట్ వ్యాపారులకు చేరవేస్తుండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో వ్యాపారులు అడిగిన ధరకు వరిధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్ ఫోన్ నంబర్‌తో లింక్ అయితేనే కొనుగోళ్లు జరుపుతుండటంతో కొందరు రైతులతోపాటు కౌలు రైతులకు ఇ బ్బందులు తప్పడం లేదని అంటున్నారు. వరిధాన్యం తేమ 17శాతానికి చేరుకునే వరకు వేచి ఉండాలని చెబుతుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభు త్వం సకాలంలో స్పందించి వరిధాన్యం పూర్తిగా కొనుగోలు చేయడంతోపాటు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కొరుగుతున్నారు.

### తడిసిన ధాన్యం గురించి ఆందోళన వద్దు

### వ్యవసాయ శాఖ ఎడిఏ రాజారత్నం

తడిసిన ధాన్యం గురించి అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరిధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయనున్నట్లు షాద్‌నగర్ వ్యవసాయ శాఖ ఏడిఏ రాజారత్నం తెలిపారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అన్నదాతలకు ఇబ్బందులు పెట్టరావని, తేమ విషయంలో కొంచం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అన్నదాతలు పండించిన ప్రతి గింజను పూర్తిగా కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు సహకరించాలన్నారు.



## ప్రభుత్వ రోడ్డును ఆక్రమించుకుని బోర్లు

**ప్రజాపక్షం/మానవపాడు :** జోగులాంబ గద్వాల్ జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో పూర్వం నుండి ఉన్న ఎస్సీ కాలనీ వాసులకు మనుష్యులు, రైతుల ఎడ్ల బండ్లు గుర్రపు జట్కా బండ్లు నడిచే 14 ఫిట్లా మట్టి రోడ్డు కలదు. కాల క్రమేణా ఎస్సీ కాలనీలో వాసుల ఇండ్లు పెరగడంతో రవాణా సౌకర్యాలకు ఇబ్బంది కలగడంతో ఈ రోడ్డును ఇలానే ఉంచి దీనికి బదులుగా ఎస్సీ కాలనీ వీధి చివరన ఒక రెడ్డి దగ్గర రస్త కొనడానికి అప్పటి కాలనీ పెద్దమనుష్యులు ఒక్కొక్క కుటుంబంలో వారికి కలిగిన సమాన్లు వస్తువులు అనగా తలేసెంబులు, పట్టిలు, నడుము వడ్డేనములు, అమి రస్తను కొనడం జరిగింది. కొన్న తర్వాత పాత రస్తను వాడకపోవడంతో ఇంటి వెనక భాగం వాకిండ్లు దర్వజలు పెట్టుకోని ఎవ్వరి ఇంటి వెనకాల వాలు రోడ్డును అక్రమించుకుని గ్రామ పంచాయితీ రోడ్డు పైన దౌర్జన్యంగా బోరు దింపడం జరుగుతుంది. ఈ విషయం పై పంచాయితీ కార్యదర్శికి ఫోన్లో చెప్పిన పట్టించుకోవడం లేదు ఇంటి యజమానిపై చర్యలు తీసుకుని బోరు ఆపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/జడ్చర్ల:** జడ్చర్ల పట్టణ కేంద్రములోని 17వ వార్డ్ లో ఇటీవల మరణించిన సైదులు అమెరికాలో ఉన్న జనంపల్లి అనిరుధ్ రెడ్డి విషయము తెలుసుకున్న వెంటనే 5000 రూపాయల ఆర్థిక సహాయము అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సయ్యద్ మినాజ్ ఉద్దీన్ ,ఖాజా పాషా ,బాదం మహేష్ ,అర్షద్ పాల్గొన్నారు.



## ఎబి కన్వెన్షన్ వాల్ పోస్టర్ రిలీజ్

**ప్రజాపక్షం /మల్దకల్ :** ఈనెల 16,17,18,19 న గద్వాల పట్టణంలోని కేఎస్ ఫంక్షన్ హాల్లో మిస్పా,ఒలీవ,సియోను యం.బి చర్చిల సహకారంతో జరిగే యం.బి కన్వెన్షన్ 2024 మీటింగ్ సంబంధించిన వాల్ పోస్టర్లను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్ ,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా రిలిజ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాస్టర్లు మాణిక్యం, అబ్రహం, విజయ భూషణ్, ప్రభుదాసు, రవి ప్రకాష్, భాస్కర్, శాస్త్రి, అజయ్, మన్యం తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుడు... వాటర్ లైన్‌మెన్... రాజకీయ నాయకుడు



**ప్రజాపక్షం/ మానవపాడు :** మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన వాటర్ లైన్ మేన్ కుర్వ రవి గతంలో 5 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ నుండి వార్డు సభ్యులుగా గెలుపు పొందారు. అప్పటి నుండి ఒక్క పక్క వార్డు మెంబర్‌గా కొనసాగుతూ మరో పక్క పారిశుధ్య వాటర్ కార్మికునిగా ఉంటూ ప్రభుత్వం నుండి ప్రతి నెల జీతం తీసుకుంటున్నాడు ఈ నెల 11వ తేదీ శనివారం రోజున నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి ఇవియం మిషన్ తీసుకొని ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించవలసిందిగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కావునా అతనిపై చర్యలు తీసుకొని ఇతడు చేస్తున్నా విధి నిర్వాహణ నుండి పూర్తిగా తొలగించాలని కోరుతున్నారు.



## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పట్టణంలోని ప్రభుత్వవైద్యశాల కల్వకుర్తినందు బుధవారం అంతర్జాతీయ నర్సులదినోత్సవం సందర్భంగా ఆస్పత్రిలోగల వైద్యసిబ్బంది 11మంది స్టాఫ్‌నర్సులకు డాక్టర్ శివరాం సూపరిండెంట్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి నర్సుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మి నర్సింహ్మరావు, డివిజన్ అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు చిగుళ్ల శ్రీధర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## నేడు గోకారి సాహెచ్ ఉర్సు



**ప్రజాపక్షం/మల్దకల్ :** మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో గురువారం గోకారి హుస్సేన్ దర్గ బుధవారం రాత్రి గంధం, గురువారం ఉర్సు అంగరంగ వైభవంగా ప్రారంభమవుతున్నాట్లు ఎండి గౌస్ ముక్తా వెల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఎండి గౌస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా గోకారి సాహెబ్ ఉర్సు జరుపుతున్నట్లు ఆయన అన్నారు. తప్పదౌలు కుటుంబం 70 సంవత్సరాలు గోకారి సాహెబ్ ఉర్సు కోసం పలు గ్రామల ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకునేవారు. అని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో పిల్లా పాపలతో సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ దర్గా కోసం సొంత ఖర్చులతో సుభాన్ గొప్ప మనసుతో లైట్లు వేయించారని ఎండి గౌస్ తెలిపారు.

### అసమానతల వ్యవస్థ అంతానికి

# శ్రామిక రాజ్యస్థాపనే దిక్సూచి

### మెడికల్ ఎంప్లాయస్ యూనియన్ (ఎఐటియుసి)



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** సమాజాన్ని పట్టిపిడిస్తున్న సమానతల అంతానికి శ్రామిక రాజ్యస్థాపనే దిక్సూచి అని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి అన్నారు . తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నేత అమరజీవి కామ్రేడ్ ఎం.బి కృష్ణయ్య నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో ఎం.బి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కృష్ణయ్య వర్ధంతి సభలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కృష్ణయ్య ఉద్యమ స్పూర్తితో హక్కుల సాధనకై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎం.బి కృష్ణయ్య లేబర్ జిల్లాగా ప్రఖ్యాతి చెందిన ఉమ్మడి పాలమూరు జిల్లా లో కార్మికుల సంక్షేమానికై వారి హక్కుల సాధనకై విరోచిత పోరాటాలు ఏఐటీయూసీ సంఘం నిర్మాణంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వైద్యరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపుకై కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి యాజమాన్యాల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మిక పోరాటాలను నడిపి విజయం సాధించారని కొనియాడారు. కార్మిక వర్గ దృక్పథం అలవర్చుకుని ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ఏఐటీయూసీ సంఘం నీడలో తన తుదిశ్వాస విడిచే వరకు పోరు సలిపిన నేత అని అన్నారు. ఎం.బి.కృష్ణయ్య పోరాటాలు రాజకీయ చైతన్య ఒరవడి మరువలేనిదని అన్నారు. కృష్ణయ్య ఆశయ సాధనలో కార్మికులు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్, యూనియన్ బ్రాంచ్ నేతలు కార్మికులు మొగులన్న, రంగన్న, చెన్నయ్య, బాల్‌రాజు, రామకృష్ణ, యాదయ్య, నరసింహ, యుగేందర్ రెడ్డి, రాఘవేందర్, సాయి ప్రకాశ్, మన్యం, నైసన్, మున్నా, భాస్కర్, బాలు, శేఖర్, భాస్కర్, రాజు, గొండెలి యాదయ్య, నరసింహ, పద్మ, వసంత, సత్యమ్మ, వరలక్ష్మి, నాగమ్మ, అంజమ్మ, నాగలక్ష్మి, పద్మ, వెంకటమ్మ, చిట్టెమ్మ, అలివేలమ్మ, లక్ష్మి , చంద్రకళ, జ్యోతి, కళమ్మ, నాగమణి, శైలజ, కవిత తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఉద్యోగి స్పూర్తిదాయక బాధ్యతల నిర్వహణతో

# లోక్‌సభ ఎన్నికలు విజయవంతం

### జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగిలా నిర్వహించడంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది తమవంతు బాధ్యతలను సమర్థవంతంగా స్పూర్తిదాయకంగా నిర్వహించడంతోనే నాగర్‌కర్నూల్ లోక్‌సభ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేయగలిగామని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు విజయవంతంగా పూర్తికావడంతో ఎన్నికల అధికారులు, సిబ్బంది బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమన్వయం, సమిష్టికృషివల్లనే జిల్లాలో ఎన్నికలు విజయవంతం అయ్యాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌విడుదలైన మార్చి 16నుంచి మే14వతేది మంగళవారం ఉదయం స్ట్రాంగ్‌రూముల్లో ఇవిఎంలు భద్రపరిచే ప్రక్రియ ఎన్నికల నిర్వహణలో వనపర్తి, గద్వాల, జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లాల నోడల్ అధికారులు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్‌ఓలు, సహాయ సహకారాల సమిష్టి భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా చేయగలిగామని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా ,నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ ప్రశంసించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ విభాగాల ఎన్నికల నోడల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



### గుర్తు తెలియని దుండగులచే

## 500 ఈత చెట్ల కాల్చివేత

**ప్రజాపక్షం/పెబ్బేరు :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామ శివారులో బుధవారం ఉదయం గీత కార్మికులు లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు దాదాపు 500 ఈత చెట్లను దగ్ధం చేశారు. ప్రతిరోజు చెట్ల నుండి కంచిరావుపల్లి గ్రామ గీత కార్మికులు ఈత కల్లు సేకరించి గ్రామంలో అమ్ముకొని చాలా కుటుంబాలకు జీవనం సాగిస్తున్నారు. గీత కార్మికుల జీవనోపాధిని కోల్పోవడం జరిగింది. ఇలాంటి చర్యకు పాల్పడిన దుండగులపై సరైన చర్య తీసుకొని శిక్షించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ విష?ం తెలుసుకున్నా, గౌడ సంఘాల వనపర్తి జిల్లా గౌడ సంఘాల జేఏసి చైర్మన్ రామన్ గౌడ్ , పెబ్బేరు మాజీ సర్పంచ్ వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ , బస్వరాజ్ గౌడ్ , వెంకటయ్యగౌడ్ , విష్ణుగౌడ్ , సంఘటన స్థలం దగ్గరికి వెల్లి పరిశీలించి అక్కడి నుండే ఎక్సైజ్ సిఐకు వీడియో కాల్ ద్వారా చూపించి పరిస్థితిని వివరించారు.



### కేంద్ర సాయుధ బలగాల అధికారులను

## సత్కరించిన ఎస్పీ

**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించి తిరిగి పశ్చిమ బెంగాల్‌కు వెళ్తున్న కేంద్ర సాయుధ బలగాలకు చెందిన అధికారులను వనపర్తి జిల్లా ఎస్పీ కె. రక్షిత మూర్తి బుధవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందస్కారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలు సమన్వయం కల్సి పని చేయటం ద్వారా ఎలాంటి సంఘటన జరగకుండా పూర్తి స్థాయిలో ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించబడ్డాయని, ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించడంలో బందోబస్తు విధులు నిర్వహించి ఐటిబిపి అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందించారు. ఎస్పీ సత్కరించి వారిలో శ్రీ రాముకుమార్ మండల్ , ఏసి/సిసిడి ఐటిబిపి, చంద్రకాంట బిస్వాస్ , ఇంటలిజెన్స్ , ఐటిబిపి, పివి స్వామి, క్వార్టర్ మాస్టర్‌లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్. వీరారెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు పాల్గొన్నారు.



## నర్సులకు ఘనసన్మానం

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పెద్దకొత్తపల్లి క్లాస్‌మేట్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న నర్సులను సన్మానించారు. క్లాస్‌మేట్‌క్లబ్ వ్యవస్థాపకులు వాసరాఘవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సులుగా విధులు నిర్వహిస్తున్న నర్సులను సన్మానించడంపట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్లాస్‌మేట్ రాష్ట్ర నాయకురాలు శోభ,వైష్ణవి,లక్ష్మి నర్సింహ్మ గౌడ్, సిహెచ్ఓ శ్రీనివాసులు, ఫార్మాసిస్టు సంపత్, భాగ్యమ్మ, వెంకటమ్మ, మణెమ్మ, జ్యోతి, స్వప్న, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశానికి ఈనెల 15నుండి దరఖాస్తు చేసుకొనుటకు ఎస్‌సి, ఎస్‌టి,బిసి,మైనార్టీ విద్యార్థులు http.telanganaepass.cgg.gov.in అంతర్జాలంద్వారా సంబంధితధృవపత్రాలతో దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాంలాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం మార్చి 2024లో పదోతరగతి ఉత్తీర్ణులై జిపి7.0 ఆపైన సాధించిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాలలు, జిల్లాపరిషత్ పాఠశాలలు, తెలంగాణరెసిడెన్షియల్ పాఠశాలలు, ఎయిడెడ్‌పాఠశాలలు, బెస్ట్అవైలబుల్, నవోదయ పాఠశాలలు, తెలంగాణ ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బాపాఠశాలలో చదివిన విద్యార్థులు మాత్రమే అర్హులు అని తెలిపారు. కావున విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌ద్వారా వారిపేర్లు తక్షణమే నమోదు చేసుకోవాలన్నారు.

## రైతులు సహకరించాలి

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కల్వకుర్తి పిఎసిఎస్‌పరిధిలో పంటరుణాలు పొందిన రైతు సోదరులు రుణమాఫీకొరకు వారి ఆధార్‌కార్డు జిరాక్సు, ఫోన్‌నెంబర్ పిఎసిఎస్ కార్యాలయంలో వెంటనే వచ్చి సహకరించాలని పిఎసిఎస్‌చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి, సిఈఓ వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.



### చిరుతల శ్రీ మార్కెండేయ

## విలాసం వీధి నాటకం

**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్ల మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శ్రీకృష్ణ కళామండలి సభ్యుల సమావేశంలో బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ కళామండలి ఆధ్వర్యంలో చిరుతల శ్రీ మార్కెండేయ విలాసం వీధి నాటకాన్ని గురువారం నాడు బూరుగుపల్లి గ్రామంలో ప్రదర్శిస్తున్నట్ల బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి యాదవ్ తెలిపారు. అంతరించిపోతున్న కళలను కాపాడాలన్న ఉద్దేశంతోనే శ్రీకృష్ణ కళామండలి గ్రామీణ జానపద కళాకారులను ప్రోత్సహిస్తు భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను చేరువ చేయిస్తున్నామని తెలిపారు. మండల పరిసక గ్రామాలలోని, కళాకారులు, ప్రజలు, అధిక సంఖ్యలో హాజరై మార్కండేరు విలాసం వీధి నాటకాన్ని తిలకించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రాచీన కళలకు జీవం పోస్తున్న కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంతులు గోరంట్ల మల్లేష్, మాజీ ఇంచార్జ్ సర్పంచ్ కృష్ణ కుమార్, గొడుగు శంకరయ్య, మేడిపూరి పెద్ద నర్సిములు, గోరంట్ల , రాంకొండ, చెన్నకేశవులు , రామస్వామి, సత్యయ్య, దుర్మయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమానికి మాజీమంత్రి



**ప్రజాపక్షం/కొత్తకోట:** కొత్తకోట మున్సిపాల్టీ కేంద్రంలో రచాల జనార్ధన్ గౌడ్ దశదిన కార్యక్రమానికి మాజీ మంత్రి , తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జల్లెల చిన్నారెడ్డి రాచాల జనార్ధన్ గౌడ్ చిత్రపటానికి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈ మేస్త్రీ సీనన్న, వనపర్తి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ రావుల జితేందర్ నాథ్ రెడ్డి, సాయన్నగౌడ్, గిన్నె శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, స్కైలాబ్ నివాళులర్పించారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/మల్దకల్ :** మానవ జీవితంలో ఆధ్యాత్మికత కలిగి ఉన్నవారే అన్నింటా విజయం సాధిస్తారని వేద పండితులు తెలిపారు . ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ శేషదాసుల సన్నిధానం, బృందావనం కట్ట దగ్గర శ్రీశేష దాసుల మధ్య ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శేషదాసుల ఉత్సవ విగ్రహంతో రథోత్సవాన్ని దేవాలయం నుండి కట్ట వరకు భక్తుల భజన కోలాటాల మధ్య నిర్వహించారు. కార్యక్రమాంలో శేషదాస సేవ ట్రస్ట్ దీరేంద్ర దాస్ , శేషగిరిరావు , రఘవేంద్రదాస్, విష్ణు, దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు , భీమసేవ చారి, అరవింద రావు , మోహన్ రావు , గట్టు శ్రీధర్ రావు, చంద్రశేఖర రావు, నాగరాజు, శర్మ పలు ప్రాంతాల భక్తులు హాజరయ్యారు.

# తునికాకు కోతల వేళ



### ఆరు డివిజన్లలో మొదలైన సేకరణ

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గిరిజనుల వేసవి పంట తునికాకు కోతలు మొదలయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ రేంజ్ పరిధిలో తునికాకు సేకరణ కోసం చేసిన ప్రూనింగ్ పనులు పూర్తి కావడంతో ఆకు కోతలు మొదలుపెట్టారు. నెల రోజుల పాటు ఏజెన్సీలో గిరిజనులతో పాటు గిరిజనేతరులు సైతం తునికాకు సేకరణలో బిజీబిజీగా ఉంటారు. ఈ ఏడాది 50 ఆకుల తునికాకు కట్టకు రూ.3 చెల్లించేందుకు ప్రభుత్వం మొగ్గుచూపింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు డివిజన్ల పరిధిలో 35100 స్టాండర్డ్ బ్యాగుల ఆకు సేకరణ లక్ష్యంగా ఇందు కోసం 667 కల్లాలు ఏర్పాటు చేశారు. ఆకు సేకరణ సమయంలో ప్రమాదాల భారిన పడి వారిని ఆదుకునేందుకు ఎప్పటి మాదిరిగానే బీమా చెల్లించనున్నారు. వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత గిరిజనులతో పాటు గిరిజనేతరులు జిలాల్లో తునికాకు సేకరించేందుకు సిద్ధమవుతుంటారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు జిలాల్లోని ఆరు డివిజన్లలో ఆకు సేకరణ మొదలు పెట్టారు. ఆకు సేకరించేందుకు గ్రామాల ప్రజలు అడవిబాట పడుతుంటారు. సేకరించిన ఆకును ఆరబెట్టి కట్టలు కట్టి కట్టలు కట్టి కళ్లాలకు ఇస్తుంటారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం ఆరు డివిజన్లలో తునికాకు సేకరణ జరుగుతోంది. భద్రాచలం, పాల్వంచ, కిన్నెరసాని అభయారణ్యం, కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు డివిజన్లు ఉన్నాయి. వీటి మొత్తంగా 35100 స్టాండర్డ్ బ్యాగుల సేకరణ లక్ష్యంతో గిరిజనులు ఆకు కోతలు మొదలు పెట్టారు.

**50 ఆకుల కట్టకు రూ.3**

50 ఆకుల తునికాకు కట్టకు రూ.3 చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. గత ఏడాది 2.10 పైసలు చెల్లించిన ప్రభుత్వం ఇప్పుడు రూ.3 చెల్లించేందుకు సిద్ధపడింది. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు పోలిస్తే ఇది ఎటూ సరిపోదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదబీమా**

ఆకు సేకరణ సమయంలో అటవీ జంతువుల భారిన పడి మరణించిన, ఇతర ప్రమాదాలు చోటు చేసుకున్నా... ప్రభుత్వం బాధితులకు బీమా చెల్లించనుంది. జంతువులు అడవిలో లభ్యమయ్యే తునికాకు, ఇతర కాయల కోసం వచ్చిన సమయంలో ఆకు సేకరించేందుకు వెళితే సహజంగా దాడి చేస్తుంటాయి. గడిచిన ఆదేళ్లుగా నలుగురు తునికాకు కార్మికులు మృత్యువాత పడ్డారు. వారికి ప్రభుత్వం తరుపున బీమా అదించారు.



**గాలికట్టల దోపిడీ**

గిరిజనులు గాలికట్టల దోపిడీకి గురవుతున్నారు. ఈ పేరుతో కాంట్రాక్టర్ పెద్ద ఎత్తున ఆకు కార్మికులను మోసం చేస్తుంటారు. కల్లేదారులను మచ్చిక చేసుకునే కాంట్రాక్టర్లు 50 ఆకుల కట్టకు బదులుగా 60 నుండి 70 ఆకులు కట్టాలని ఒత్తిడి తేస్తుంటారు. దీంతో గిరిజనులకు భారీ నష్టం వాటిల్లుతోంది. వీరికి అటవీ అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో దోపిడీ యదేశ్చగా సాగిపోతోంది.

**50 ఆకుల కట్టకు రూ.6 చెల్లించాలి**

50 ఆకుల కట్టకు రూ.6 చెల్లించాలని పలువురు తునికాకు కార్మికులు కోరుతున్నారు. ప్రభుత్వం చెల్లించే రూ.3 ప్రస్తుత ధరలకు ఎటూ సరిపోదని, మరో ప్రక్క కట్టకు ఆకులు ఎక్కువగా కట్టించుకుంటున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ శ్రమను గుర్తించి నాణ్యమైన ఆకును సేకరించే తమకు 50 ఆకుల కట్టకు రూ.6 చెల్లించాలని, గాలికట్టల దోపిడీ నుండి కాపాడాలని కోరుతున్నారు.

## పెద్దమ్మ ఆలయంలో అన్నదానం

ప్రజాపక్షం/శామీర్‌పేట :తూంకుంట మున్సిపాలిటీలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం పెద్దమ్మ గుడి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ఓడిబియ్యం పోసి మహిళలు తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం జరిగిన అన్నదానంలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పాటు స్థానికులు అన్నదానం కార్యక్రమంలో పాల్గొని



అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/మర్పల్లి : వికారాబాద్ నియోజకవర్గం మర్పల్లి మండలంలో నర్సాపూర్ గ్రామంలో కుద్బుద్దిన్ 33 అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు . ఈ విషయం తెలుసుకున్నా ఎస్‌కె ఆర్ ట్రాస్ట్ చైర్మన్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ కొండల్‌రెడ్డి, కుద్బుద్దిన్ అంత్యక్రియలకు రూ.5వేలు అందజేశారు. స్తానిక నాయకులు, గ్రామస్తులు కలిసి మృతిడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదు అందజే



శారు. ఈ కార్యక్రమంలో మాక్బుల్, సర్దార్, శ్రీనివాస్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ సప్తమి వార్షికోత్సవంలో మర్రి



ప్రజాపక్షం/మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని కళ్యాణ్‌నగర్ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మి గణపతి దేవాలయంలో బుధవారం జరిగిన సప్తమి వార్షికోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీమన్నారాయణ, శ్యాంసుందర్, రామచంద్రమూర్తి, భాస్కరరావు, వెంకటరమణ, రాధాకృష్ణ, భీమ శంకర్, శివరామకృష్ణ, కళ్యాణ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, పార్టీకి చెందిన ఉపేందర్‌రెడ్డి, చిన్నయాదవ్, నవీన్ యాదవ్, సూర్య ప్రకాష్, అరుణ్‌తేజరావు, శ్రీధర్, భరత్, వైశాలి, సూర్య కుమారి, రజిత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ అభివృద్ధికి కృషి

మేయర్ కొలను నీలా గోపాల్‌రెడ్డి



ప్రజాపక్షం/ నిజాంపేట్ : సభ్యుల సహకారంతో నిజాంపేట్‌ని మరింతగా అభివృద్ధి చేస్తామని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 25వ సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు డివిజన్‌ల కార్పొరేటర్‌లు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మేయర్ నీలా రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్‌లలో నెలకొన్న సమస్యల ప్రాధాన్యత ప్రకారం అంచెలంచెలుగా పరిష్కరిస్తామన్నారు. సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను సైతం పరిగణనలోకి తీసుకుని తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. 33 డివిజన్‌లలో కావాల్సిన మౌలిక సదుపాయాలు, పెండింగ్‌లోని సమస్యలను త్వరితగతి న పరిష్కరించేలా అధికారులు ప్రణాళికలను రూపొందించాలన్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులకు కావాల్సిన నిధుల సమీకరణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, జలమండలి, రెవెన్యూ, హార్టికల్చర్, విద్యుత్ తదితర విభాగాలకు సంబంధించిన సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ దన్‌రాజ్ యాదవ్, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, కమిషనర్ రామకృష్ణ రావు, కార్పొరేటర్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బుయ్యని చేయూత



ప్రజాపక్షం/తాండూరు: బాధిత కుటుంబాలకు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి భరోసాను ఇస్తున్నాడు. తాండూరు చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు సంగమేశ్వర్ కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్బిఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి చేయుతను అందించారు. నియోజవర్గంలో ఎవ్వరైన ప్రమాధ భారిన పడి మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తూ తాను ఉన్నానంటు చేయుతను ఇస్తున్నాడు. తాండూరులోని వడ్డేరగల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సంగమేశ్వర్ బుధవారం మరణించిన విషయం తెలుసుకున్న శ్రీనివాస్‌రెడ్డి ఆయన కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహయాన్ని అందజేశారు. ఆయన మరణం పట్ల విచారం వ్యక్తం పర్చారు. తెలంగాణ ఉద్యమంల పనిచేసి సంగమేశ్వర్ కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలు, సదుపాయలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని వారి కుటుంబానికి భరోసాను అందజేశారు. మంగళవారం తాండూరు పట్టణ శివారులో బసవేశ్వర నగర్‌లో కుక్కదాడిలో నాలుగు నెలల బాలుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాస్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరమార్శించడంతో పాటు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు భరోసాను ఇస్తున్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపి స్థానాల్లో కాంగ్రెస్ ఆధిక్యం



ప్రజాపక్షం/శామీర్‌పేట : ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యం చూపుతుందని మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ ప్రసిడెంట్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అహర్నిషలు కృషి చేసి ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం నిర్వహించారని చెప్పారు. వేసవి కాలంలో మండుతున్న ఎండలకు భయపడకుండా ప్రచారంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలైతున్న పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాష్ట్ర నాయకులు మాజీ ఎంఎల్‌వి మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్, ఉమ్మడి శామీర్‌పేట మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, శంకర్‌గౌడ్ ప్రచారంలో పాల్గొనేలా చేసినందుకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## మల్కాజిగిరిలో బిజెపి విజయం తథ్యం

ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్



ప్రజాపక్షం/మల్కాజిగిరి: సోమవారం జరిగిన మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యమని ఆ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. పోలింగ్ ముగిసిన సందర్భంగా బుధవారం పార్టీ నేతలు పికె మహేష్ ముదిరాజ్, వాసంశెట్టి శ్రీనివాస్, మోహన్ యాదవ్, తేజ, ధనంజయ్, జగదీష్ గౌడ్, వెంకటేష్‌లతో కల్సి సమావేశమైన ఆయన మాట్లాడారు. కేంద్రంలో గత రెండు దశాబ్దాలుగా నరేంద్ర మోడీ నేతృత్వంలో కొనసాగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రపంచ వ్యాప్తంగా దేశానికి తీసుకొని వచ్చిన ప్రతిష్ట, పాలనా విధానాల పట్ల మల్కాజిగిరి ఓటర్లు ఆకర్షితులై మరో సారి బిజెపి అధికారం చేపట్టాల్సిందే అన్న అభిప్రాయంతో ముందుకు వచ్చారన్నారు. దీంతో పాటు ప్రత్యేక రాష్ట్రం సాధించుకొన్న తర్వాత నమ్మి అధికారం కట్టబెడితే ప్రజలను వంచించిన బిఆర్ఎస్ పాలన పట్ల గత అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే తిప్పి కొట్టనున్నారని, నాలుగు నెలల క్రితం అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయలేని తీరును ప్రజలు ఈ పార్లమెంటు ఎన్నికల్లో తిరస్కరించనున్నారని, ఈ విషయం జూన్ నాలుగవ తేదీన జరిగే ఎన్నికల ఓట్ల లెక్కిపు ప్రక్రియతో తేలి పోతుందన్నారు. లోకసభ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా తామిచ్చిన ప్రతి హామీని నెరవేర్చటంతో పాటు మల్కాజిగిరి ప్రాంతాన్ని గత ప్రతినిథులకు భిన్నంగా ప్రగతి పథంలోకి తీసుకొని వెళతానని ఆయన మరో సారి చెప్పారు.

## తాండూరులో 63.34శాతం పోలింగ్

పురుషుల ఓట్ల కంటే మహిళలు ఓట్లే ఆధిక్యం
చివరి నిమిషంలో చేతులు ఎత్తివేసిన బిఆర్ఎస్
అనూహ్యంగా పంచుజుకున్న బిజేపి
కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికలు కలసి వచ్చేనా..?



ప్రజాపక్షం/తాండూరు: తాండూరులో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో తాండూరులో 67.34శాతం పోలింగ్ నమోదయ్యింది. గ్రామీణ ప్రాంతాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉదయం నుండి భారీగా బారులు తీరిన విషయం తెలిసిందే. అందులో మహిళా ఓటర్లు ఓటు శాతం పురుషుల కన్న వెయ్యి ఓట్లు అధికంగానే నమోదు కావడం తాండూరులో చర్చనీయాంశంగా మారింది. పెరిగిన మహిళ ఓట్ల శాతం ఎవ్వరి కొంప ముంచుతుందోనని ప్రధాన పార్టీల నాయకులు బేరీజు వేసుకుంటున్నారు. తాండూరు నియోజకవర్గంలో 243192మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 81317తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మహిళలు 82439 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ లెక్కల ప్రకారం 1122మహిళ ఓట్లే అధికంగా నమోదు అయ్యాయి. పార్లమెంట్ ఎన్నికలను సవాల్‌గా తీసుకున్న ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు తమ ప్రచారాన్ని మమ్మురంగా నిర్వహించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉచిత బస్సు ప్రయాణం, కరెంటు, గ్యాస్ వంటి పథకాలు మహిళలను ఆకట్టుకున్నాయా అంటు లెక్కలు వేసుకుంటున్నారు. కాగా బిజెపి మాత్రం పెరిగిన మహిళ ఓటు బ్యాంకు తమకే లాభం చేకూరుస్తుందని ఆశభావం వ్యకం చేస్తున్నారు. మండలాల వారిగా పోలైన ఓట్లు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండలంలో39906ఓట్లకు గాను పురుషుల ఓట్లు 14976, మహిళ 15159మహిళ ఓట్లు పోల్ అయ్యాయి. కోట్‌పల్లి మండలో 6121ఓట్లకు గాను పరుషులు 2271ఓట్లు, మహిళలు 2253ఓట్లు పోల్ అయ్యాయి, తాండూరులో 116447ఓట్లు పాల్ కాగా అందులో పురుషుల ఓట్లు 36354, మహిళలు ఓట్లు 36330ఓట్లు పోల్ అయ్యాయి. యాలాల మండలంలో 40483 పాల్ కాగా పురుషుల ఓట్లు 14363, మహిళల ఓట్లు 14989 పాల్ అయ్యాయి, బషీరాబాద్ మండలంలో 40235 ఓట్లు పాల్ కాగా అందులో పుషుల ఓట్లు 13353, మహిళల ఓట్లు 13708 పోల్ అయ్యాయి. ఎక్కడ చూసిన మహిళలు ఓట్లు అధికంగా పోల్ కావడం చర్చనీయాంశంగా మారింది.

**చివరి రోజు చేతులు ఎత్తిన బిఆర్ఎస్..**

ఎన్నికల చివరి రోజు బిఆర్ఎస్ పార్టీ చేతులు ఎత్తింది. పోలింగ్ వరకు తాము రంగంలో ఉన్నమని ప్రచారాన్ని చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలింగ్ రోజు చప్పుడు చేయకుండా కూర్చోవడం చర్చనీయాశంగా మారింది. తాండూరు నియోజవర్గంలో మాత్రం కొన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ పోలింగ్ ఏజెంట్‌లను సైతం కూర్చోబెట్టను లేదు. దీనిని బట్టి చూస్తుంటే తాండూరు బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఏంటాని చర్చించుకుంటున్నారు. మరి కొన్ని గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు బిజేపితో చేతులు కలిపి ప్రచారాన్ని నిర్వహించారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బిజెపి, బిఆర్ఎస్ ఆడిన నాటకంలో కాంగ్రెస్ పార్టీకి కలసి వచ్చేనా... కాగా చేవెళ్ళ పార్లమెంట్‌ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేకుంటుందన్న దీమాతో ఉన్నారు.

## విద్యుత్ సరఫరాపై పర్యవేక్షణ

ఎస్ఇ రాంమోహన్



ప్రజాపక్షం/శామీర్‌పేట : ప్రజలకు విద్యుత్ సరఫరా పంపిణీపై విద్యుత్ శాఖ ఎస్ఇ రాంమోహన్ బుధవారం ఉమ్మడి శామీర్‌పేట మండలంలో పర్యటించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజల్‌లో ఎస్‌సి, ఎస్టి ఇండ్లకు వెళ్లి విద్యుత్ సరఫరాపై అడిగారు. శామీర్‌పేటలోని మజీద్‌పూర్, మూడుచింతలపల్లి మండలం నాగిశెట్టిపల్లిలో ఎస్‌సి, గిరిజన తండాలో పలువురి గృహలను సందర్శించారు. విద్యుత్ సరఫరా ఎలా ఉంది. విద్యుత్ కోతలు ఏమైనా ఉన్నాయా అనే విషయాలను గిరిజన మహిళలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వం సరఫరా చేసే ఉచిత విద్యుత్ ఎన్ని గంటలు వస్తుంది. నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందా లేదా అనే విషయాలను నేరుగా రైతుల పొలాల్లోకి వెళ్లి రైతులను అడిగారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. డిఇ శ్రీనాథ్‌రెడ్డి, ఎడి రమణరెడ్డి, ఎఇలు శ్రీనివాస్‌గౌడ్, రమేష్, జెఎల్ఎం ప్రకాష్‌లు, రైతులు పాల్గొన్నారు.

## ఎవరికి వారు విజయంపై ధీమా



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలోని మూడు నియోజకవర్గంలోని వికారాబాద్, పరిగి, తాండూర్‌లో చాల మంది క్రాస్ ఓ టింగ్ జరిగింది చర్చించుకుంటున్నారు. చాలా మంది బిఆర్ఎస్ నాయకులు బిజెపికి సపోర్టు చేశారని కొంద చెప్పుంటు మరికొందరు మాత్రం కాంగ్రెస్ సపోర్టు చేశారు అని అంటున్నారు. వికారాబాద్ జిల్లాలో ఒక్కొక్కొ మండలంలో ఒక్కొక్కొ తీరు పోలింగ్ జరిగినట్లు కూడా తెలుస్తుంది. పట్టాణలలో ఒక తీరు జరిగింది. గ్రామలలో వేరే విధంగా పోలింగ్ జరిగినట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్‌కు ఊహించినట్లు ఓట్లు రావు అని కొందరు సైలెంట్ ఓటింగ్ జరిగిందని భావిస్తున్నారు. అదేవిధంగా కులాల వారీగా ఓట్లు పడ్డాయని భావిస్తున్నారు. ఈ ఎలక్షన్‌లో కొంత ఫీలింగ్ వచ్చినట్లు సడన్‌గా బిఆర్ఎస్ నాయకులు సైలెట్ కావడం బిఆర్ఎస్ ఓట్లు ఎవ్వరికి వేశారు అని చర్చించుకుంటున్నారు. ఇందులో కొందరు బిజెపికి, కొంత ఓటు కాంగ్రెస్ వేసినట్లు తెలుస్తుంది. కానీ అభ్యర్థులలో ఒక టెన్షన్ వాతావరణం క్రియేట్ చేసింది.

## కార్పొరేట్ కళాశాలల్లో 30లోగా దరఖాస్తు చేసుకోవాలి



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలోని 202425 విద్యాసంవత్సరానికి కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశానికి మే 15నుండి 30లోగా ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎస్సి, ఎస్టీ , బిసీ మైనార్టీ, ఇబిసి విద్యార్థులు https:// telanganaepass.cgg.gov.in ద్వారా సంబంధిత ధృవ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశం 2024లో పదవ తరగతి ఉత్తీర్ణులైయిన జిపిఎ 7.0ఆపైన సాధించిన విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. కార్పొరేట్ కళాశాలో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాలలో ఎయిడెడ్ పాఠశాలలో ,బెస్ట్ అవైలేబుల్ పాఠశాల ,కస్తుర్బా పాఠశాలలో ,గురుకులాలలో చదివిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆన్‌లైన్‌ద్వారా తమ పేర్లు తక్షణమే తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## బాలల సంరక్షణపై అవగాహన సదస్సు



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూర్ గ్రామ పంచాయతీలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు అమ్మకం నిషేదం గ్రామానిదే బాధ్యత అనే అంశంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ సమితి చైర్మన్ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో బడి మానేసిన పిల్లలు ఎక్కువగా ఉన్నారని మీరంత సోషల్ మీడియ, టెక్నాలజీ ప్రభావంతో పిల్లలు మత్తు పదార్థాలకు, ముత్తు పానీయాలకు అలవాటు పడుతున్నారని, జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగడం బాధాకారమని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులు వరి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని అన్నారు. గ్రామల్లో షాపు యజమానులు కూడా పిల్లలకు మత్తు పానీయాలను విక్రయించ రాదని అన్నారు. పిల్లలకు మత్తు పదార్థిలు విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ,ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతమని వికారాబాద్ ఎక్సైజ్ శాఖ అధికారి వీరంజనేయులు తెలిపారు. గ్రామాల్లో పిల్లలు ఎవరైనా దర్బల పరిస్థితుల్లో కనబడితే చైల్డ్ లైన్ ద్వారా కానీ ఐసిడిఎస్ అధికారులకు తెలియజేయాలని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమలు కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామల్లో బాల్య వివాహలు జరగకండా చర్యలు తీసుకుంటమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళావతి, సంగమేష్ , ప్రసన్నకుమార్ , వనమాల, విజయలక్ష్మి ,గ్రామస్తులు పాల్గోన్నారు.

## దేశంలోనే రికార్డు

ఎపిలో 81.86 శాతం పోలింగ్
అసెంబ్లీ స్థానాల్లో అత్యధికం దర్శి...అత్యల్పం తిరుపతి
పార్లమెంటు స్థానాల్లో అత్యధికం ఒంగోలు...అత్యల్పం విశాఖ
మహిళా ఓటర్ల ముందంజ
మూడంచెల భద్రతలో ఇవిఎంలు
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

అమరావతి : దేశంలో జరిగిన నాలుగు దశల సార్వత్రిక ఎన్నికల్లో అత్యధికంగా ఆంధ్ర ప్రదేశ్‌లోనే 81.86 శాతం పోలింగ్ నమోదయిందని, రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల చరిత్రలో ఇంత భారీ స్థాయిలో ఓట్లు నమోదు కావడం రికార్డు అని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలోని ఎన్నికల మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోలింగ్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 13న రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా 80.66 శాతం ఓట్లు పోల్ అయ్యాయని, ఉద్యోగులు, అత్యవసర సర్వీసు ఓటర్లు, 85 సంవత్సరాల పైబడి వృద్ధులు, దివ్యాంగుల పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 4,13,33,702 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 3,33,40,560 మంది ఓటర్లు పార్లమెంటరీ ఎన్నికల్లోను, 3,33,40,333 మంది అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. వీరిలో పురుషులు 1,64,30,359 మంది, మహిళలు 1,69,08,684 మంది, ఇతరులు 1,517 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాలకు సంబంధించి ఒంగోలులో అత్యధికంగా 87.06 శాతం, అత్యల్పంగా విశాఖపట్నంలో 71.11 శాతం పోలింగ్, శాసనసభా నియోజకవర్గాలకు సంబంధించి అత్యధికంగా దర్శి నియోజకవర్గంలో 90.91 శాతం, అత్యల్పంగా తిరుపతి నియోజకవర్గంలో 63.32 శాతం పోలింగ్ నమోదయినట్లు వివరించారు. గత ఎన్నికల్లో తిరుపతి నియోజకవర్గంలో 65.9 శాతం పోలింగ్ నమోదు కాగా ఈ సారి 63.32 శాతానికి తగ్గడానికి కారణం ఆ నియోజకవర్గంలో బోగస్ ఓట్లను నియంత్రిచడమేనని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ విషయానికి వస్తే అన్ని రకాల విభాగాలను కలుపుకుని మొత్తం 4.97 లక్షల మంది ఓటర్లు ఓటు వేశారన్నారు. వీరిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు 4.44 లక్షల పోస్టల్ బ్యాలెట్‌లను, 85 సంవత్సరాల వృద్ధులు 13,700, దివ్యాంగులు 12,700, అత్యవసర సర్వీసు ఓటర్లు 27,100 పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకున్నారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. 2019 ఎన్నికల్లో 2.62 లక్షల పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకోగా ఈసారి 4.97 లక్షల పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకున్నట్లు ఆయన వివరించారు.

### పోలింగ్ శాతం ప్రకటన ఆలస్యానికి కారణం

దేశ, విదేశాల నుంచి ఓటర్లు పెద్ద ఎత్తుకు ఓటింగ్‌కు తరలి రావడం, చివరి రెండు గంటల ముందు క్యూలైన్లలో ఓటర్లు ఎక్కువగా ఉండటం వల్ల నిర్ణీత సమయానికి మించి అర్ధరాత్రి వరకూ ఓటింగ్ ప్రక్రియ కొనసాగిందని ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. దీనికితోడు 5,600 పోలింగ్ స్టేషన్లలో 1,200 కుపైబడి ఓటర్లు ఉండటం ఓటింగ్ ప్రక్రియ ఆలస్యానికి కారణమైందన్నారు.

### రీపోలింగ్‌కు ఎవరూ సిఫార్సు చేయలేదు

ఎన్నికలు ముగిసిన తదుపరి రోజు సంబంధిత ఆర్వో, పరిశీలకులు అభ్యర్థులతో సమావేశం నిర్వహించి రీపోలింగ్‌కు ఏమన్నా అవసరం ఉందా? లేదా? అనే విషయాన్ని సమీక్షిస్తారని ముఖేశ్ కుమార్ తెలిపారు.

### హింసాత్మక ప్రాంతాల్లో పరిస్థితి అదుపులో ఉంది

హింసాత్మక ఘటనలకు సంబంధించి ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ పోలింగ్ రోజు కొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు జరిగినప్పటికీ, ఎన్నికల, పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడం వల్ల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. స్థానికంగా జనసంచారాన్ని నియంత్రించడమే కాకుండా సంబంధిత పార్టీల అభ్యర్థులను గహ నిర్బంధం చేసినట్లు చెప్పారు. తదుపరి విచారణ జరిపి పోలీసు కేసులను కూడా పెట్టామన్నారు. అదేవిధంగా 715 ప్రాంతాల్లో పోలీస్ పికెట్లను కూడా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో పరిస్థితి పూర్తి స్థాయిలో నియంత్రణలో ఉందని మీనా వివరించారు.

### గ్రీన్ ఛానల్ ద్వారా ఓటు వినియోగం

ఎన్నికల రోజు నాందేడ్‌విశాఖపట్నం రైలు ఆలస్యంగా నడవడం వల్ల అందులో ప్రయాణించే ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని మీనా చెప్పారు. అటువంటి పరిస్థితిలో తమ సూచనల మేరకు అదనపు సీఈఓ పి.కోటేశ్వరరావు ఎంతో చాకచక్యాన్ని ప్రదర్శిస్తూ విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం డీఆర్ఎంలతో మాట్లాడి ఆ రైలు గ్రీన్ చానల్‌లో వేగంగా గమ్యాన్ని చేరుకునేలా చేశారని అభినందించారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/మల్కాజిగిరి: కిడ్నీలు పాడై రెండేళ్లుగా చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ వ్యాధిగ్రస్తుడి కుటుంబాన్ని అయ్యప్ప సేవా సంఘ సభ్యులు మానవతను కనపరుస్తూ ఆర్థిక సహాయం అందించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని మిర్జాల్‌గూడ ప్రాంతంలో నివసిస్తూ ప్రైవేటు పనులతో జీవనం గడిపే కిషోర్ చారి గత కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ గత ఏడాది జీవన్‌ధారా సహకారంతో ఒక కిడ్నీ మార్పిడి చేయించుకొన్నాడు. అప్పటి నుండి మందులు వాడుతున్నప్పటికీ వ్యాధి తగ్గక పోగా మరింతగా పెరిగి పోవటంతో కొద్ది రోజుల క్రితం చికిత్స నిమిత్తం ఆతడి భార్య అప్పులు చేసి నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించింది. ఈ విషయం తెలుసుకొన్న శ్రీధర్మశాస్త్ర సేవా సమాజం ప్రతినిధి కుమ్మరి రాజు, మల్కాజిగిరి అయ్యప్ప సేవా సంఘం, అయ్యప్ప సేవాసమితి వినాయకనగర్ సభ్యులు విగ్నేశ్వరగౌడ్, మహ్మద్ రషీద్‌లు కల్సి రూ.26,062 లు సేవా భావంతో అతడికి అందించారు.

## తెలంగాణ ఉద్యమ కారుడు సంగమేశ్వర్ మృతి



ప్రజాపక్షం/తాండూరు: తెలంగాణ ఉద్యమ కారుడు సంగమేశ్వర్ మృతి చెందాడు. తాండూరు పట్టణానికి చెందిన సంగమేశ్వర్ బుదవారం ఉదయం తన నివాసంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాదపడుతున్నట్లు తెలిపారు. తాండూరుకి చెందిన సంగమేశ్వర్ తెలంగాణ సాధన ఉద్యమంలో అడుగులు వేశారు. తెలంగాణ సాధన కోసం అనేక కేసులను ఎదుర్కోని జైలు వెళ్ళిన విషయం తెలిసిందే. తెలంగాణ సాధించిన తరువాత సంగమేశ్వర్ టిఆర్ఎస్ పార్టీలో కొంత కాలం పాటు కొనసాగారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



ప్రజాపక్షం/కోట్‌పల్లి : కోట్‌పల్లి మండల పరిధిలోని జిన్నరం గ్రామనికి చెందిన బోయిన పండు ఇంట్లో ఎవరులేని సమయంలో మద్యం మత్తులో ఉరువేసికొని ఆత్మహత్య చేసుకున్నారని కోట్‌పల్లి ఎస్ఐ స్రవంతి తెలిపినారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు పోలిస్‌కుల సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసుకోని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## నేడు జిల్లా ప్రజాపరిషత్ సమావేశం

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: మేడ్చల్ జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 16న ఉదయం 11 గంటలకు జరుగనుందని పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి తెలిపారు. సంబంధిత అధికారులందరూ ఈ సమావేశానికి అవసరమైన పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు.

# క్రీడ



## సామ్ కరన్ కెప్టెన్ ఇన్నింగ్స్

### రాజస్థాన్‌ను ఓడించిన పంజాబ్

**గువాహటి:** రాజస్థాన్‌కు వరుసగా నాలుగో ఓటమి. పంజాబ్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత రాజస్థాన్‌ను 144 పరుగులకే కట్టడి చేసిన పంజాబ్ అనంతరం బ్యాటింగ్‌లో స్వల్ప లక్ష్యాన్ని 18.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 48 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును సామ్ కరన్ (63*; 41 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి గెలిపించాడు. రిలీ రోసో(22), జితేశ్ శర్మ(22), అశుతోశ్ శర్మ (17*) విలువైన పరుగులు చేశారు. రాజస్థాన్ బౌలర్లలో అవేశ్‌ఖాన్, చాహల్ తలో రెండు వికెట్లు, బౌల్ట్ ఒక వికెట్ తీశాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. రియాన్ పరాగ్ (48; 34 బంతుల్లో 6 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అశ్విన్ (28; 19 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) రాణించాడు. టామ్ కోహ్లెర్ కాడ్‌మోర్ (18), సంజు శాంసన్ (18) పరుగులు చేశారు. యశస్వి జైస్వాల్ (4), రోవ్‌మన్ పావెల్ (4), ధ్రువ్ జురెల్ (0) విఫలమయ్యారు. పంజాబ్ బౌలర్లలో సామ్ కరన్, హర్షల్ పటేల్, రాహుల్ చాహర్ తలో రెండు వికెట్లు తీయగా, అర్ష్‌దీప్ సింగ్, నాథన్ ఎలిస్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## నీరజ్ ఖాతాలో గోల్డ్ మెడల్



### 82.27 మీటర్ల దూరానికి బల్లెం విసిరిన స్టార్ ప్లేయర్

**భువనేశ్వర్ :** భారత్ స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఒడిషా భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం వేదికగా బుధవారం జరిగిన జరిగిన 27వ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో నీరజ్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ లీగ్‌లో అతడు తన బల్లాన్ని 82.27 మీటర్ల దూరానికి విసిరి పసిడి పతకాన్ని ముద్దాడాడు. ఫైనల్స్‌లో కర్ణాటకకు చెందిన మనును వెనక్కినెట్టి నీరజ్ గెలుపొందాడు. దీంతో మను 82.06 మీటర్లతో రెండో స్థానానికి పరిమితమయ్యాడు. ఇక మహారాష్ట్రకు చెందిన ఉత్తమ్ పాటిల్ 78.39 మీటర్లతో మూడో స్థానంలో నిలిచాడు. అంతకుముందు భారత ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో పాల్గొన్న నీరజ్, కేవలం 2 సెంటీమీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జావెలిన్ విసిరిన నీరజ్ రజతాన్ని సాధించాడు. ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాద్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాతి నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84.93, 86.24, 86.18, 82.228 మీటర్ల దూరాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు శక్తినంతా కూడదీసుకున్నాడు. ఈ క్రమంలో బల్లాన్ని విసిరిన నీరజ్, వాద్లెచ్ నమోదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, త్రుటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. అలా స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తమంగా 76.31 మీటర్ల మేర విసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. మరో ప్లేయర్ అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా86.62 మీ) కాంస్య పతకాన్ని అందుకున్నాడు. ఇదిలా ఉండగా, నీరజ్ చోప్రా ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్ 2024కి అర్హత సాధించారు. దీంతో ఈ విజయాలు అతడికి ఉత్తేజాన్ని ఇస్తాయని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. రానున్న ఒలింపిక్స్‌లోనూ ఇదే తరహాలోనూ గోల్డ్ మెడల్ సాధించాలని ఆశిస్తున్నారు.

## ఇప్పట్లో నో రిటైర్మెంట్

### వరల్డ్ క్రికెట్‌లో నా ఇంపాక్ట్ చూపిస్తా : రోహిత్‌శర్మ



**న్యూఢిల్లీ :** టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ 2024 టీ20 వరల్డ్‌కప్ తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తన రిటైర్మెంట్ గురించి 37ఏళ్ల రోహిత్ స్వయంగా క్లారిటీ ఇచ్చాడు. జాతీయ జట్టుకు మరికొన్ని సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించాలని ఉందని అన్నాడు. తాజాగా దుబాయ్ ఐ 103.8 వెబ్‌సైట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూలో రోహిత్ పలు ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు.'క్రికెట్ కెరీర్ ప్రారభించి 17 ఏళ్లైంది. ఈ జర్నీ అద్భుతంగా సాగుతోంది. ఇంకొన్నేళ్లపాటు ఆడుతూ, ప్రపంచ క్రికెట్‌లో నా ఇంపాక్ట్ చూపించగలనన్న నమ్మకం ఉంది' అని రోహిత్ అన్నాడు. ఇక ఇదే ఇంటర్వ్యూలో కెప్టెన్సీ గురించి కూడా రోహిత్ మాట్లాడాడు. 'జాతీయ జట్టుకు సారథ్యం వహించే అవకాశం రావడం గొప్ప విషయం. నాకు కెప్టెన్సీ చేసే ఛాన్స్ వస్తుందని అనుకోలేదు. కానీ, వచ్చింది. అందరూ అంటుంటారు కదా, మంచి వాళ్లకు ఎప్పుడూ మంచి జరుగుతుందని. అందుకే నాకు ఈ గౌరవం దక్కిందనుకుంటా. నేను కెప్టెన్సీ అందుకున్నాక, జట్టును ఒక డైరెక్షన్‌లో నడిపించాలనున్నా. అందరూ జట్టు కోసమే తప్పా వ్యక్తిగత రికార్డులు, గణాంకాల కోసం కాదని చెప్పాలనుకున్నాను. జట్టులోని 11మంది కలిస్తేనే ట్రోఫీలు సాధించగలం' అని రోహిత్ పేర్కొన్నాడు. ఇక సౌతాఫ్రికా స్టార్ బౌలర్ డెల్ స్టెయిన్ గురించి కూడా రోహిత్ ప్రస్తావించాడు. సౌతాఫ్రికాతో మ్యాచ్ ఉన్నప్పుడు, క్రీజులో దిగే ముందు స్టెయిన్ బౌలింగ్ వీడియోలను 100సార్లు చూసేవాడని చెప్పాడు. అతడి బౌలింగ్‌ను ఎదుర్కోడాన్ని ఇష్టపడుతానని రోహిత్ పేర్కొన్నాడు. తమ ఇద్దరి మధ్య మ్యాచ్ ఓ వార్ లాగా ఉంటుందని అన్నాడు.



# రీల్

## యాక్షన్ సీక్వెన్స్‌కు బాలయ్య రెడీ

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, ఎన్నికల కారణంగా బాలయ్య ఈ సినిమా షూటింగ్‌కి గ్యాప్ ఇచ్చాడు. కాగా నిన్నటితో ఎన్నికలు ముగిశాయి. ఈ నేపథ్యంలో బాలయ్య మళ్లీ ఈ సినిమా షూటింగ్ లో జాయిన్ కానున్నాడు. ఈ నెల నాలుగో వారం నుంచి బాలయ్య పై ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేయనున్నారు. ఈ సినిమాలో మలయాళ నటుడు షైన్ టామ్ చాకో ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు. షైన్ టామ్ కూడా షూట్‌లో జాయిన్ కానున్నాడు. ఇక ఈ సినిమాలోని యాక్షన్ విజువల్స్ కూడా వండర్ ఫుల్‌గా ఉంటాయట. ముఖ్యంగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందట. కాగా ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా, బాబీ డియోల్, చాందిని చౌదరి మరియు ఇతరులు ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై నాగ వంశీ, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాపై సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

## ఐటెమ్ సాంగ్ ఆయన కోసమే చేశాను : కాజల్



హీరోయిన్ కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత కూడా ఫుల్ బిజీగా ఉంది. సరైన పాత్రలను ఎంచుకుంటూ తన సెకండ్ ఇన్నింగ్స్‌ను కూడా బాగానే కొనసాగిస్తోంది. తాజాగా కాజల్ ఓ ఇంటర్వ్యూ ఇచ్చింది. ఆ ఇంటర్వ్యూలో పలు ఇంట్రెస్టింగ్ విషయాలు చెప్పుకొచ్చింది. 'జనతా గ్యారేజ్'లో ఐటెమ్ సాంగ్ ఎందుకు చేసిందో కూడా కాజల్ చెప్పింది. ఆ సాంగ్ ఎన్టీఆర్ కోసం చేశాను. తారక్‌తో నేను ఎన్నో సినిమాలు చేశాను. నాకు ఆ పాట ఛాలెంజింగ్గా అనిపించింది. అందుకే ఆ పాట చేశాను అంటూ కాజల్ చెప్పింది. కాజల్ ఇంకా మాట్లాడుతూ.. నేను ముంబయిలో పుట్టాను. మొదట్లో నాకు తెలుగు వచ్చేది కాదు. ఆ తర్వాత తెలుగు నేర్చుకోవడానికి చాలా కష్టపడ్డాను. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడుతున్నాను. నాకు తెలుగు, సెకండ్ లాంగ్వేజ్లా మారిపోయింది. పైగా తెలుగులోనే మళ్లీ బిజీ అయ్యాను. అందుకే, తెలుగు అంటే నాకు ఇష్టం అంటూ కాజల్ చెప్పింది. తన వివాహం గురించి కూడా కాజల్ మాట్లాడుతూ.. మేం ప్రేమించుకున్నాం. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నాం అని కాజల్ తెలిపింది.

## జపాన్‌లో 'కల్కి' పై భారీ అంచనాలు




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌కి ఇప్పుడు జపాన్‌లో క్రేజ్ ఫుల్‌గా పెరిగింది. ప్రభాస్ హీరోగా నటించిన 'మిస్టర్ పర్ఫెక్ట్' సినిమాకు జపాన్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. 2011లో వచ్చిన ఈ సినిమాను జపాన్లో రిలీజ్ చేశారు. ఐతే, 'మిస్టర్ పర్ఫెక్ట్' సినిమాకి ఊహించని రెస్పాన్స్ వచ్చింది. ఈ రెస్పాన్స్‌తో జపాన్‌లో ప్రభాస్‌ను చాలా బాగా ఆదరిస్తున్నారు. దీంతో వచ్చే నెల 27న రిలీజ్ కానున్న ప్రభాస్ 'కల్కి' సినిమాపై ఇప్పుడు జపాన్‌లో భారీగా అంచనాలు పెరిగిపోయాయి. కల్కికి రికార్డు స్థాయి కలెక్షన్స్ వస్తాయని అంచనా ఉంది. 2017లో జపాన్‌లో 'బాహుబలి' రిలీజవగా.. అక్కడ దాదాపు 1 మిలియన్ యూ.ఎస్.డిలను వసూలు చేసి రికార్డు క్రియేట్ చేసింది. కాగా కల్కి ఆ రికార్డ్స్ అన్నిటినీ బ్రేక్ చేసే అవకాశం ఉంది.

## పాయల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'రక్షణ'



పాయల్ రాజ్పుత్ పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోన్న సినిమా 'రక్షణ'. రోషన్, మానస్ తదితరులు కీలక పాత్రల్లో నటించా రు. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్గా రూపొందుతోన్న ఈ మూవీ శరవేగంగా రూపొందుతో ంది. హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్ప ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ ఈ చి త్రాన్ని ని ర్మిస్తున్నారు. శరవేగంగా రూపొందుతోన్న ఈ సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నారు దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్. ఈ సినిమా టైటిల్ పోస్టర్ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా& దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మాట్లాడుతూ 'రక్షణ' ఓ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ డ్రామా. పాయల్ రాజ్పుత్ను సరికొత్త కోణంలో చూపించే సినిమా. నటిగా ఆమెకు మంచి ఇమేజ్ను తీసుకొస్తుంది. ఒక పోలీస్ ఆఫీసర్ జీవితంలో జరిగిన సంఘటన స్ఫూర్తితో రాసిన కథతో సినిమా రూపొందింది. ఏ దశలోనూ రాజీ పడకుండా ఉన్నత నిర్మాణ విలువలతో సినిమాను తెరకెక్కించాం. త్వరలోనే సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అన్నారు.

## బిజెపికి ఓటేస్తే నేను మళ్ళీ జైలుకే

### ఢిల్లీ ఎన్నికల రోడ్ షోలో సిఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ :** తాను మళ్ళీ జైలుకు వెళ్ళాలో వద్దో అనేది ఢిల్లీ ప్రజల చేతుల్లోనే ఉందని, బిజెపి కమలం గుర్తుకు ఓటేస్తే తాను మళ్ళీ జైలుకే వెళ్ళాల్సి ఉంటుందని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేస్తే తాను జైలుకు పోవాల్సిన అవసరం లేదని చెప్పారు. కాబట్టి ఓటేసే ముందు కేజ్రీవాల్ జైలుకు వెళ్ళాలా వద్దా అనేది ఆలోచించుకోవాలని అన్నారు. ఢిల్లీ లోక్‌సభ ఎన్నికలలో భాగంగా ఆప్, కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా పలు నియోజకవర్గాలలో ఆయన బుధవారం నాడు రోడ్ షోలు నిర్వహించారు. పొత్తులో భాగంగా ఢిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాలలో ఆప్ 4 , కాంగ్రెస్ 3 స్థానాలలో పోటీ చేస్తున్నది. బెయిల్‌పై జైలు నుండి బైటికి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ రోడ్ షోలక భారీ స్పందన కనపడుతోంది. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశ ప్రగతి కోసం పని చేస్తుందని, నియంతృత్వాన్ని ముగించేందుకు , రాజ్యాంగాన్ని రక్షించేందుకు ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని ఢిల్లీ ఓటర్లకు కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. జూన్ 4న నరేంద్ర మోదీ అధికారంలోకి రావడం లేదన్నారు. తాను దేశ వ్యాప్తంగా సమాచారాన్ని తెలుసుకున్నానని, హర్యానా, కాని ఉత్తర్ ప్రదేశ్ కాని ప్రతి చోటా బిజెపి సంఖ్య తగ్గిపోతుందన్నారు. జో కరే కేజ్రీవాల్‌కో ప్యార్, ఓ కరే మోదీకో ఇన్‌కార్ (కేజ్రీవాల్‌ను ప్రేమించే వారు మోదీని తిరస్కరించాలని) నినాదమిచ్చారు.

## కాపర్ మైన్‌లో చిక్కుకున్న కార్మికులు

### 14 మంది సురక్షితం: ఒకరు మృతి

**కొలిహాన్ :** రాజస్థాన్‌లోని కొలిహాన్ రాగి గనిలో చిక్కుకున్న 15 మంది కార్మికులను రెస్క్యూ టీమ్ బయటకు తీసింది. వీరిలో ఒకరు మృతి చెందగా, మిగతా 14 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారని జిల్లా కలెక్టర్ నీమ్‌కథానా శరద్ మెహ్రా తెలిపారు. క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వీళ్లకు చేతులు, కాళ్లపై స్వల్ప గాయాలు అయ్యాయని, ప్రాణ భయం లేదని వైద్యులు తెలిపారు. హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సిఎల్)కు చెందిన రాగి గనిలో మంగళవారం రాత్రి సుమారు 8 గంటలకు కార్మికులు గనిలోంచి బయటకు వస్తుండగా, లిఫ్ట్ తెగిపోయింది. దీనితో 15 మంది కార్మికులు 1875 అడుగుల లోతులో చిక్కుకుపోయారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది వారికి ఔషధాలు, ఆహారం ప్యాకెట్లు అందించారు. గనిలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసేందుకు కోల్‌కతాకు చెందిన ఎస్‌బిఆర్‌ఎఫ్ బృందం ఘటనాస్థలికి వచ్చింది. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకుంది. ఈ రెస్క్యూ బృందాలు రెండూ కలిసి అనేక గంటలపైపాటు కష్టపడి 15 మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చాయి. కార్మికులు అందరూ సురక్షితంగా బయటకు రావడం పట్ల, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, సహోద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతకు ముందు, రాగి గనిలో కార్మికులు చిక్కుకున్న విషయం తెలుసుకున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో జిల్లా కలెక్టర్ నీమ్‌కథానా శరద్ మెహ్రా, ఎస్పీ ప్రవీణ్ కుమార్ నాయక్ నునావత్, సీఎంహెచ్‌ఓ వినయ్ గెహ్లోవత్ సహా పలువురు అధికారులు, వైద్యులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. అత్యవసర సహాయం కోసం అంబులెన్స్‌లను సిద్ధం చేశారు. మరోవైపు ఘటనపై ఆందోళన కాంగ్రెస్ నాయకుడు సచిన్ పైలట్ వ్యక్తం చేశారు. కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## దక్షిణాసియాలో 97 శాతం ప్రజలు నిరాశ్రయులైనది మణిపూర్‌లోనే

### గత ఏడాది హింసపై నివేదిక

**న్యూఢిల్లీ :** దక్షిణాసియాలో గత ఏడాది 69 వేల ప్రాంతాలలో ప్రజలు నిరాశ్రయులు కాగా అత్యధికంగా 67,000 ప్రాంతాలో ప్రజలు నిరాశ్రయులైనది ఒక్క మణిపూర్ రాష్ట్రంలోనేనని సరికొత్త నివేదిక వెల్లడించింది. హింస, ఘర్షణలతో గత ఏడాది అట్టుడికిన మణిపూర్ రాష్ట్రమే ఈ విషయంలో ప్రథమస్థానంలో నిలిచింది. దక్షిణాసియాలో 2023లో మొత్తం 69,000 మంది తమ ఆవాసాలు వదిలి నిరాశ్రయులు కాగా వీరిలో ఒక్క మణిపూర్ రాష్ట్రం నుండే 67 వేలమంది నిరాశ్రయులయ్యారని జెనీవా కేంద్రంగా పనిచేస్తున్న ఐడిఎంసి (ఇంటర్నల్ డిస్‌ప్లేస్‌మెంట్ మోనిటరింగ్ సెంటర్) తన నివేదికలో పేర్కొంది. షెడ్యూల్డు తెగల ప్రతిపత్తిని ఇవ్వాలని మైతీ వర్గం చేసిన డిమాండ్‌కు వ్యతిరేకంగా మణిపూర్ పర్వత జిల్లాల్లో కుకీ వర్గీయులు 2023 మే 3వ తేదీన గిరిజనసంఘీభావ ప్రదర్శనలు జరిపారు. ఈ ప్రదర్శనలు మైతీ–కుకీ వర్గాలమధ్య జాతిపరమైన ఘర్షణలకు దారితీసింది. అది అక్కడితో ఆగకుండా చివరకు రావణాకాష్టంగా మారి ఎడతెగనిహింసాకాండకు, అత్యాచారాలు, హత్యలు, అమానుషాలు, గృహదహనాలు, మానవహక్కుల ఉల్లంఘనలకు దారితీసింది. ఏడాదికాలంగా జరుగుతున్న ఈ హింసాకాండలో ఇరు వర్గాలకూ చెందిన 200 మంది ప్రాణాలు కోల్పోయారు. మైతీ వర్గాన్ని షెడ్యూల్డు తెగగా గుర్తిస్తూ ఒక సిఫార్సును పరిశీలన నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిందిగా గత ఏడాది మార్చినెలలో మణిపూర్ హైకోర్టు ఆదేశించింది. మైనారిటీలు అభివృద్ధికి, సమాజ జన జీవన స్రవంతి నుండి దూరం కాకుండా రక్షణ కల్పించేందుకు ఈ ఎస్‌సి హోదాను రూపొందించారు. కోర్టు ఇచ్చిన ఆదేశంతో మణిపూర్‌లో ఉన్న షెడ్యూల్డు తెగలకు చెందిన స్థానికులు తీవ్ర అభద్రతా భావానికి గురయ్యారు.



వారు ప్రతిఘటించారు. వారిలో కుకీ వర్గం కూడా ఒక భాగంగా ఉంది. ఐతే ఈ ఉద్రిక్తతలు పెరగడానికి అంతర్గతంగా ఉన్న భూమి వివాదాలు కూడా ఒక కారణమే. ''మే 3వ తేదీన మణిపూర్ ఛురాచాంద్‌పూర్‌జిల్లాలో నిరసన ప్రదర్శనలు హింసాత్మకరూపం దాల్చాయి. ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, తెంగ్నుపాల్, కాంగ్‌పోకిపిలు సహా ఇతర జిల్లాలకు కూడా ఈ హింసాకాండ వ్యాపించింది. ఈ హింసాకాండలలో గృహదహనాలు డా జరిగాయి. కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయి. చెట్టుకొకరు పుట్టకొకరుగా విడిపోయారు. భయభ్రాంతులైన ప్రజలు 67,000 మంది రక్షణ కరువై ఇళ్ళు వదలి పారిపోయారు. మూడు వంతులు మంది మణిపూర్‌లోనే మరోచోట ఆశ్రయం పొందగా మిజోరాం, నాగాలాండ్, అసోంలలో అనేకమంది ఆశ్రయం పొందారు. హింస రేగడంతో కేంద్ర ప్రభుత్వం కర్ఫ్యూ విధిచింది. ఇంటర్నెట్‌ను తొలగించింది.భద్రతా దళాలను మోహరించింది. సహాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర గవర్నర్ నాయకత్వంలో ఒక శాంతి కమిటీని ఏర్పాటు చేసింది. ఐతే ఇలా ఇళ్ళు వదిలి పారిపోయిన వారంతా ఇంకా శరణార్థ శిబిరాలలోనే ఉంటున్నారు. దక్షిణాసియా వ్యాప్తంగా 2023లో హింస, ఘర్షణల కారణంగా 50.30 లక్షలమంది అంతర్గతంగానే నిరాశ్రయులయ్యారు. వీరిలో 80 శాతంమంది ఆఫ్గానిస్థాన్ వాసులే ఉన్నారు.

## రాజ్యాంగం రద్దు సమ్మతించం

### ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించాలని చూస్తే ఊరుకోం : రాహుల్

**బోలన్‌గిర్ :** రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని, గిరిజనులు, దళితులు, వెనుకబడిన తరగతుల వారికి కల్పిస్తున్న రిజర్వేషన్లను రద్దు చేయాలని బిజెపి ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ మరోసారి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒడిశాలోని బోలన్‌గిర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మరోసారి విజయం సాధిస్తే ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తదన్నారు. దేశాన్ని 22 మంది బిలియనీర్లు నడుపుతున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకున్న రాహుల్‌గాంధీ దీనిని చించివేయాలని బిజెపి చూస్తోందని, కాంగ్రెస్‌గా తాము, భారత ప్రజలు దానిని సమ్మతించబోరన్నారు. దేశంలోని పేదలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు, రైతులు, కార్మికులకు ఇప్పటి వరకు లభించిన ప్రయోజనాలు రాజ్యాంగ వల్లే వచ్చేనవేనన్నారు. ఒకవేల బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని బుట్టదాఖలు చేస్తారన్నారు. అందువల్ల ప్రజా ప్రభుత్వ ఏర్పడాలని ఆకాంక్షించారు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం 22 మంది బిలియనీర్లకు చెందిన రూ. 16 లక్షల కోట్లను మాఫీ చేసిందని, ఈ మొత్తం 24 ఏళ్లపాటు ఉపాధిహామీ కూలీలకు చెలించే మొత్తంతో సమానమన్నారు. మోడీ సర్కార్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రైతులు, విద్యార్థులకు చెందిన రుణాలను మాఫీ చేయలేదని మండిపడ్డారు. అసలు మాఫీ మాటే మరిచి పోయారని, చిన్నవ్యాపారవేత్తలకు రుణాలను కూడా ఇవ్వలేదన్నారు. సమాన్య ప్రజల నుంచి జిఎస్‌టి ద్వారా డబ్బులు వసూలు చేసి కేవలం ఇద్దరుముగ్గురు వ్యక్తులకు కట్టబెడుతున్నారని రాహుల్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేపడుతామని మరోసారి ఉద్ఘాటించారు. దీని ద్వారా దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారికి తగిన ప్రాతినిధ్యం కలుగుతుందని చెప్పారు. కులగణన తరువాత దేశంలో విప్లవాత్మక ప్రజాస్వామ్యం లేదా ప్రజా పాలన ప్రారంభమవుతుందన్నారు. జూన్ 4వ తేదీన ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేశంలో పేద కుటుంబాల జాబితాను తయారు చేస్తామన్నారు.

### జూన్ 4 తరువాత మోడీ ప్రధానిగా ఉండరు

'అబద్ధాల' ద్వారా తనను తాను బిజెపి ఎంత ఓదార్చుకున్నా, దాని వల్ల ఎటువంటి మార్పు రాదని, జూన్ 4 తర్వాత నరేంద్ర మోదీ ప్రధానిగా ఉండరని రాహుల్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ర్యాలీలో ఆయన చేసిన వ్యాఖ్యలను 'వక్రీకరించడం', నిజం, అబద్ధాల మధ్య తేడాను ఎలా చూపుతున్నారో హైలైట్ చేస్తున్న వీడియో కాంగ్రెస్ సోషల్ మీడియాలో పోస్టు చేయగా, దానిని రాహుల్ షేర్ చేశారు. దేశంలో ఏ మూల చూసిన ఇండియా కూటమి గాలి వీస్తోందన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో హైటెన్షన్!

**నివురుగప్పిన నిప్పులా పల్నాడు ప్రాంతం**
**పిన్నెల్లి సోదరులతోపాటు, కాసు, గోపిరెడ్డి గృహ నిర్బంధం**
**తాడిపత్రి, చంద్రగిరి, తిరుపతి ప్రాంతాల్లోనూ ఉద్రిక్తత**
**ఆయా ప్రాంతాల్లో 144సెక్షన్ అమలు**
**భారీగా పోలీసు బలగాలు మోహరింపు**

**అమరావతి :** రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనలతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొందరు ముందు జాగ్రత్తగా గ్రామాలు వదిలిపెట్టి వెళుతున్నారు. ముఖ్యంగా ఫ్యాక్షనిజం పురులు విప్పుతున్న పల్నాడు ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈసీ ఆదేశాల నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్ అమలు చేస్తున్నారు. ఘర్షణకు అవకాశం ఉన్న అన్ని గ్రామాల్లో పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేశారు. టీడీపీవైసీపీ మధ్య గొడవలు మరింత పెరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో పోలీసులు అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. మాచర్ల పట్టణాన్ని పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. మాచర్ల సిట్టింగ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సోదరుడు వెంకటరామిరెడ్డితో పాటు, నర్సరావుపేటలో కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, టీడీపీ అభ్యర్థి అరవిందబాబులను హౌస్ అరెస్ట్ చేశారు. పట్టణంలోకి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. కారంపూడి, కొత్తగణేషునిపాడులో హింసాత్మక ఘటనలు జరిగినందున బలగాలను మోహరించారు. జిల్లాలోని మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాలపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మొత్తం 19 కంపెనీల బలగాలను మోహరించారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మాచర్లలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ కూడా అక్కడే ఉన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నివురుగప్పిన నిప్పులా ఉంది. పోలింగ్ రోజు నుంచి అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. తెల్లవారుజామున 3 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి తలుపులను బద్దలుకొట్టి లోపలికి వెళ్ళి ఆయనను మరో ప్రాంతానికి బలవంతంగా తరలించారు. తాడిపత్రిలో మంగళవారం జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. దాని ప్రభావంతో మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా ఆయనను సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తాడిపత్రిలో కూడా 144 సెక్షన్ అమలవుతోంది. బహిరంగ ప్రదేశంలో ఇద్దరు కన్నా ఎక్కువమంది ఉంటే అరెస్టు చేస్తామంటూ పోలీసులు హెచ్చరిస్తున్నారు. అలాగే చంద్రగిరి, తిరుపతిలోనూ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. పోలింగ్ నేపథ్యంలో జరిగిన ఘర్షణలతో చంద్రగిరి, తిరుపతిలో పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. రామిరెడ్డిపల్లి, కూచువారిపల్లి, తిరుపతిలో పికెటింగ్‌లు కొనసాగుతున్నాయి.

### గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన ఎన్డీఏ కూటమి నేతలు

రాష్ట్రంలో వైసీపీ శ్రేణులు ఓటమి భయంతో అరాచకం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, వీరిపై కఠిన చర్యలు తీసుకుని శాంతి భద్రతలను పునరుద్ధరించాలని కోరుతూ బుధవారం ఎన్డీఏ కూటమి నేతలు రాష్ట్ర గవర్నర్‌ను కల్సి వినతిపత్రం అందజేశారు. రెండు రోజులుగా జరుగుతున్న ఘర్షణల వివరాలను ఆయనకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా, బోండా ఉమామహేశ్వరరావు, లంకా దినకర్, చల్లపల్లి శ్రీనివాసరావు,జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## జార్ఖండ్ మంత్రి అరెస్టు



**న్యూఢిల్లీ :** మనీలాండరింగ్ కేసులో జార్ఖండ్ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు ఆలంగీర్ ఆలమ్ (70)ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇడి బుధవారం అరెస్ట్ చేసింది. ఆలంగీర్ ఆలమ్ పిఎ సంజీవ్ లాల్ ఇంటి పనిమనిషి ఇంట్లో భారీ నగదు స్వాధీనం చేసుకున్న కేసులో అరెస్ట్ చేసినట్లు ఇడి అధికారులు తెలిపారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎమ్‌ఎల్‌ఎ) నిబంధనల ప్రకారం, ఇడి జోనల్ కార్యాలయంలో రెండో రోజు ప్రశ్నోత్తరాల సమయంలో సుమారు ఆరు గంటల పాటు విచారించిన తర్వాత అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. గత వారం ఆలంగీర్ ఆలమ్ పిఎ సంజీవ్ కుమార్ లాల్ (52) పనిమనిషి జహంగీర్ ఆలమ్ ఇంట్లో 32 కోట్ల రూపాయలకు పైగా నగదును ఇడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో అక్రమాలు జరుగుతున్నాయని, ఆ సొమ్ము అందుకు సంబంధించిందేనని ఆరోపించారు. గత వారం ఇదే వ్యవహారంలో జహంగీర్‌తో పాటు మంత్రి సంజీవ్‌లాల్‌ను ఇడి అరెస్టు చేసింది. మరోవైపు, రాంచీలోని ఇడి ఆఫీస్ వెలుపల భద్రతను కట్టుదిట్టం చేశారు పోలీసులు.